నమస్తే తెలంగాణ

నల్లగొండ

వాతావరణం
గరిష్ఠం 29.2°
కనిష్ఠం 15.2°

ఆదివారం 7, జనవరి 2018 ntnews.com ntnalgonda.com పేజీలు : 16



చిట్యాల మండలం పెద్దకాపర్తిలో రైతులతో మాట్లాడుతున్న మంత్రి పోచారం, పక్కన మంత్రి జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యేలు వేముల, కూసుకుంట్ల, కలెక్టర్

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- అన్నదాతల్లో ధైర్యం నింపేందుకే ఎకరాకు రూ.4వేలు
- వ్యవసాయ శాఖ మంత్రి పోచారం
- కేసీఆర్ తపనంతా రైతు కోసమే
- మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి

16లో..

రైతు సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదని, అన్నదాతల్లో ధైర్యం నింపడంతో పాటు వారు ఆత్మగౌరవంతో జీవించేలా ఎకరాకు రూ.4వేలు ఇవ్వాలన్నదే సీఎం కేసీఆర్ నిర్ణయమని వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డితో కలిసి చిట్యాల మండలం పెద్దకాపర్తిలో రైతులతో సమావేశమై ఆర్థిక ప్రోత్సాహంపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. మంత్రి జగదీష్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తపనంతా రైతు సంక్షేమం కోసమేనని చెప్పారు.

– చిట్యాల



సాయంపై సన్నాహం..

వివరాలు 14లో...

- సాగుకు అందించే సాయంపై రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు
- రైతుల అభిప్రాయం మేరకే అందించడానికి చర్యలు
- మన జిల్లా నుంచే అభిప్రాయ సేకరణకు శ్రీకారం
- మే 15వరకు ఖాతాల్లో చేరనున్న తొలి విడుత రూ.4వేలు
- జిల్లాలో 2.97లక్షల మంది అన్నదాతలకు ప్రయోజనం

రైతు సారథ్యంలో.. రైతు పక్షాన.. రైతు కోసం.. ఆలోచిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం.. సాగులో స్వర్ణయుగాన్ని తీసుకొచ్చే ప్రయత్నాలను పక్కాగా అమలు చేస్తున్నది. ఇప్పటికే 24గంటల విద్యుత్ సరఫరాతో దేశంలోనే ఏ ప్రభుత్వమూ చేయని సాయం చేస్తున్న సర్కార్.. ఈ వానాకాలం నుంచే వ్యవసాయానికి పెట్టుబడి మద్దతు పథకాన్ని సైతం ప్రారంభించనున్న సంగతి తెలిసిందే. అయితే ఈ పథకం అమలు కోసం వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన కమిటీ వేయగా.. మన జిల్లా నుంచే ఇద్దరు మంత్రులు పోచారం, గుంటకండ్ల జగదీష్‌రెడ్డి రైతుల అభిప్రాయ సేకరణ కార్యక్రమం ప్రారంభించడం విశేషం. వానాకాలం సాగు సీజన్ ప్రారంభానికి ముందే మే 15లోపు రైతులకు సాయం అందిస్తామని ఇప్పటికే ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పడంతో.. ఆ కార్యక్రమాన్ని దిగ్విజయంగా అమలు చేసేందుకు యంత్రాంగం పక్కాగా పావులు కదుపుతోంది.

– నల్లగొండ ప్రధాన ప్రతినిధి, నమస్తే తెలంగాణ

చెర్వుగట్టు బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి

16లో...

- అధికారులు సమన్వయంతో పని చేయాలి
- కలెక్టర్ గౌరవ్ ఉప్పల్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

నేడు నమస్తే ముగ్గుల పోటీలు

16లో...

- మున్సిపాలిటీ ఎన్జీ కళాశాల మైదానం





(Dwaraka) https://t.me/telugudailynews

రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు దుర్మరణం

నల్లగొండ, సూర్యాపేట జిల్లాల్లో శనివారం జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు దుర్మరణం చెందారు.

లారీ ఢీకొని వృద్ధుడు..

నేరేడుచర్ల : లారీ ఢీకొని వృద్ధుడు మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలోని హుజూర్‌నగర్ రోడ్డులో శనివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన కొణతం గోపిరెడ్డి (75) తన ద్విచక్రవాహనాన్ని గాలి లేకపోవడంతో హుజూర్‌నగర్‌రోడ్డులోని అమృతారెడ్డి హోటల్ సమీపంలో నడిపించుకొంటూ రోడ్డు వెంబడి వెళ్తున్నాడు. ఈ క్రమంలో హుజూర్‌నగర్ నుంచి నేరేడుచర్ల వైపు వస్తున్న సిమెంట్ డస్ట్ ట్యాంకర్ లారీ గోపిరెడ్డిని వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ఘటనలో గోపిరెడ్డికి తీవ్రగాయాలు కావడంతో చికిత్స నిమిత్తం మిర్యాలగూడకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్‌ఐ సాగరరావు తెలిపారు.


నేరేడుచర్ల : గోపిరెడ్డి మృతదేహం

బైకును ట్రాక్టర్ ఢీకొని ఒకరు..

తిరుమలగిరి, నమస్తే తెలంగాణ : బైకును ట్రాక్టర్ ఢీకొట్టడంతో మండలకేంద్రానికి చెందిన వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన జనగాం జిల్లా మన్‌పహాడ్ వద్ద శనివారం జరిగింది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలకేంద్రానికి చెందిన శంభయ్య (48) జనగాం జిల్లా కడెవెండి గ్రామంలో ప్రైవేట్ పాఠశాలను నడిపిస్తున్నాడు. శనివారం విధులు ముగించుకొని బైకుపై తిరుమలగిరికి వస్తున్నాడు. జనగాం జిల్లా మన్‌పహాడ్ వద్దకు రాగానే తిరుమలగిరి మండలంలోని నందాపురం గ్రామానికి చెందిన ట్రాక్టర్ బైకును ఢీకొట్టింది. ఈ ఘటనలో శంభయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు దేవరుప్పుల పోలీసులు తెలిపారు.

ఆటో, బైక్ ఢీ.. యువకుడు మృతి

గుర్రంపోడు : ఆటో, బైకు ఢీకొని యువకుడు మృతి చెందాడు. ఈ సంఘటన మండల పరిధిలోని శాఖాజీపురం శివారులో శనివారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్‌ఐ క్రాంతికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. నాంపల్లి నుంచి బైకుపై వస్తున్న యువకుడు హర్ష(22) మండలంలోని శాఖాజీపురం వద్దకు రాగానే మల్లేపల్లి నుంచి వస్తున్న ఆటోను ఢీకొట్టాడు. ఈ ఘటనలో బైకుపై ఉన్న హర్ష అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు ఎయిర్‌టెల్ టవర్లపై పనిచేస్తున్నట్లు, గుంటూరు జిల్లా తెనాలికి చెందిన వ్యక్తిగా గుర్తించామని, పూర్తి వివరాలు తెలియల్సి ఉందని పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.


నర్సింహ మృతదేహం

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

మాల్ : చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన ఘటన మాల్‌లో శనివారం చోటు చేసుకుంది. ఎస్‌ఐ నాగభూషణ్‌రావు తెలిపిన వివరాల ప్రకారం.. చింతపల్లి మండలం మాల్‌లోని వడ్డెరకాలనీకి చెందిన రాపోలు నర్సింహ(25) రెండు సంవత్సరాల క్రితం అదే కాలనీకి చెందిన వసంతను ప్రేమించి వివాహం చేసుకున్నాడు. ఈ క్రమంలో అత్తమామ వేధింపులు తాళలేక గత నెల 31న పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఉస్మానియాకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఎక్సైజ్ దాడులు

దేవరకొండ, నమస్తేతెలంగాణ : డిండి మండలం సోమ్లతండ, డాక్యాతండ, జైత్య తండ, హర్జతండ, హచ్యతండ, మల్యాతండాలలో దేవరకొండ ఎక్సైజ్ అధికారులు శనివారం విస్తృత దాడులు నిర్వహించారు. హర్జతండాకు చెందిన రాత్లావత్ చిట్టి ఇంటివద్ద 5 లీటర్ల సారా, 50 లీటర్ల బెల్లం ఊట, హచ్యాతండాకు చెందిన ఆంబోతు దస్లి ఇంటి వద్ద 50లీటర్ల బెల్లం ఊట, లీటర్ సారాను స్వాధీనం చేసుకోవడంతోపాటు ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. పాతకేసులున్న ఆరుగురిని పీఏపల్లి తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు తెలిపారు. రాత్లావత్ చిట్టి రెండవసారి సారా అమ్మినందున ఆమెపై బ్రీచ్ (ఉల్లంఘన) కేసు నమోదు చేసినట్లు తెలిపారు. దాడుల్లో సిబ్బంది శాంతయ్య, గోపాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, కొండయ్య, సుధాకర్ పాల్గొన్నారు.

విజమూరుతండాలో...

చింతపల్లి : చింతపల్లి మండలం విజమూరు తండా పరిధిలో శనివారం దాడులు నిర్వహించి ఇద్దరిపై కేసులు నమోదు చేసినట్లు నాంపల్లి ఎక్సైజ్ సీఐ మాధవయ్య తెలిపారు. వాంకుడావత్ చాంద ఇంటి వద్ద 5 లీటర్ల సారాను స్వాధీనం చేసుకొని అరెస్ట్ చేశామని, అదే తండాకు చెందిన వాంకుడావత్ జ్యోతి వద్ద 50 లీటర్ల బెల్లం పానకం స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. నిందితులను తహసీల్దార్ ఎదుట బండోవర్ చేసినట్లు తెలిపారు. దాడుల్లో ఎస్‌ఐ మహేష్ కుమార్, సిబ్బంది వినోద్ సింగ్, కృష్ణ, రమణి పాల్గొన్నారు.

దవాఖానలో గర్భిణి మృతి


- వైద్య వికటించడం వల్లనేనని తండ్రి ఫిర్యాదు


నిఖిత మృతదేహం

కోదాడ, నమస్తే తెలంగాణ : దవాఖానలో గర్భిణి మృతి చెందిన సంఘటన కోదాడ పట్టణంలో శనివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అనంతగిరి పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్‌ఐగా పని చేస్తున్న కె.వెంకటేశ్వర్లు మొదటి కుమార్తె నిఖిత(23)ను ప్రసూతి కోసం శనివారం తెల్లవారుజామున కోదాడ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ప్రసూతి కోసం వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం ఎనస్థీషియా వైద్యుడు నరేష్ ప్రసూతి వైద్యురాలు సమక్షంలో నిఖితకు మత్తు ఇంజక్షన్ ఇచ్చాడు. ఆ తరువాత నిఖిత అపస్మారకస్థితికి చేరుకుంది. దీంతో వైద్యులు నార్కట్‌పల్లి కామినేని దవాఖానకు తరలించాలని కుటుంబసభ్యులకు సూచించారు. అక్కడ నుంచి కామినేని దవాఖానకు తరలించగా అప్పటికే నిఖిత మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. అధిక మోతాదులో మత్తు ఇంజక్షన్ ఇవ్వడంతోనే తన కుమార్తె మృతి చెందిందని తండ్రి వెంకటేశ్వర్లు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ నజీరుద్దీన్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సూర్యాపేట ఏరియా దవాఖానకు తరలించారు.

సూర్యాపేటలో బార్ సీజ్

- విస్కీ సీసాలో అధిక నీటి శాతం గుర్తించిన ఎక్సైజ్ అధికారులు


బార్‌ను సీజ్ చేస్తున్న ఎక్సైజ్ సిబ్బంది

సూర్యాపేట, నమస్తే తెలంగాణ : మద్యం సీసాలో నీటి ఆనవాళ్లు ఉండడంతో జిల్లా కేంద్రంలోని పీఎస్‌ఆర్ సెంటర్‌లోని రాజ్‌కమల్‌బార్‌ను శనివారం ఎక్సైజ్ అధికారులు సీజ్ చేశారు. సూర్యాపేట ఎక్సైజ్ సీఐ తిరుపతిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం రాత్రి సాధారణ తనిఖీలో భాగంగా రాజ్‌కమల్ బార్‌లో ఎక్సైజ్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. డైమాండ్ విస్కీ(చీప్ లిక్కర్)లో కల్తీ జరిగినట్లుగా గుర్తించారు. దీంతో ఆ మద్యం సీసాను ల్యాబ్‌కు పంపగా 25 శాతం ఉండాల్సిన వాటర్ లెవల్ 38 శాతం ఉన్నట్లు ల్యాబ్ పరీక్షల్లో తేలింది. దీంతో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ఎన్.జీవన్‌సింగ్‌కి సూర్యాపేట ఎక్సైజ్ అధికారులు నివేదిక అందించారు. డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు బార్ లైసెన్స్‌ను తాత్కాలికంగా సస్పెండ్ చేసి బార్‌ను సీజ్ చేసినట్లు సీఐ తెలిపారు.

అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్న వైన్స్‌లు సీజ్

కోదాడటౌన్ : ఎమ్మార్పీ ధర కంటే అధికంగా మద్యం విక్రయిస్తున్న రెండు వైన్స్‌షాపులను శనివారం ఎక్సైజ్ పోలీసులు సీజ్ చేశారు. శనివారం పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎక్సైజ్ సీఐ సురేందర్ వివరాలు వెల్లడించారు. పట్టణంలో హర్ష వైన్స్, ద్వారక వైన్స్‌లో అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారనే సమాచారం మేరకు దాడు లు నిర్వహించారు. ఈ వైన్స్‌షాపులను సీజ్ చేసినట్లు సీఐ తెలిపారు. అధిక ధరలకు మద్యం విక్రయిస్తే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. సమావేశంలో టాస్క్‌ఫోర్స్ ఎస్‌ఐ పవన్‌గౌడ్, ఎక్సైజ్ ఎస్‌ఐ జావిద్, సిబ్బంది ప్రసాద్, మధుసూదన్‌రెడ్డి,, వెంకటేశ్వర్లు, పవన్‌కుమార్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎక్సైజ్ సీఐ సురేందర్

విజయవంతమైన 2వ వారం



లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 6.30 PM, 9.45 PM
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15
శివపార్వతి 70ఎంఎం - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30
జిపిఆర్-కూకట్‌పల్లి 4.20 | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 2.15
సినీ స్క్వేర్ - ఉప్పల్ 4.35, 10.30 | సినీప్లానెట్ - కొంపల్లి 1.30
M CUBE - అత్తాపూర్ 1.30 | సినీటౌన్ - మియాపూర్ 9.15 | ఉషాప్రసాద్ - నిజామాబాద్ 4.30
ఆరాధన - తార్నాక 11.00, 2.00, 6.00, 9.00 | జగదాంబ - ఘట్‌కేసర్ 11.00, 2.00, 6.00, 9.00 | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15
నర్తకి 70ఎంఎం- అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30 | శ్రీనివాస 70ఎంఎం- ఉప్పల్ 2.00, 6.00, 9.00PM | జ్యోతి - ఐడిపి బొల్లారం 11.00, 2.00, 6.00, 9.00
విజేత - బోరబండ 11.00, 2.00, 6.00, 9.00 | వెంకటసాయి - కీసర 11.00, 2.00, 6.00, 9.00
రుక్మిణి - పటాన్‌చెరువు 11.00, 2.00, 6.00, 9.00 | శారద - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00 | సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00, 2.00, 6.00, 9.00
మరియు మీ అభిమాన థియేటర్లలో.... ASIAN ENTERPRISES

నేడే బ్రహ్మాండమైన విడుదల



తెలుగు వర్షన్‌లో
శ్రీమయూరి 70ఎంఎం- ఎ/సి కాచిగూడ 11.15, 2.15, 6.15, 9.15PM
ఇంగ్లీష్ వర్షన్‌లో
తారకరామ 70ఎంఎం- ఎ/సి కాచిగూడ 11.15, 2.15, 6.00, 9.00PM
ఎన్‌టిఆర్. గార్డెన్స్ 10.45,3.45,5.55 | Large screen ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 12.30 & 11.15 PM | బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 2.30 & 10.10 PM
ఐనాక్స్ - బంజారాహిల్స్ 11.35,2.15,8.10,11.00 | ఐనాక్స్ MP MALL - కాచిగూడ 10.40, 2.50, 7.25,10.30 | టివోలి - సికింద్రాబాద్ 10.15 PM
మంత్రామాల్ -అత్తాపూర్ 12.15,5.10,10.50 | సినీ స్క్వేర్ - ఉప్పల్ 11.00,1.45, 7.40PM | జిపిఆర్-కూకట్‌పల్లి 1.30 & 7.30PM
CCPL-మల్కాజ్‌గిరి 12.15,4.35,10.25PM | విజయలక్ష్మి -ఎల్.బి.నగర్ 11.00 & 7.45 PM | రాధిక- కాప్రా 4.25 & 10.15 PM
మంజీరామాల్-కూకట్‌పల్లి 12.15, 4.45, 10.50PM | పివిఆర్ - బంజారాహిల్స్ 1.30, 10.50PM | M CUBE - అత్తాపూర్ 11.00, 1.50, 4.35, 10.30
బిగ్ సినిమాస్ -అమీర్‌పేట్ 12.10,2.30,10.40PM | పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్ 10.50,5.00,10.10PM | సినీప్లానెట్ - కొంపల్లి 10.50, 4.35, 7.50 PM
టివోలి -సికింద్రాబాద్ 11.45AM, 5.15PM | పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 11.50, 5.50, 8.20, 11.00 | సినీటౌన్ - మియాపూర్ 11.00, 2.15, 6.00 PM
11.15, 5.00, 10.00 | శ్రీదేవి మాల్ - హన్మకొండ
లక్ష్మీకళ సినీప్రైడ్ -మూసాపేట్ 11.30 & 6.15 PM | పివిఆర్ - పంజాగుట్ట 11.00, 5.30, 8.00 | ఉషాప్రసాద్ - నిజామాబాద్
హిందీ వర్షన్‌లో
వెంకటరమణ మెగాప్లెక్స్ కాచిగూడ 11.30, 2.30, 6.00, 9.15
మిరాజ్ సినిమాస్- గుల్బర్గా, శెట్టి మల్టీప్లెక్స్-గుల్బర్గా, ముక్తా ఎ2 సినిమాస్- గుల్బర్గా
MOVIE DYNAMIX RELEASE CONTACT : 9885862211/9849717862

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

గుట్టలకు పట్టాలు.!

- 1400 ఎకరాల భూమికి 2400ఎకరాలకు పట్టాలు
- క్షేత్రస్థాయిలో భూమిలేకున్నా.. రికార్డుల్లో ప్రత్యక్షం
- నకిలీ పాసుపుస్తకాలతో కోట్ల బ్యాంకు రుణం స్వాహా
- భూ రికార్డుల ప్రక్షాళనలో వెలుగుచూసిన అక్రమ పట్టాల కుంభకోణం


సాగు చేసుకునేందుకు రైతులకు కేటాయించిన ప్రభుత్వ భూమి

పెద్దఅడిశర్లపల్లి : దూరంగా చూస్తే ప్రభుత్వ ఆధీనంలోని పెద్ద గుట్ట.... విస్తీర్ణం వందల ఎకరాలు.... దీనిలో సాగుకు యోగ్యమైన భూమి కొద్ది విస్తీర్ణం యాత్రమే. కానీ రెవెన్యూ రికార్డుల్లో అక్కడున్న భూమికి మించి రైతులకు పట్టాలిచ్చారు. ఈ పట్టాలతో వారు బ్యాంకుల నుంచి రుణాలు తీసుకొని రుణమాఫీని సైతం పొందారు. కానీ క్షేత్రస్థాయిలో అక్కడ భూమి ఉండదు.. అసైన్‌కమిటీలో వారి పేరూ ఉండదు. కానీ చేతిలో పాసుపుస్తకం.... రికార్డులో పేరుంటుంది. ఇది మండలంలోని నకిలీ పాసు పుస్తకాల భూ భాగోతం. మండలంలో ఇటీవల నిర్వహించిన భూ రికార్డుల ప్రక్షాళనలో వద్దిపట్ల శివారులోని ప్రభుత్వ భూమికి గత ప్రభుత్వాలు వెయ్యి ఎకరాలకుపైగా అక్రమ పట్టాలు ఇవ్వడం విస్మయానికి గురి చేస్తున్నది.

అసలు కథ ఇది..

మండలంలోని వద్దిపట్ల శివారులోని ఏఎమ్మార్పీ ప్రాజెక్టుకు ఎగువలోని 290, 265, 270, 326, 373, 346, 371, 376 సర్వే నెంబర్లలో గుట్టలతో నిండి 1400 ఎకరాల భూమి ఉంది. ఇందులో సాగుకు యోగ్యమైన భూమి కేవలం 25శాతం మాత్రమే. కానీ 24వందల ఎకరాల్లో 815 మంది రైతులకు పట్టాలిచ్చి రెవెన్యూ రికార్డులో నమోదు చేశారు. ఇందులో ప్రభుత్వ నింబంధనల ప్రకారం సుమారు మూడు వందల మంది రైతులకు మాత్రమే అసైన్డ్‌కమిటీలో పేర్లు ఉండి భూమి పొందేందుకు అర్హత ఉంది. కాగా ఇటీవల నిర్వహించిన భూ రికార్డుల ప్రక్షాళనలో ఉన్న భూమికంటే అదనంగా భూమిని సృష్టించి రైతులకు పట్టాలు ఇచ్చిన్నట్లు తెలిందింది. ఇలా పట్టాలు పొందిన భూమి ద్వారా కొందరు గుడిపల్లి ఎస్‌బీఐ, పీఏపల్లి గ్రామీణ బ్యాంకు నుంచి రుణం పొందినట్లు సమాచారం. భూ రికార్డుల ప్రక్షాళన సర్వేలో సర్వే నెంబర్లలోని భూమికి 1-బీఫాలకు పొంతన లేకుండా పోయింది. ఉన్న భూమికంటే రెండింతలు ఎక్కువ రావడంతో అధికారులు ఆ సర్వే నెంబర్లలో సర్వేను పార్ట్- బీలో చేర్చారు. ఈ భూముల వివరాలను మాన్యువల్ రికార్డుల్లో చేర్చ డం ఆన్‌లైన్‌లోనూ వివరాలు రావడంతో రు ణం పొందడం వీరికి సులువైంది. ఇటీవల భూ సర్వే కారణంగా పాసుపుస్తకాల జారీ నిలిపేయడంతో ఇదే సర్వే నెంబర్లతో అధికారుల సంతకాలు ఫోర్జరీ చేసి, నకిలీ పహాణీలు సృష్టించి రుణం పొంది పోలీసులకు పట్టుపడ్డారు.

మరోమారు కొనసాగనున్న ప్రత్యేక సర్వే..

ఉన్న భూమికంటే అదనంగా పట్టాలివ్వడంతో భూములను అధికారులు మరోమారు సర్వే చేయనున్నారు. సర్వే నెంబర్‌లోని భూమికంటే రికార్డులో ఎట్టి పరిస్థితుల్లో అదనంగా ఉండే పరిస్థితి లేదని జిల్లా అధికార యంత్రాంగం పేర్కొంటున్నది. త్వరలో ప్రత్యేక అధికారులతో డీజీపీఎస్ యంత్రాల సహాయంతో ప్రభుత్వం భూములను లెక్క తేల్చనున్నారు. రైతులు ఎంతమంది కబ్జాలో ఉన్నారు. అర్హులెవరో తెల్చేందుకు ప్రభుత్వం భూమిని మొత్తం సర్వే చేసి హద్దులు నిర్ణయించి అర్హత ఉన్న వారిని గుర్తించి మిగతా వారిని తొలగించాల్సి ఉంటుంది. దీంతో సమయం సరిపోక పోవడంతో అధికారులు సర్వే నెంబర్లు, రైతుల ఖాతాల నెంబర్లు గుర్తించి పార్ట్-బీలో పెండింగ్‌లో ఉంచారు. త్వరలో వీటిపై మరోమారు ప్రత్యేక సర్వే చేయించి ఏది అసలు, ఏది నకిలీయో తెల్చనున్నారు. వద్దిపట్ల మాత్రమే కాకుండా మండలంలోని గుడిపల్లి77, పీఏపల్లి535,మేడారం 273, నంభాపురం 23, సర్వే నెంబర్లతోపాటు అజ్మాపురం శివారులోని ప్రభుత్వ భూముల్లో అక్రమంగా పట్టాలు పొందినట్లు సర్వేలో తెలింది.

మరోసారి సర్వే చేయిస్తాం



మండలంలోని పలు గ్రామాల్లో ప్రభుత్వం భూములకు పట్టాలు పొందిన రైతుల వివరాలు పార్ట్-బీలో చేర్చి పెండింగ్ ఉంచాం. గతంలో సర్వే నెంబర్లలోని భూమికంటే అదనంగా పట్టాలు జారీ చేసినట్లు సర్వేలో తెలింది. త్వరలో మరోమారు భూమి సర్వే చేయించి అసైన్డ్ కమిటీలో ఉన్న రైతులను మినహా ఇంచి ఇతరుల పేర్లు తొలగిస్తాం. గతంలో లావుని పట్టాలు పొంది భూమిపై కబ్జాలో ఉన్న రైతులకు న్యాయం జరిగేలా చూస్తాం.

- ఏఆర్‌నాగరాజు, తహసీల్దార్

సత్ఫలితాలిస్తున్న 'పునరావాసం'

- జిల్లాలో సారా నియంత్రణలోనే ఉంది
- ఏడాదిగా 679 కేసులు నమోదు చేశాం
- అనుమతితో పరిమితంగా తెల్లబెల్లం అమ్ముకోవొచ్చు..
- ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జీవన్‌సింగ్


మాట్లాడుతున్న డిప్యూటీ కమిషనర్ జీవన్‌సింగ్

సూర్యాపేట, నమస్తే తెలంగాణ : తెలంగాణ రాష్ట్రంలో గుడుంబా మహమ్మారిని లేకుండా చేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో గత రెండేళ్లుగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో 98 శాతం సారా తయారీని నియంత్రించినట్లు ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ ఎన్.జీవన్‌సింగ్ తెలిపారు. సూర్యాపేటలోని జిల్లా ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సారా తయారు చేసి కేసులలో ఉన్న వారిని సారా తయారు చేయకుండా ఉండేందుకు ప్రభుత్వం పునరావాసం కల్పించే పథకాన్ని ప్రారంభించిందన్నారు. ఈ పథకం ద్వారా 461 మందికి వివిధ యూనిట్లను అందించామన్నారు. ఇటీవల ఆ పథకం లబ్ధిదారులకు యూనిట్లను గ్రౌండింగ్ చేశామని, మంచి ఫలితాలు వస్తున్నాయన్నారు. సూర్యాపేట జిల్లాలో గడిచిన సంవత్సరం పాటు గుడుంబా నియంత్రణలో జిల్లా అధికారులు మంచి ఫలితాలను సాధించారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నల్లబెల్లం నియంత్రణ లేకపోవడంతో జిల్లాకు సరిహద్దు రాష్టంగా ఉండటంతో అక్కడి నుంచి కొంత నల్లబెల్లం వస్తుందని తెలిపారు. దీంతో మారుమూల తండాలలో ఒకటీ, రెండు చోట్ల సారా పెడుతున్నారని చెప్పారు. దీనిని సైతం తెలుసుకోని నియంత్రిస్తున్నామని తెలిపారు. 2017 సంవత్సరంలో జిల్లాలో 679 ఎక్సైజ్ కేసులు నమోదయ్యాయని, అందులో 662 మందిని అరెస్ట్ చేసినట్లు వివరించారు. 22 వాహనాలను సీజ్ చేశామన్నారు. 6,750 కిలోల నల్లబెల్లాన్ని సీజ్ చేడయంతోపాటు 2,042 లీటర్ల సారాను పట్టుకున్నట్లు చెప్పారు. సారా తయారీ కోసం ఏర్పాటు చేసిన 24 వేల లీటర్ల బెల్లం పానకం పట్టుకున్నట్లు తెలిపారు. జిల్లాలో ఉన్న రెండు శాతం సారా తయారీని అరికట్టేందుకు హుజూర్‌నగర్ స్టేషన్ పరిధిలోని మఠంపల్లి, పాలకీడు మండలాల్లో ప్రత్యేక బృందాలతో తనిఖీలు నిర్వహిస్తామన్నారు. 2017 సంవత్సరంలో జరిగిన మద్యం టెండర్లలో రాష్ట్రంలోనే ఎక్కువ ఆదాయం వచ్చిన జిల్లాగా సూర్యాపేట రెండో స్థానంలో నిలిచిందన్నారు. 71 షాపులకుగాను 4000 దఖాస్తులు రాగా రూ.40 కోట్ల ఆదాయం ప్రభుత్వానికి వచ్చిందన్నారు. మద్యం అధిక ధరలు కానీ, కల్తీ చేసి అమ్మితే చర్యలు తప్పవని హెచ్చరించారు. వైన్స్ షాపులతో ఏర్పాటు చేసిన పర్మిట్ రూంలపై ఫిర్యాదలు వస్తున్నాయని, ప్రభుత్వ నిబంధనలకు లేని షాపులను పరిశీలించి జరిమానాలు వేయాలని ఆధికారులను ఆదేశించారు. ఇదిలా ఉండగా సంక్రాంతి పండుగ వస్తుండటంతో పిండి వంటకాలకు ఎక్కువగా తెల్లబెల్లం ఉపయోగిస్తారని, దీనిని దృష్టిలో ఉంచుకొని వ్యాపారులు ఎక్సైజ్ శాఖ అనుమతితో తక్కువ మొతాదులో బెల్లం అమ్ముకోవచ్చన్నారు. అమ్మకం వివరాలను రశీదు రూపంలో ఉండాలన్నారు. ఎక్కువ మొత్తంలో తెల్లబెలం దొరికినా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ డి. శ్రీనివాస్, ఎక్సైజ్ సీఐలు తిరుపతిరెడ్డి, బాలాజీనాయక్ తదితరులు పాల్గొన్నారు.


క్యూలైన్‌లో బారులు తీరిన భక్తులు

యాదాద్రీశుడి సన్నిధిలో భక్తుల సందడి

యాదగిరిగుట్ట టౌన్ : యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో శనివారం భక్తుల సందడి నెలకొంది. పుష్కరిణి, కల్యాణ కట్ట, ప్రసాదాల విక్రయశాల, ఆలయ తిరు వీధులు భక్తులతో సందడిగా మారాయి. ఉదయం విష్ణు పుష్కరిణిలో స్నానమాచరించిన భక్తులు క్షేత్రపాలకుడైన శ్రీ ఆంజనేయస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీవారి దర్శనం కోసం క్యూలైన్లలో భక్తులు భారులు తీరారు. శ్రీవారిని శనివారం సుమారు 20,000 వేల మంది భక్తులు దర్శించుకున్నారు. ఉదయం బాలాలయంలో శ్రీవారిని అభిషేకించి అర్చనలు చేశారు. మండపంలో అష్టోత్తర పూజలతో పాటు హోమం నిర్వహించారు. బాలాలయంలో కల్యాణ మూర్తులను ఊరేగించి నిత్య కల్యాణోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. కల్యాణోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. శ్రీ సత్యనారాయణస్వామి సామూహిక వ్రతాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం బాలాలయంలో స్వామి అమ్మవారలను దివ్య మనోహరంగా అలంకరించి జోడు సేవలు నిర్వహించారు. ఊరేగింపు సేవలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. కొండపైన అనుబంధ ఆలయమైన పర్వత వర్ధనీ సమేత శ్రీ రామలింగేశ్వరస్వామి ఉపాలయంలో శివునికి అభిషేకం, అర్చనలతోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అర్చకులు స్వామి వారి తీర్ధ ప్రసాదాలు అందించి ఆశీర్వచనం చేశారు. పాత లక్ష్మీనరసింహస్వామి వారి సన్నిధిలో భక్తుల సందడి నెలకొంది. రద్దీ కారణంగా కొండపైకి వాహనాలను అనుమతి నిరాకరించిన పోలీసులు భక్తుల సౌకర్యార్థం కొండ కింద తులసీ వనంలో పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేశారు. భక్తుల సందడి ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టారు.





నాగార్జునసాగర్

ntnews.com ntnalgonda.com

కోర్టు స్థలాన్ని పరిశీలించిన జిల్లా జడ్జి

నిడమనూరు : మండల కేంద్రంలోని ఎన్ఎస్పీ క్యాంపులో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు పక్కా భవన నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని శనివారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి తిరుమలరావు పరిశీలించారు. ఇటీవల కోర్టు భవన నిర్మాణానికి స్థలం కేటాయించడంతో శిథిల క్వార్టర్లను తొలగించి న్యాయశాఖకు అప్పగించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా స్థల వివరాలను జూనియర్ సివిల్ జడ్జి ఎ.రాధాకృష్ణమూర్తిని అడిగి తెలుసుకున్నారు. కోర్టు భవన నిర్మాణ పనుల ప్రారంభం పై హైకోర్టు అనుమతి మేరకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిసింది. ఆయన వెంట జిల్లా మొదటి అదనపు న్యాయమూర్తి విందేశ్వరి, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఉన్నం చిన్నవీరయ్య, న్యాయవాది బొల్లం శ్రీనివాస్‌యాదవ్ తదితరులున్నారు.

టీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలి : నూకల

నిడమనూరు : ఎర్రబెల్లి ఎంపీటీసీ ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థి మన్నెం వెంకన్నయాదవ్‌ను గెలిపించాలని టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నూకల వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం ఎర్రబెల్లి, ఆవాస గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్రబెల్లి ప్రాంతంలో ఎండుతున్న తోటలను రక్షించేందుకు వరదకాల్వకు నీటిని విడుదల చేసి రైతు ప్రయోజనాలను కాపాడిన ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. కార్యక్రమంలో ఎర్రబెల్లి సర్పంచ్ తాటి సత్యపాల్, ఉప సర్పంచ్ మెరుగు రామలింగయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా నామినేషన్ల ఉపసంహరణ



ఉపసంహరణ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేస్తున్న యాదయ్య

నిడమనూరు : మండలంలోని ఎర్రబెల్లి ఎంపీటీసీ స్థానానికి అభ్యర్థులు సమర్పించిన నామినేషన్ల ఉపసంహరణ ఘట్టం శనివారం ప్రశాంతంగా ముగిసింది. మధ్యాహ్నం 3 గంటల వరకు ఉపసంహరణకు గడువు విధించడంతో కాంగ్రెస్ తరపున నామినేషన్లు దాఖలు చేసిన దూసరి యాదయ్య, పగడాల మధు, టీడీపీ తరపున నామినేషన్లు దాఖలు చేసిన ఐతరాజు సైదయ్య, కోమటి రామలింగయ్య శనివారం ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ.సురేందర్ సమక్షంలో నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. మొత్తం ఏడుగురు అభ్యర్థులకు గాను నలుగురు నామినేషన్లను ఉపసంహరించుకోవడతో టీఆర్ఎస్ అభ్యర్థి మన్నెం వెంకన్న యాదవ్, కాంగ్రెస్ అభ్యర్థి సిద్దునూరు వెంకటేశ్వర్లు, టీడీపీ అభ్యర్థి పులుసు రామలింగయ్య ఎన్నికల బరిలో నిలిచారు. కార్యక్రమంలో సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి తుంగతుర్తి వెంకటాచారి, టీఆర్ఎస్, కాంగ్రెస్, టీడీపీ మండలాధ్యక్షులు నూకల వెంకట్‌రెడ్డి, ఉన్నం చిన్నవీరయ్య, కోమటి వెంకన్న, నాయకులు అంకతి సత్యం, నర్సింగ్ కృష్ణయ్య, మేరెడ్డి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి నిర్మించుకోవాలి : సర్పంచ్ సరోజన



సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్ సరోజన


గుర్రంపోడు : ప్రతి ఇంట్లో వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకోవాలని కొప్పోలు సర్పంచ్ పోల సరోజన అన్నారు. శనివారం మండలంలోని గ్రామంలో మహిళ సమత సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. అనంతరం విద్యా, ఆరోగ్య, పారిశుధ్య, మౌలిక వసతులు తదితర గ్రామ కమిటీలను ఏర్పాటు చేశారు. సమావేశంలో ఉప సర్పంచ్ పుల్కరం కృష్ణ, పంచాయతీ కార్యదర్శి కావేటి పద్మ, సమత సొసైటీ సభ్యురాలు భవాని, వీఆర్వో యాదగిరి, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు వలికి యాదమ్మ, సింగం నిర్మల, సునీత, పద్మ, రజిత, ఎఫ్ఏలు వెంకటేశ్వర్లు, లింగస్వామి, ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరి

- మండల పశువైద్యాధికారి నాగార్జునరెడ్డి

తిరుమలగిరి(సాగర్) : పాడిరైతులు పశువులకు తప్పకుండా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయించాలని మండల పశువైద్యాధికారి నాగార్జునరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పలు గ్రామాల్లో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని గాత్‌తండా, తూట్‌పేటతండా, లక్ష్మీపురంతండాలలో 484 పశువులకు టీకాలు వేశామన్నారు. ఆరు నెలలకోసారి టీకాల క్యాంపులను పశుసంవర్ధశాఖ నిర్వహిస్తుందని తెలిపారు. డిసెంబర్ 29 నుంచి జనవరి 11 వరకు క్యాంపు కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో వెటర్నరీ లైవ్‌స్టాక్ ఆఫీసర్స్ వెంకటనర్సు, శ్రీనివాస్, శంకర్‌నాయక్, రామయ్య, గోపాలమిత్ర లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ సీఐగా రవీందర్



సీఐ రవీందర్

నాగార్జునసాగర్ : నాగార్జునసాగర్ సర్కిల్ నూతన సీఐగా సూర్యాపేట జిల్లాకు చెందిన వై.రవీందర్ శనివారం బాధ్యతలు చేపట్టారు. 2007 బ్యాచ్‌లో వై.రవీందర్ ఎస్ఐగా నియామకమయ్యారు. మెదక్ జిల్లాలోని దౌలతాబాద్, తూప్రాన్, చిన్నకోడూరు, జోగ్‌పేట రంగారెడ్డి జిల్లా ట్రాన్స్‌కో విజిలెన్స్‌లో విధులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠినచర్యలు తీసుకుంటామన్నారు.

విద్యార్థి ఆచూకీ లభ్యం

హాలియా, నమస్తే తెలంగాణ: మండలంలోని చింతగూడెం జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న 8వ తరగతి విద్యార్థి పిల్లి భరత్ ఆచూకీ లభించినట్లు హాలియా ఎస్ఐ సతీష్ తెలిపారు. శనివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ పాఠశాల నుంచి అదృశ్యమైన భరత్ చెర్వుగట్టు వద్ద ఉన్నట్లు సమాచారం రావడంతో అతడి తల్లిదండ్రులు వెళ్లి ఇంటికి తీసుకొచ్చినట్లు తెలిపారు.

కల్యాణలక్ష్మి చెక్కు అందజేత



పరంజ్యోతికి చెక్కు అందజేస్తున్న తహసీల్దార్ ప్రమీల, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

హాలియా, నమస్తే తెలంగాణ : పట్టణానికి చెందిన దుబ్బ పరంజ్యోతికి మంజూరైన రూ.75,116 కల్యాణలక్ష్మి చెక్కును అనుముల తహసీల్దార్ కేసీ.ప్రమీల, హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కలూరి శ్రీనివాస్‌రెడ్డి శనివారం అనుముల తహసీల్దార్ కార్యాలయంలో అందచేశారు. కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ జటావత్ రవినాయక్, టీఆర్ఎస్ యూత్ మండలాధ్యక్షుడు సురభి రాంబాబు, డేవిడ్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మగుడి నూతన కమిటీ ఎన్నిక చెల్లదు

- టీఆర్ఎస్ జిల్లా నాయకుడు శేఖర్

నాగార్జునసాగర్ : ఈ నెల 2న నాగార్జునసాగర్ హిల్‌కాలనీలో నియమించిన ముత్యాలమ్మ గుడి నూతన కమిటీ ఎన్నిక చెల్లదని టీఆర్ఎస్ జిల్లా నాయకుడు గార్లపాటి శేఖర్ అన్నారు. శనివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ నూతన కమిటీని టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి నోముల నర్సింహయ్య సమక్షంలో ఎన్నుకోనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పెద్దవూర మండలాధ్యక్షులు కర్న బ్రహ్మానందరెడ్డి, కారంపుడి విష్ణుమూర్తి, హరికృష్ణ, సంజీవ్, రమేష్‌జీ, చంద్రమౌళి, సుధీర్, మసీదు రాము, మోహన్, శ్రీను, వెంకటేశ్వర్లు, బాలజీనాయక్, నాగేశ్వర్‌రావు, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా...

- **తిరుమలగిరి(సాగర్) :** ఈ నెల 7న సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో టీసీపీఎస్ఈయూ ఆధ్వర్యంలో తలపెట్టిన సీపీఎస్ ఉద్యోగుల ఆయుత ధర్మదీక్షను విజయవంతం చేయాలని సీపీఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మొక్క పరశురాం పిలుపునిచ్చారు. శనివారం తిరుమలగిరిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల భవిష్యత్‌ను అంధకారంగా మార్చిన సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో కొంగరి సత్యనారాయణ, రాపోలు పరమేష్, వెంకన్న, సుహాసనమ్మ, నోవా, మోతీలాల్, శ్రీనివాస్, చంద్రకళ పాల్గొన్నారు.
- **నిడమనూరు :** తెలంగాణ ఉపాధ్యాయ సంఘం(టీపీయూఎస్) ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్ ను శనివారం ఊట్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ బాలు నాయక్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీపీయూఎస్ రాష్ట్ర కార్యదర్శి ఇరుగు శ్రీరాం, మండలాధ్యక్షుడు గుండాల నర్సింహ, కన్నెకల్ కాంప్లెక్స్ చైర్మన్ నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, కోశాధికారి నర్సిరెడ్డి తదితరులున్నారు.
- **నిడమనూరు :** ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం పీఆర్‌టీయూ-టీఎస్ తోనే సాధ్యమని ఆ సంఘం మండల శాఖ అధ్యక్షుడు పాంపాటి శ్రీనివాసులు అన్నారు. శనివారం మండల కేంద్రంలో పీఆర్‌టీయూ-టీఎస్ ఆధ్వర్యంలో ముద్రించిన ఉపాధ్యాయ డైరీని మండల అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, అధ్యాపకులకు అందజేశారు. కార్యక్రమంలో సంఘ నాయకులు కొప్పోజు శ్రీనివాస్, తోకల సైదులు, గుంటోజు నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



నీటిశుద్ధి కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంఈఓ బాలూనాయక్

దాతల చేయూతను సద్వినియోగం చేసుకోవాలి : ఎంఈఓ

నిడమనూరు : విద్యాభివృద్ధికి దాతల చేయూతను సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి లావూరి బాలూనాయక్ అన్నారు. శనివారం మండలంలోని ఊట్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హండ్రెడ్ స్మైల్ చారిటబుల్ ట్రస్టు హైదరాబాద్ వారి ఆర్థిక సహకారంతో పాఠశాలలో ఏర్పాటు చేసిన నీటి శుద్ధి కేంద్రం, గ్రంథాలయం, బీరువాను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు రక్షిత నీటిని అందించేందుకు రూ.30వేలతో నీటి శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు కేశబోయిన జానయ్య, మాజీ సర్పంచ్ నర్సింగ్ కృష్ణయ్య, ప్రధానోపాధ్యాయుడు నర్సింహ, ట్రస్టు సభ్యులు కిషోర్, మల్లారెడ్డి, మనోజ్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

12న మండల సర్వసభ్య సమావేశం

త్రిపురారం : ఈ నెల 12న ఎంపీడీఓ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి ఎంపీడీఓ సత్యప్రభ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి మండలంలోని అన్ని గ్రామపంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీ, మండలస్థాయి అధికారులు ఉదయం 11 గంటలలోపు హాజరుకావాలని కోరారు.

సమాచార హక్కు వికాస సమితి కో కన్వీనర్ గా నాగరాజు



నాగరాజుకు నియామకపత్రాన్ని అందజేస్తున్న రవియాదవ్

నిడమనూరు : సమాచార హక్కు వికాస సమితి నిడమనూరు మండల కో-కన్వీనర్‌గా తుమ్మడం గ్రామానికి చెందిన దోరెపల్లి నాగరాజు నియమితులయ్యారు. ఈ మేరకు నియోజకవర్గ అధ్యక్షుడు కూరాకుల రవియాదవ్ శనివారం నియామక ఉత్తర్వులను అందజేశారు.

బీసీ ఉద్యోగుల మహాసభను విజయవంతం చేయాలి : పరమేష్

తిరుమలగిరి(సాగర్) : ఈ నెల 21న హైదరాబాద్‌లోని ప్రియదర్శిని ఆడిటోరియంలో జరగబోయే బీసీ ఉద్యోగుల రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని బీసీ ఉద్యోగల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాపోలు పరమేష్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక మండల కేంద్రంలో సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ ఉద్యోగులకు పదోన్నతులల్లో రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో తిరుమలగిరి మండలాధ్యక్షుడు మొక్క పరశురాంగౌడ్, ప్రధాన కార్యదర్శి నల్లబోతు వెంకన్నయాదవ్, నాయకులు కొంగరి సత్యనారాయణ, పున్న చంద్రకళ, శెట్టి శ్రీనివాస్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పరమేష్

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు : ఎమ్మెల్యే

దేవరకొండ, నమస్తేతెలంగాణ: పట్టణంలో తాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శనివారం హనుమాన్ నగర్‌లో ఎమ్మెల్యే నిధులతో వేసిన బోరును ఆయన ప్రారంభించి మాట్లాడారు. రానున్న వేసవిలో ప్రజలకు ఎలాంటి తాగునీటి ఇబ్బందులు లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. త్వరలోనే మిషన్ భగీరథ ద్వారా సురక్షిత మంచినీరు ఇంటింటికి అందిస్తామని వెల్లడించారు. పట్టణంలో ఏమైనా సమస్యలు ఉంటే తనదృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్, జడ్పీటీసీ ఆలంపల్లి నర్సింహ నగరపంచాయతీ చైర్మన్ కేతావత్ మంజ్యానాయక్, వైస్ చైర్మన్ నల్లగాసు జాన్‌యాదవ్, వైస్ ఎంపీపీ దూదిపాల వేణుధర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ముత్యాల సర్వయ్య, నగరపంచాయతీ కమిషనర్ పూర్ణచందర్, కౌన్సిలర్లు వడ్త్య దేవేందర్, పొట్ట సుగుణయ్య, పొన్నె బోయిన సైదులు, చీదెళ్ల గోపి, ఏఈలు బిక్కునాయక్, రాజు, టీఆర్‌ఎస్వీ నాయకులు వేములరాజు, బొడ్డుపల్లి కృష్ణ, మల్లారెడ్డి, మల్లేష్ తదితరులున్నారు.


బోరును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్


మాట్లాడుతున్న వైద్యాధికారి ఉపేందర్

కేసీఆర్ కిట్లను సద్వినియోగం చేసుకోవాలి

చందంపేట : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేసీఆర్ కిట్లను గర్భిణులు సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి ఉపేందర్ అన్నారు. శనివారం మండలకేంద్రంలోని పీహెచ్‌సీ కార్యాలయంలో ఏఎన్ఎంలు, ఆశవర్కర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల్లోని గర్భిణులు కేసీఆర్ కిట్లను సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ప్రైవేట్ దవాఖానాల కంటే ప్రభుత్వ దవాఖానల్లోనే రోగులకు మెరుగైన వైద్యసేవలు అందజేస్తున్నట్లు వెల్లడించారు. సమావేశంలో వైద్యాధికారి సుహాసిని, సూపర్‌వైజర్ మారతమ్మ పాల్గొన్నారు.

ఆడపిల్ల 'మన ఇంటి లక్ష్మి': సీడీపీఓ


మాట్లాడుతున్న సీడీపీఓ సక్కుబాయి

కొండమల్లేపల్లి : ఆడపిల్ల మన ఇంటి లక్ష్మి అని దేవరకొండ సీడీపీఓ సక్కుబాయి అన్నారు. శనివారం మండలపరిధిలోని గుమ్మడవెల్లి గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన మన ఇంటి లక్ష్మి కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఆడపిల్లలపై వివక్షత తగదని ఆడపిల్లలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. చిన్నతనంలో ఆడపిల్లకు వివాహం చేయడం తగదన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆదిరాల రాము, సూపర్‌వైజర్ చిట్టెమ్మ, పాఠశాల హెచ్‌ఎం శంకర్ గౌడ్, ఎస్‌ఎంసీ చైర్మన్ పి.లాలయ్య, వీఓ సరిత, అంగన్‌వాడీ కార్యకర్తలు అరుధంతి, ఏఎన్ఎం శ్రీదేవి, ఆశవర్కర్ పద్మ ఉన్నారు.

'వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు'


కరపత్రం అందజేస్తున్న ఎస్ఐ బాలస్వామి

దేవరకొండ, నమస్తేతెలంగాణ: అమ్మాయిలను వేధిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ బాలస్వామి అన్నారు. శనివారం స్థానిక ఎస్వీఆర్ పాఠశాలలో షీ టీం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్టాండ్, కాలేజీలు, పాఠశాలలు, షాపింగ్‌మాల్స్, సినిమా థియేటర్లు, ఇతర ముఖ్యమైన ప్రాంతాల్లో మఫ్టీలో ఉన్న షీ టీం సభ్యులు ప్రత్యేక నిఘావేసి ఉంచుతారని తెలిపారు. అనంతరం షీ టీం దామిని కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో షీ టీం సభ్యులు, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రామ సభతో సమస్యలు పరిష్కారం

కొండమల్లేపల్లి : సమస్యలను పరిష్కరించుకోవడానికి గ్రామసభలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని స్థానిక సర్పంచ్ అందుగుల ముత్యాలు అన్నారు. శనివారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, కొడిదాల వెంకటయ్య, గుర్రం రాజు, మంగ్యానాయక్,శ్యామల దుర్గయ్య ఉన్నారు.

గాలికుంటు వ్యాధి టీకా వేయించాలి: శ్రావణి

దేవరకొండ, నమస్తేతెలంగాణ: రైతులు తమ పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకా వేయించాలని దేవరకొండ మండల పశువైద్యాధికారి సీహెచ్ శ్రావణి కోరారు. మండలంలోని తూర్పుపల్లి గ్రామంలో శనివారం జరిగిన టీకాల ప్రత్యేక శిబిరంలో ఆమె మాట్లాడారు. డిసెంబర్ 29న ప్రారంభమైన ఈ కార్యక్రమం ఈనెల 13వరకు నిర్దేశిత గ్రామాల్లో కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో పుశువైద్య, పశుసంపద అధికారి గుమ్మడవెల్లి శ్రీనివాస్, ఎల్ఎస్ఏ కనకమ్మ, జగన్, మహేశ్ పాల్గొన్నారు.


టీకా వేస్తున్న పశువైద్య సిబ్బంది

ప్రతి కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణం: ముత్యాలు


రోడ్డు పనులు ప్రారంభించి మాట్లాడుతున్న సర్పంచ్ ముత్యాలు

కొండమల్లేపల్లి : పట్టణంలోని ప్రతీ వార్డు, కాలనీల్లో సీసీ రోడ్డు నిర్మిస్తామని స్థానిక సర్పంచ్ అందుగుల ముత్యాలు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని నల్లగొండ రోడ్డు నుంచి ముత్యాలమ్మ ఆలయం వరకు ఎన్ఆర్‌జీఎస్ నిధులు రూ.5లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాఅభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ కేసాని లింగారెడ్డి, బావండ్ల దుర్గయ్య, గంధం సురేష్, చందా ధనుంజయ్య, శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.

మధ్యాహ్న భోజనంలో ఏజెన్సీలు నిర్లక్ష్యం వహించొద్దు

- ఎంఈఓ సామ్యానాయక్

చందంపేట : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డించే ఏజెన్సీలు నిర్లక్ష్యం వహించొద్దని ఎంఈఓ సామ్య నాయక్ అన్నారు. శనివారం మండలంలోని బంజారతండా, పోల్యానాయక్‌తండా, మానావత్‌తండాల్లో గల ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేసిన మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలని సూచించారు. నిర్లక్ష్యం వహిస్తే ఏజెన్సీలపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు విద్యార్థులకు అందేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.

బెండల్‌రావు చెరువును పునరుద్ధరించాలి : శేఖర్

కొండమల్లేపల్లి : మండల పరిధిలోని చెన్నారం గ్రామ పంచాయతీలో గల బెండల్ రావు చెరువును పునరుద్ధరించి రైతులను ఆదుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బెజవాడ శేఖర్ అన్నారు. శనివారం బెండల్ రావు చెరువును పునరుద్ధరించడం వల్ల దాని కింద సాగయ్యే భూముల వివరాలను రైతుల నుంచి సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం కాలం నాటికి పూర్వం 13,15 వ శతాబ్దంలో నిర్మితమైన చెరువును గత ప్రభుత్వాలు విస్మరించాయని, ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం చెరువును పునరుద్ధరించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్టీమోర్చా రాష్ట్ర నాయకులు నేనావత్ లక్ష్మణ్ నాయక్, గోగికార్ ప్రవణ్‌కుమార్, మండలాధ్యక్షుడు వరికుప్పల వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి జంగిటి మల్లేష్, కొండమల్లేపల్లి పట్టణాధ్యక్షుడు చెనగోని శివ, జనిగల సాయిలు, వెంకటేష్, యాదయ్య, నర్సింహ, జంగయ్య, కంచర్ల మదుకర్‌గౌడ్, చిలువేరు శ్రీధర్, సీతయ్య, జంగయ్య, అబ్రహం ఉన్నారు.

రోడ్డు పనుల పరిశీలన

చందంపేట: మండలంలోని కంబాలపల్లి గ్రామ శివారులో శివాలయానికి ఏర్పాటు చేస్తున్న రోడ్డు పనులను శనివారం మాజీ ఎంపీపీ ముత్యాల సర్వయ్య పరిశీలించారు. గ్రామం నుంచి సుమారు2 కిలోమీటర్ల దూరంలో ఉన్న గుట్టపై శివాలయం, ఆంజనేయస్వామి ఆలయాలు ఉండడంతో భక్తుల సౌకర్యార్థం రోడ్డును నిర్మించడం జరుగుతుందన్నారు. ఆయన వెంట నాయకులు మల్లారెడ్డి, మల్లేష్ యాదవ్, మున్నయ్యయాదవ్, విఠల్‌రెడ్డి, వెంకటయ్య ఉన్నారు.


రోడ్డు పనులు పరిశీలిస్తున్న మాజీ ఎంపీపీ సర్వయ్య

గౌడ సంఘం చాకలిశేరిపల్లి గ్రామ కమిటీ


మాట్లాడుతున్న అఖిలభారత గౌడసంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్

మాల్ : చింతపల్లి మండలంలోని చాకలిశేరిపల్లిలో అఖిల భారత గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మాచర్ల మల్లయ్యగౌడ్, ఉపాధ్యక్షుడిగా బోలగోని బుచ్చయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శిగా మద్దెల నర్సింహాగౌడ్, కార్యదర్శిగా జినుకుంట్ల జంగయ్యగౌడ్, కోశాధికారిగా మామిడి అంజయ్యగౌడ్, కార్యవర్గ సభ్యులుగా కేశగోని లక్ష్మయ్యగౌడ్, సిద్దగోని మల్లయ్యగౌడ్, కేశగోని నర్సింహాగౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో నాయకుడు బోలగోని జంగయ్యగౌడ్, వివిధ గ్రామాల గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

'అందరికి సమానంగా పరిహారం చెల్లించాలి'

డిండి : రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల పరిధిలో భూములు కోల్పోయిన రైతులందరికి సమానంగా పరిహారం చెల్లించాలని కాంగ్రెస్ నాయకుడు కేతావత్ బిల్యానాయక్ కోరారు. శనివారం మండలపరిధిలోని రుద్రాయగూడెంలో ఆయన కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు దొంతునని భగవంతరావు, పి.శ్రీనివాసాచారి, పేటకొండల్, వెంకటయ్య, ఎల్లయ్య, రాములు, హరిలాల్, జగన్, సాయిలు పాల్గొన్నారు.

ముక్క పట్టిన బియ్యం మాకొద్దు ..!

పెద్దఅడిశర్లపల్లి : రేషన్ బియ్యంలో నాణ్యతా లేవంటూ మండల కేంద్రంలోని బాలాజీనగర్ కాలనీవాసులు శనివారం అందోళన చేశారు. తండాకు చెందిన 106 కార్డుదారులకు వచ్చిన బియ్యం తెల్లపురుగులతో పాటు ముక్క పట్టి గడ్డకట్టాయి. దీంతో తండావాసులు పలువురు వాటిని తినేదేలా అని తీసుకునేందుకు నిరాకరించారు.


ముక్కపట్టిన బియ్యం

(Dwaraka) https://t.me/telugudailynews

జైలు ఉత్పత్తుల విక్రయకేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి



జైలు ఉత్పత్తుల విక్రయకేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఇన్‌చార్జి ఆర్డీఓ గోపాల్‌రావు

• ఇన్‌చార్జి ఆర్డీఓ గోపాల్‌రావు

మిర్యాలగూడ, నమస్తే తెలంగాణ : జైలు ఉత్పత్తుల విక్రయకేంద్రాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ ఇన్‌చార్జి ఆర్డీఓ గోపాల్‌రావు కోరారు. శనివారం స్థానిక హౌసింగ్‌బోర్డులో ఏర్పాటు చేసిన జైళ్ల ఉత్పత్తుల దుకాణాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోని వివిధ జైళ్లలో శిక్ష అనుభవిస్తున్న ఖైదీలకు ఉపాధి కల్పించేందుకు ఉత్పత్తులను తయారీ చేస్తుండగా వాటిని విక్రయించేందుకు దుకాణాలను తెరిచి నాణ్యమైన వస్తువులను ప్రజలకు అందించేందుకు జైళ్లశాఖ తీసుకున్న నిర్ణయం హర్షణీయమన్నారు. అదే విధంగా మిర్యాలగూడ సబ్‌జైల్ సూపరింటెండెంట్ నాగరాజు మాట్లాడుతూ జైళ్లశాఖ ఆధ్వర్యంలో విక్రయించే వస్తువులలో నాణ్యత ఉంటుందన్నారు. మల్టీ నేషన్ కంపెనీలకు దీటుగా మైనేషన్ పేరుతో వస్తువుల విక్రయాలను జరుపుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో దుకాణ యజమాని శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రామకృష్ణకు నియామకపత్రాన్ని అందజేస్తున్న సినీ నటుడు సుమన్

ఐకో కిక్ బాక్సింగ్ జిల్లా అధ్యక్షుడిగా రామకృష్ణనాయక్

మిర్యాలగూడ అర్బన్ : ఐకో కిక్ బాక్సింగ్ జిల్లా అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన సుమన్ షోటోఖాన్ కరాటే జాతీయ జనరల్ సెక్రటరీ బాణావత్ రామకృష్ణనాయక్ నియమితులయ్యారు. శనివారం స్థానికంగా జరిగిన సమావేశంలో రామకృష్ణనాయక్ మాట్లాడుతూ ఈ నెల 5న హైదరాబాద్‌లో కిక్ బాక్సింగ్ జిల్లాల వారిగా జరిగిన అధ్యక్షుల ఎంపికలో నల్లగొండ జిల్లా అధ్యక్షుడిగా తాను ఎంపికైనట్లు తెలిపారు. సినీనటుడు, ఐకో కిక్ బాక్సింగ్ సౌత్ ఇండియా చైర్మన్ సుమన్ చేతులమీదుగా నియామకపత్రాన్ని పొందడం ఆనందంగా ఉందన్నారు.

యాచకులకు దుప్పట్లు పంపిణీ

మిర్యాలగూడ అర్బన్ : పట్టణంలోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయం వద్ద యాచకులకు శనివారం ఫెయిత్ బంజారా ఆశ్రమం ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమం నిర్వాహకుడు హన్మానాయక్ మాట్లాడుతూ పట్టణానికి చెందిన సంపత్‌కుమార్, విద్యా దంపతులు వారి పెండ్లిరోజు సందర్భంగా ఆశ్రమ చిన్నారులకు అన్నదానం చేసి యాచకులకు దుప్పట్లు పంపిణీ చేశారన్నారు.

నేడు అద్దంకి నాగేశ్వరరావు వర్ధంతి సభ

మిర్యాలగూడ రూరల్ : పట్టణంలోని ముత్తిరెడ్డికుంటకు చెందిన దివంగత మాజీ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు అద్దంకి నాగేశ్వరరావు ద్వితీయ వర్ధంతి సభ ఈ నెల 7న స్థానిక ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించనున్నట్లు ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఎండీ.అస్లాం శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఉదయం 10గంటలకు జరిగే వర్ధంతి సభకు మీడియా సోదరులు అధిక సంఖ్యలో సకాలంలో హాజరుకావాలని పేర్కొన్నారు.

కొండ్రపోల్‌లో పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్..

దామరచర్ల: మండలంలోని కొండ్రపోల్ పాఠశాలలో శనివారం విద్యార్థులు ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు రకాల శాఖాహార పోషక విలువలు కల్గిన వంటకాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భీమ్లానాయక్, ఉపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, అశోక్‌కుమార్, సైదిరెడ్డి, విజయ, నాగమణి, శ్రీవాణి, కవిత, మంజుల, ఝాన్సీ, సుకన్య, నాగరాజు, జలరాం, అంజయ్య పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేస్తేనే మండలాభివృద్ధి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ జానయ్య

• ఎంపీపీ జానయ్య

మిర్యాలగూడ రూరల్ : అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తేనే మండలాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసే అవకాశం ఉంటుందని ఎంపీపీ జానయ్య అన్నారు. శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు తమ శాఖలు చేపట్టిన పనులను, ఇతర అంశాలను సభ దృష్టికి తీసుకొచ్చారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఈజీఎస్ ద్వారా చేపట్టిన సీసీ నిర్మాణ పనుల బిల్లులు రాలేదని, విద్యుత్ ఇతర సమస్యలను ఎంపీపీకి తెలియజేశారు. అదేవిధంగా చివరి భూములకు పూర్తిస్థాయిలో నీరు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. సభలో చర్చించిన అంశాలపై ఎంపీపీ స్పందిస్తూ సభకు హాజరైన ప్రజాప్రతినిధులు చెప్పిన పెండింగ్ బిల్లులు, సాగునీటి కొనసాగింపు విషయాలను తీర్మానం చేసి నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. సభకు ఐబీ, ఆర్టీసీ, ఇతర శాఖల అధికారులు రాలేదని వీరికి గైర్హాజరయ్యారన్నారు. సమావేశంలో ఎంపీడీఓ వెంకట్‌రెడ్డి, వైస్ ఎంపీపీ నూకల సరళ, ఏఓ జయప్రద, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మౌనిక, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులున్నారు.

పేదల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి

• టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు అమరేందర్‌రెడ్డి

మిర్యాలగూడ, నమస్తే తెలంగాణ : నిరుపేదల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ అహర్నిషలు కృషి చేస్తున్నారని టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు అలుగుబెల్లి అమరేందర్‌రెడ్డి అన్నారు. పట్టణానికి చెందిన జయమ్మకు రూ.30వేలు, ఇందిరకు రూ.30వేలు సీఎం సహాయనిధి చెక్కులను శనివారం ఆయన పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుపేదల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు నామిరెడ్డి యాదగిరిరెడ్డి, టీఆర్‌ఎస్ నాయకులు పయిడిమర్రి నర్సింహారావు, గుడిసె దుర్గప్రసాద్, చిల్లా వెంకటేశ్వర్లు, గంధం సైదులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న అమరేందర్‌రెడ్డి

సమాచారహక్కు చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి



కమిటీ సభ్యులకు నియామకపత్రాలను అందజేస్తున్న రుషికేశ్వర్‌రాజు

• సమాచార హక్కు చట్టం రాష్ట్ర అధ్యక్షుడు రుషికేశ్వర్‌రాజు

మిర్యాలగూడ టౌన్ : సమాచార హక్కు చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సమాచార హక్కు చట్టం రాష్ట్ర అధ్యక్షుడు రుషికేశ్వర్‌రాజు అన్నారు. శనివారం పట్టణంలోని ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌజ్‌లో జరిగిన సాధారణ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమాచారహక్కు చట్టంపై ప్రత్యేక చట్టాలు తీసుకురావలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ చట్టం అమలు కోసం ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం పట్టణ నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయకులు శివాజీ, బీసం ప్రభుదాస్, జాన్సీ సుబేర్, సుంకు శ్రీనివాస్, రామయ్య, షకీర్, అబ్దుల్ రవి తదితరులు పాల్గొన్నారు.



వైద్య ఆరోగ్యశాఖ మంత్రి లక్ష్మారెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న టీఆర్‌ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి షోయబ్

ఏరియా దవాఖానను 150 పడకల స్థాయికి అప్‌గ్రేడ్ చేయాలి

• మంత్రి లక్ష్మారెడ్డికి టీఆర్‌ఎస్వీ నాయకుల వినతి

మిర్యాలగూడ, నమస్తే తెలంగాణ : మిర్యాలగూడ ఏరియా దవాఖానని 100 పడకల నుంచి 150 పడకల స్థాయి దవాఖానకు అప్‌గ్రేడ్ చేయాలని కోరుతూ మిర్యాలగూడకు చెందిన టీఆర్‌ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ.షోయబ్ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి లక్ష్మారెడ్డికి వినతిపత్రం అందజేశారు. మిర్యాలగూడ ఏరియా దవాఖానకి ప్రతిరోజు 500 మందికి పైగా అవుట్ పేషంట్లు వైద్య సేవల కోసం వస్తారని 150 మందికి పైగా ఇన్‌పేషంట్లుగా చేరుతుంటారని తెలిపారు. ఆసుపత్రిని అప్‌గ్రేడ్ చేయడం వలన పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని వినతిపత్రంలో కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో టీఆర్‌ఎస్వీ నాయకులు వడిత్యా శివనాయక్, రాంబాబు, బుక్యా రమేష్, మహేష్‌గౌడ్, అశోక్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ మహిళా గురుకులాలు ఏర్పాటు చేయాలని మంత్రి జోగు రామన్నకు వినతి



బీసీ సంక్షేమ శాఖ మంత్రి జోగు రామన్నకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న జిడయ్యయాదవ్

దామరచర్ల : బీసీ మహిళా రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి జోగు రామన్నను బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిడయ్య యాదవ్ శనివారం హైదరాబాద్‌లో కలిసి విన్నవించారు. సావిత్రీబాయి పూలే పేరిట రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గానికి ఒకటి చొప్పున 119 బీసీ మహిళా రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయాలని కోరారు.

శాస్త్ర, సాంకేతిక రంగాల్లో నైపుణ్యం సాధించాలి : ఇందిర

మిర్యాలగూడ అర్బన్ : విద్యార్థులు చదువుతోపాటు శాస్త్ర, సాంకేతిక రంగాల్లో నైపుణ్యత సాధించి భవిష్యత్‌లో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని బ్రిలియంట్ గ్రూప్ డైరెక్టర్ ఆకళ్ల ఇందిర అన్నారు. పట్టణంలోని బ్రిలియంట్ పాఠశాలలో శనివారం నిర్వహించిన సైన్స్‌ఫేర్‌లో విద్యార్థులు తయారుచేసిన ప్రయోగాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఎంతో నైపుణ్యంతో ప్రయోగాలు చేశారన్నారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఫిలిప్స్‌కుమార్, వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ప్రయోగాలను పరిశీలిస్తున్న బ్రిలియంట్ గ్రూప్ డైరెక్టర్ ఇందిర

గ్రహ గమనాలు

గొల్లపెల్లి సంతోష్ కుమార్ శర్మ

మేషం : ఆర్థికంగా బాగుంటుంది. రావలసిన బకాయిలు వసూలవుతాయి. వివాదాల్లో కానీ, కోర్టు కేసుల్లో కానీ విజయం సాధిస్తారు. ఉద్యోగంలో అభివృద్ధి సాధిస్తారు. అలాగే స్నేహితుల నుంచి అనుకోని సాయం అందుతుంది. లోన్ కోసం లేదా ఆర్థిక సాయం కోసం ఎదురుచూస్తున్న వారికి ఈ రోజు అనుకూల ఫలితం ఉంటుంది. ఆరోగ్య సమస్యలు తగ్గుముఖం పడతాయి.

వృషభం : మీరు ఇష్టపడిన వారికి మీ ప్రేమను వ్యక్తం చేయటానికి, స్నేహితులతో ఉన్న వివాదాలను తొలగించుకోవటానికి అనుకూల దినం. అలాగే మిత్రుల నుంచి సహాయం ఆశిస్తున్నవారికి వారు అనుకున్న సాయం అందుతుంది. మీ పిల్లలకు సంబంధించి ఉన్నత విద్యావకాశాలు మెరుగవుతాయి.

మిథునం : ఈ రోజు పని మీద ఎక్కువగా ధ్యాస ఉండదు. ఇంట్లో విశ్రాంతి తీసుకోవాలి, కుటుంబ సభ్యులతో గడపాలి అనే ఆలోచన అధికంగా ఉంటుంది. విద్యా సంబంధ వ్యవహారాలకు, భూ, గృహ సంబంధ వ్యవహారాలకు అనుకూల దినం. భూమి లేదా వాహనం కొనుగోలు చేయదలచిన వారు ఈ రోజు తీసుకోవచ్చు.

కర్కాటకం : ఈ రోజు వ్యాపార వ్యవహారాలకు, ముఖ్యమైన ఒప్పందాలకు అనుకూలంగా ఉంటుంది. ప్రయాణం చేసే అవకాసం ఉంది. అలాగే విదేశం నుంచి ఒక ముఖ్యమైన సమాచారం అందుకుంటారు. కొత్త పరిచయాలు, స్నేహాలు ఏర్పడతాయి. మీ భావోద్వేగాలను అదుపులో పెట్టుకోవడం మంచిది. ఉద్యోగంలో మార్పుకానీ, ట్రాన్స్ఫర్ కానీ ఉంటుంది.

సింహం : ఈ రోజు ఆర్థికంగా సామాన్యంగా ఉంటుంది. పనులు అనుకున్న విధంగా కాకపోయే సరికి కొంత నిరాశకు లోనవుతారు. ఇతరులతో వ్యవహరించేప్పుడు కొంత జాగ్రత్త అవసరం. లేనిచో అవమానాల పాలవుతారు. ఇంటికి సంబంధించి ఏదైనా వస్తువు కొనడం కానీ, బాగు చేయించడం కానీ చేస్తారు.

కన్య : ఈ రోజు మీకు అనుకూలంగా ఉంటుంది. మానసికంగా ఉత్సాహంగా గడుపుతారు. మంచి ఆహారం తీసుకోవడం కానీ, నూతన వస్త్రాలు కొనుగోలు చేయడం కానీ చేస్తారు. కొన్ని విషయాల్లో అత్యుత్సాహానికి పోకుండా ఉండటం మం చిది. మీ జీవిత భాగస్వామి నుంచి అనుకోని సహాయం లభిస్తుంది.

తుల : కొంత బద్ధకంగా ఉంటుంది. చిన్న పనికి అయినా ఇ తరులపై ఆధారపడటం కానీ, ఇతరుల సాయం తీసుకోవటం కానీ చేస్తారు. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం. ఉద్యోగంలో అనుకోని సమస్య కారణంగా ఆందోళనకు గురవుతారు. అలాగే మిత్రులతో అభిప్రాయ భేదాలు ఏర్పడే అవకాశముంటుంది.

వృశ్చికం : ఈ రోజు ఆర్థిక లావాదేవీలకు, పెట్టుబడులకు అనుకూలంగా ఉంటుంది. గతంలో పెట్టిన పెట్టుబడులకు మంచి లా భాలు గడిస్తారు. మీ సంతానం కారణంగా ఆనందం పొందుతారు. స్నేహితులతో ఎక్కువ సమయం గడుపుతారు అలాగే కొత్త స్నేహాలు, పరిచయాలు ఏర్పడతాయి.

ధనుస్సు : ఈ రోజు మీరు చాలా కాలం నుంచి ఎదురుచూస్తున్న పనులు ఒక కొలిక్కి వస్తాయి. ఉద్యోగంలో అనుకూల మార్పు ఉంటుంది. మీ పనికి గుర్తింపు లభిస్తుంది. మీ పై అధికారులనుంచి అనుకోని బహుమతి అందుకుంటారు. మానసికంగా ఉత్సాహంగా ఉంటారు. మీ సంతానం కారణంగా మీరు ఆనందం పొందుతారు.

మకరం : ఈ రోజు మీరు రోజువారీ కార్యక్రమాల నుంచి విశ్రాంతిని కోరుకుంటారు. ఒకే రకమైన జీవన విధానంలో కొంత మార్పు సాధించాలన్న ఆలోచన కలిగి ఉంటారు. అనుకోని ప్రయాణం కానీ, కొత్త వ్యక్తులను కలుసుకోవడం కానీ జరుగుతుంది. మానసికంగా ఏదో తెలియని అలజడిని, వెలితిని కలిగి ఉంటారు.

కుంభం : ఈ రోజు మానసికంగా కొంత అశాంతితో ఉంటారు. అనుకోని అవమానం కానీ, భయం కానీ ఎదురవుతుంది. ముఖ్యమైన నిర్ణయాలు తీసుకోవటానికి అనువైన రోజు కాదు. కుటుంబ సభ్యుల అనారోగ్యం కూడా మీ ఆందోళనకు కారణం అవొచ్చు. ఖర్చుల విషయంలో జాగ్రత్త అవసరం.

మీనం : ఈ రోజు చేపట్టిన పనులు విజయవంతంగా పూర్తి చేయగలుగుతారు. మీ కుటుంబ సభ్యులతో కలిసి విందు వినోదాల్లో పాల్గొంటారు. వివాదాల్లో, పోటీల్లో విజయం సాధిస్తారు. కుటుం బ సభ్యులతో సంబంధ, బాంధవ్యాలు మెరుగవుతాయి. ఆరోగ్యం బాగుపడుతుంది.

సలహాలు సూచనల కోసం.. onlinejyotish.comని చూడండి

దొంగ అరెస్టు

- సెల్‌ఫోన్ సిగ్నల్ ఆధారంగా పట్టుకున్న పోలీసులు
- ఆభరణాలు రికవరీ

మేళ్లచెర్వు : సెల్‌ఫోన్ సిగ్నల్ ఆధారంగా చోరీకి పాల్పడ్డ వ్యక్తిని పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. ఎస్ఐ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన నానిబాల వెంకటేశ్వర్లు ఇంట్లో ఈ నెల 4న గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడి అతని భార్య భవానికి చెందిన సుమారు 3 తులాల బంగారు ఆభరణాలతో పాటు సెల్‌ఫోన్‌ను ఎత్తుకెళ్లారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. దొంగిలించిన సెల్‌ఫోన్‌ను మరొకరికి అమ్మగా సిగ్నల్ ఆధారంగా పోలీసులు ట్రేస్ చేశారు. హుజూర్‌నగర్ మండలం వేపలసింగారానికి చెందిన నందిగామ వంశీ చోరీకి పాల్పడ్డట్లు గుర్తించి శనివారం నిందితుడిని అరెస్టు చేశారు. అతడి వద్ద నుంచి బంగారు ఆభరణాలను రికవరీ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

SUPER HIT... విజయవంతమైన 3వ వారం



శాంతి 70 MM A/C నారాయణగూడ 11.15, 2.15, 6.00, 9.00 PM
అర్జున్ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30
లక్ష్మీకళ - మూసాపేట్ 11.15, 2.45, 6.15, 9.45
జిపిఆర్-కూకట్‌పల్లి 11.00, 1.50, 4.50, 7.40 PM
సినీ స్క్వేర్ - ఉప్పల్ 1.50, 4.50, 7.45 PM
M CUBE - అత్తాపూర్ 1.50, 7.50
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 2.00, 9.00
రాధిక - కాప్రా 1.50, 7.40
ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.30, 1.10, 8.10, 10.45 PM
సినీప్లానెట్ - కొంపల్లి 1.40, 4.40,7.40, 10.15
తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.15, 2.15, 6.15, 9.15
బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 2.20, 8.00
బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 1.40, 7.30
ఐనాక్స్ - బంజారాహిల్స్ 11.30, 7.40
ఐనాక్స్ MP MALL - కాచిగూడ 1.30
పివిఆర్ - బంజారాహిల్స్ 1.50
పివిఆర్ - పంజాగుట్ట 1.40,10.30
పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్ 12.00, 8.10
పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 11.20, 8.10, 10.50 PM
సినీపోలిస్-కూకట్‌పల్లి 10.30, 4.20
సినీపోలిస్-మల్కాజ్‌గిరి 10.30, 4.20
మంత్రామాల్ -అత్తాపూర్ 4.00, 10.40
విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 4.30, 10.15
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 2.00,4.30
సినీటౌన్ - మియాపూర్ 6.00, 6.00PM
షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 2.15, 9.15
టివోళి - సికింద్రాబాద్ 1.50, 4.45, 10.20
శ్రీదేవి మాల్ - హన్మకొండ 2.10, 7.40
ఉషాప్రసాద్ - నిజామాబాద్ 1.50, 7.40
రాజధాని కాంప్లెక్స్ -దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15
రాఘవేంద్ర కాంప్లెక్స్ -మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15
స్వప్న కాంప్లెక్స్ -కాటేదాన్ 2.15 PM, 6.00PM
జ్యోతి - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15
సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15
నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00
SVC మహాలక్ష్మి - కొత్తపేట 11.00, 2.00, 6.00, 9.00
మరియు మీ అభిమాన థియేటర్లలో... GLOBAL CINEMAS LLP

నేడే చూడండి



దేవి 70ఎంఎం- ఎ/సి, ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్
Enjoy 4k Digital projection & Dolby atmos sound System 11.00, 2.15, 6.00, 9.15PM
మహాలక్ష్మి కాంప్లెక్స్- కొత్తపేట 11,15AM
స్వప్న 35 ఎంఎం ఎ/సి- ఆబిడ్స్ 11,30 AM
శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి- ఉప్పల్ 11.15 AM
రాఘవేంద్ర కాంప్లెక్స్- మల్కాజ్‌గిరి 11.15AM
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30 AM
సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.50 AM
విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 5.30 PM
పరమేశ్వర్ 70 ఎంఎం ఎ/సి- షాద్‌నగర్
తిరుమల 70 ఎంఎం ఎ/సి- నిర్మల్
వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి- మంచిర్యాల
నర్తకి 70 ఎంఎం ఎ/సి- ఖమ్మం
కృష్ణకళ 70 ఎంఎం ఎ/సి- జనగాం
శ్రీ కృష్ణ టాకీస్ 70 ఎంఎం ఎ/సి- సత్తుపల్లి
శివశక్తి టాకీస్ 70 ఎంఎం ఎ/సి- తాండూర్
SRI VENKATESHWARA FILMS RELEASE

నేడే చూడండి



తెలుగు వర్షన్‌లో
సంధ్య 70ఎంఎం- ఎ/సి ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 11.00, 2.00, 6.00, 9.00PM
సాయిపూజ 70 ఎంఎం - సూరారం 11.00, 2.00, 6.00, 9.00
సినీప్లానెట్ - కొంపల్లి 10.40, 4.40
సినీ స్క్వేర్ - ఉప్పల్ 4.50 PM
శ్రీదేవి మాల్ - హన్మకొండ 4.25
సాయికృష్ణ - కరీంనగర్
లలిత - నిజామాబాద్
నర్తకి - ఖమ్మం
వెంకటేశ్వర - నల్గొండ
సినీమ్యాక్స్ - జహీరాబాద్
శాంతి - పాల్వంచ
పూర్ణ - కొత్తగూడెం
తిరుమల - సూర్యాపేట
గోపాలకృష్ణ - భద్రాచలం
భవాని - కొత్తకోట
రంగ - వనపర్తి
నటరాజ్ - సిరిసిల్ల
కృష్ణప్రియ - కోదాడ
హిందీ వర్షన్‌లో
సంతోష్ 70 ఎంఎం - అబిడ్స్ 11.30, 2.30, 6.00, 9.15
మెట్రో 70 ఎంఎం - బహదుర్‌పుర 11.30, 2.30, 6.00, 9.00
యాకుత్‌మహల్ డీలక్స్ - యాకుత్‌పుర 12.00, 3.00, 6.30, 9.30
పివిఆర్ -పంజాగుట్ట 4.15
పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.40
ఐనాక్స్ MP MALL – కాచిగూడ 4.55
M CUBE - అత్తాపూర్ 10.45,10.15
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 4.15
మంత్రామాల్ -అత్తాపూర్ 2.25
సినీటౌన్ – మియాపూర్ 2.15
టివోళి - సికింద్రాబాద్ 11.00
E4 ENTERTAINMENT THROUGH KFC ENTERTAINMENTS

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews





మత్తుకు యువత చిత్తు

- సరదాగా మొదలై.. వ్యసనంగా మారి..
- 30 ఏళ్లలోపువారే అధికం
- కొరవడిన పర్యవేక్షణ

మామ సిగరేట్ ఉందా.. చాలా సేపయింది.. మనస్సు బాగా లేదురా.. ఒక దమ్ము కొడితే సెట్ అవుతుంది.. ఇలాంటి మాటలు ప్రతీ ఒక్కరూ ఏదో ఒక సందర్భంలో వింటుంటారు. ముఖ్యంగా నేటి యువతలో పది మందిలో నలుగురు మాట్లాడే మాటలు ఇలాగే ఉంటున్నాయి. నలుగురు కలిస్తే దమ్ము కొడుతూ మాట్లాడుకుందాం పదా.. అనే మాటలు ఇప్పటి యువతకు చాలా రుచిగా ఉంటాయి. సినమాలో హీరో లాగా సిగరేట్ తాగాలి. మందు కొట్టాలి. మనసు హాయిగా ఉంటుంది. ఇలాంటి మాటల సపోర్ట్‌తో ముందు సరదాగా ప్రారంభమై.. ఆ తరువాత మానుకోలేని స్థితి (వ్యసనంగా)గా మారుతుంది. శక్తివంతమైన యువత మత్తు పదార్థాలకు బానిసై బతుకులను అంధకారం చేసుకుంటున్నారు. వయసుతో సంబంధం లేకుండా పాఠశాల స్థాయి నుంచే గుట్కా, సిగరేట్, మద్యం వీటికి ఆకర్శితులు కావడమే కాకుండా అలవాటు పడుతున్నారు. మార్కెట్లో వందల కొద్ది బ్రాండ్లు, రకరకాల ఫ్లేవర్లు నిత్యం అందుబాటులో ఉంటున్నాయి. వీటివల్ల బంగారు భవిష్యత్, ఆరోగ్యం రోజురోజుకూ క్షీణిస్తోంది.

– నేరేడుచర్ల

ప్రకృతిలో పండే పంట పొగాకు నుంచి బీడీ, సిగరేట్, తంబాకు, గుట్కాల రూపంలో తయారు చేసి తీసుకుంటున్నారు. పొగాకులో సుమారు 4000 రకాల రసాయనాలు ఉన్నాయి. మొదట సిగరెట్ తాగే వారికి, దానిని పీల్చే వ్యక్తికి, సిగరేట్ ముక్కలను ముట్టుకోనే వారికి ఈ విధంగా ముగ్గురిపై దాని ప్రభావం పడుతుంది. గుట్కా, సిగరేట్ ముందు ఉత్ప్రేరకంగా పనిచేసిన ఆ తరువాత ఖచ్చితంగా అలవాటుగా మారుతాయి. పొగాకు ఉండే 'ని



కోటిన్' శరీరంపై చాలా ప్రభావం చూపుతుంది. పొగాకులో ఉండే అనేక రకాల రసాయన కారకాలు క్యాన్సర్ కారకాలుగా మారుతున్నాయి. గుట్కా, సిగరేట్ వల్ల అన్నవాహిక, దవడ, శ్వాసకోశ క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. ఇది మానాలన్నా సులువుగా మానుకోలేరు. దీనికోసం ఎలక్ట్రానిక్ సిగరేట్ అందుబాటులో ఉంది. డాక్టర్ల పర్యవేక్షణలో దీనిని వాడాలి.

సకల రోగాలకు మూలం ఆల్కహాల్

సర్వరోగాలకు కేరాఫ్ అడ్రస్‌గా ఆల్కహాల్ నిలుస్తుంది. సరదాగా ఒక్క బీరు, ఒక్క పెగ్గుతో మొదలువుంది. దీని ప్రభావం శరీరంలో ఎన్ని అవయవాలు ఉన్నాయో... అన్ని అవయావాలపై పడుతుంది. మద్యంలో 'ఇథైల్ ఆల్కహాల్' ఉంటుంది. మద్యం సేవించడం వల్ల అల్సర్‌తో పాటు క్లోమగ్రంథి (ప్యాంక్రియాటిక్), క్యాన్సర్, డయాబెటిస్ వస్తుంది. డయాబెటెడ్ కార్డియోమోపతి (హార్ట్ ట్రాన్స్ ప్లాంటేషన్) చేయాల్సి ఉంటుంది. ఫోర్సకాస్ సైకోసిస్ (మతిమరుపు) వస్తుంది. ప్యారసైట్ డైల్యూషన్ (రసాయనాల మార్పు వల్ల భార్యపై లైంగిక పరమైన అనుమానాలు కలుగుతాయి). రమ్ ఫిట్స్(మద్యం తాగటం వల్ల వస్తాయి). విత్‌డ్రల్ సింఢ్రోమ్ (మద్యాన్ని ఒక్కసారిగా మానేయడం వల్లే ఫిట్స్), ఫెరబెల్లమ్ (చిన్న మెదడు దెబ్బతింటుంది). సెన్సారీ అటాకోసియా (సరిగ్గా నడవలేకపోవడం), ప్రీమర్స్ (శరరంలో వణుకు వస్తుంది.) బెరిబెరి (పాదాలలో వణుకు వస్తుంది). ఇలా సర్వ రోగాలు వారి శరీరతత్వాన్ని బట్టి సంక్రమిస్తాయి. పెను ప్రభావాన్ని చూపుతాయి.



మొదటి దశలోనే నిర్మూలించాలి



గుట్కా, తంబాకు, సిగరేట్, మద్యం ఇవి అన్నింటినీ సరదాగా మొదుల పెడుతారు. ఆ తరువాత వాటిని మానాలన్నా మానలేని పరిస్థితి ఏర్పడుతుంది. శరీరంపై విపరీమైన ప్రభావం చూపుతాయి. మద్యం వల్ల శరీరంలో ఎన్ని భాగాలు ఉన్నాయో వాటన్నింటిపై ప్రభావం పడుతుంది. ముందుగా ప్రాణాంతకమైన వ్యాధి క్యాన్సర్‌కు దారితీస్తాయి. శరీరంలో ఒక్కో పార్టు పాడైపోతున్నా చివరి వరకు బయటపడదు. తమ పిల్లలను తల్లిదండ్రులు నిరంతరం పర్యవేక్షిస్తూ, వీటికి దూరంగా ఉండేలా చొరవ చూపాలి.

– కొణతం సీతారాంరెడ్డి, శ్రీవాణి ఇంగ్లిష్ మీడియం పాఠశాల డైరెక్టర్, నేరేడుచర్ల, సూర్యాపేట జిల్లా

అసాంఘిక ప్రేరణ కలుగుతుంది...



మద్యం సేవించడం వల్ల ఎక్కడా లేని శక్తి వచ్చినట్లు అనిపిస్తుంది. ఆసాంఘిక ప్రేరణ కలుగుతుంది. దీనివల్ల ఒకరిని చంపడమా, లేదా చావడమా అనేంత ధైర్యం వస్తుంది. మద్యం వల్ల ఎక్కువశాతం హత్యలు, లైంగిక దాడులు జరుగుతాయి. మొండివైఖరి పెరగుతుంది. కావున వీటికి దూరంగా వుండడం ఎంతో మంచిది. పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలి. తప్పు చేసినట్లు అనిపిస్తే వెంటనే మందలించి సరైన మార్గంలో నడిచే విధంగా వారికి సూచించాలి.

–నరేష్, ఎస్ఐ, నేరేడుచర్ల, సూర్యాపేట జిల్లా

మా మంచి మాస్టారు

- అనాథ, పేద విద్యార్థులకు అపన్నహస్తం
- స్వతహాగా ప్రారంభించిన మై బుక్ ఛాలెంజ్
- అందరికీ సహాయం.. ఎందరికో ఆదర్శం..

మనకంటూ అందరూ ఉన్నారు.. వారికెవరూ లేరు.. వారు బాధపడకూడదనే సానుభూతి.. పేద, అనాథ విద్యార్థుల జీవితాల్లో మార్పు తేవాలనే ఆశయం.. అలాంటివారికి సాయం చేస్తూ.. స్నేహితులతో చేయిస్తూ ఉన్నతమైన లక్ష్యంతో ముందుకు సాగుతున్నాడో ప్రభుత్వ ఉపాధ్యాయుడు. విద్యార్థుల పాలిట ఆశాజ్యోతిగా, మార్గదర్శిగా నిలుస్తున్నాడు సూర్యాపేట జిల్లా నాగారం మండల పరిధిలోని ఈటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హిందీ ఉపాధ్యాయుడు పసుపులేటి రాఘవేంద్రస్వామి (రఘు).

– నాగారం



మై బుక్స్ బకెట్ ఛాలెంజ్‌తో విద్యార్థులకు బకెట్‌లో పుస్తకాలు సామాగ్రి పంపిణీ చేస్తున్న రఘు (ఫైల్)

సూర్యాపేట జిల్లా నాగారం మండలం ఈటూరు జడ్పీ హైస్కూల్‌లో పసుపులేటి రాఘవేంద్రస్వామి హిందీ సీనియర్ పండిట్‌గా పనిచేస్తున్నారు. ఆయన స్వగ్రామం తిరుమలగిరి మండల కేంద్రం. 2012 నుంచి ఈటూరు హైస్కూల్‌లోనే ఉపాధ్యాయుడిగా కొనసాగుతున్నారు. ఈ ఉపాధ్యాయుడు అందరిలాగే తరగతి గదిలో పాఠాల బోధిస్తున్నాడు. వాటితో పాటు మానవత్వ విలువలను, సేవాగుణాలను కూడా విద్యార్థులకు నూరిపోస్తున్నాడు. ప్రతి పిల్లవాడు సామాజిక సేవాతత్వం కలిగి ఉండాలని, సమాజంలో ఆదర్శప్రాయంగా నిలవాలని వారిని తీర్చిదిద్దుతున్నాడు. ఇలా మానవతా దృక్పథంతో అనాథ, నిరుపేద విద్యార్థులకు సేవ చేస్తూ తోటి ఉపాధ్యాయులకు స్ఫూర్తిగా నిలిచాడు. అలాగే ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కొరకు ఎన్నో కార్యక్రమాలు చేస్తూ ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ఫలితాలు వచ్చేలా కృషి చేస్తున్నాడు. పేద విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్ది వారి జీవితాల్లో నూతన ఉత్తేజాన్ని నింపుతున్నాడు. ఉపాధ్యాయుడు రఘు తన సామాజిక కార్యక్రమాలతో నాగారం మండలంలో తల్లి తండ్రి లేని పేద విద్యార్థిని విద్యార్థులకు బాసటగా నిలుస్తున్నాడు.

మై బుక్స్ బకెట్ ఛాలెంజ్..

'మై బుక్స్ బకెట్ ఛాలెంజ్' అంటే మనం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు ఒక బకెట్‌లో నోటుబుక్స్ తదితర సామగ్రిని ఉంచి విద్యార్థికి అందజేసి ఆ ఫొటోను మన ఫేస్ బుక్, ట్విట్టర్, వాట్సప్‌కు పంపించి మన స్నేహితులను కూడా ఇలానే ఇవ్వమని చెప్పడం. ఈ కార్యక్రమాన్ని రఘు మాస్టారు స్వతహాగా ప్రారంభించి పేద విద్యార్థుల కోసం వినియోగించారు. ఒకరి నుంచి ఒకరు అందరూ తమ తమ స్నేహితులకు మేసేజ్ రూపంలో పంపిస్తుంటే కొంత మందికి అయినా ఉపయోగం కలుగుతుందని ఆయన నమ్మకం. ఈ కార్యక్రమానికి రఘు మిత్రులు ఎన్ఆర్ఐలైన శ్రీపాద ఉపేందర్, డాక్టర్ మాధవీ శ్రవణ్, తమీమ్, నివేదిత, కవిత, గౌసియా, నిహారిక, దస్తగిరి, బడేమియాలు సహకరించారు.


నేనున్నానని..

- ఈటూరు పాఠశాలలో చదువుతున్న 20 మంది అనాథ పిల్లలకు గత ఏడాది దీపావళికి ఆయన మిత్రుడు రాపాక మహేష్ ద్వారా నూతన వస్త్రాలను కొనుగోలు చేసి అందజేశారు.
- నాగారం మండలం కొత్తపల్లి, పర్సాయపల్లి, వర్ధమానుకోట, ఈటూరు, గుండెపురి, తుమ్మల పెన్‌పహాడ్, గట్టికల్, సిరికొండ, మోతె పాఠశాలల్లోని 500 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, ఇతర సామగ్రిని ప్రవాస భారతీయులు ముత్యాల స్వప్న, దస్తగిరి బడేమియాల ద్వారా విద్యార్థులకు అందజేశారు.
- నాగారం మండలంలో 20మంది అనాథ విద్యార్థులకు తన మిత్రుడు బుద్ద ప్రవీణ్ హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ ద్వారా స్కూల్ బ్యాగ్‌లు, నోటుబుక్స్, పెన్నులు, పెన్సిళ్లను అందించాడు.
- తండ్రికి అనారోగ్యంగా ఉండి కుటుంబ పోషణ కష్టంగా మారిన పాఠశాల పూర్వ విద్యార్థి మంజులకురఘు తన మిత్రుడు దయా యాదవ్ ద్వారా నాలుగు జతల బట్టలు, కళాశాల బ్యాగ్, నోటు బుక్స్, ఇంటి నిర్మాణానికి ఆర్థికసాయం అందజేయడంతో పాటు ఆమెకు ఉన్నత విద్యాభ్యాసం నిమిత్తం స్టాస్ ఫౌండేషన్ ద్వారా దత్తత తీసుకునేలా కృషి చొరవ చూపారు.
- మాచిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఈటూరు పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ప్రతిభ గల విద్యార్థిని హరిచందన సిరి చిన్నతనంలోని తండ్రిని కోల్పోయి ఆర్థిక ఇబ్బందులు పడుతుండడంతో తన మిత్రుల ద్వారా సైకిల్, నాలుగు జతల బట్టలు, పుస్తకాలు, బ్యాగ్‌తో పాటు ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే ఆమెను ఉన్నత చదువులు చదివించేందుకు ప్రవాస భారతీయుడు రాపాక మహేష్ దత్తత తీసుకునేలా చొరవ చూపాడు.

యాసంగి మురిసింది..

సాగునీళ్ల రాజసం.. రైతు సంబురం.. సకల వృత్తుల కోలాహలం.. నారుమళ్ల పచ్చదనం.. బురద పొలాల్లో చిరుదరహాసం తెలంగాణ సర్కారు చేపట్టిన మిషన్ కాకతీయ పథకంతో సాగు సాగింది. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చెరువు పూడికతీత కార్యక్రమంలో సకల వృత్తిదారుల జీవనాధారానికి దృశ్య కావ్యమిది. శనివారం నల్లగొండ మండలం కంచనపల్లి చెరువు వద్ద యాసంగి పంట వేస్తూ నారుమళ్లలో కానవచ్చిన దృశ్యాలు కనువిందు చేశాయి.

– ఆర్.ఆకాశ్, స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నల్లగొండ



విశ్వాసమే విజయమై..

- నాడు ఉపాధి కోసం వలస... నేడు పలువురికి యూతనిస్తూ..
- రైతుల సహకారంతో సొంతంగా ఎరువుల దుకాణం స్థాపన
- నమ్మకమే పెట్టుబడిగా వ్యాపారంలో రాణిస్తున్న హరిబాబు

'ఒక ధ్యేయంతో కృషి చేస్తే నేడు కాకపోయినా రేపైనా విజయం తప్పదు'. స్వామి వివేకానంద చెప్పిన ఈ మాటల్నే నమ్ముకున్న ఆ యువకుడు నేడు వ్యాపారంలో రాణిస్తున్నాడు. బాల్యంలోనే తండ్రి మరణించినా.. చదువు కొనసాగించేందుకు పేదరికం వెక్కిరించినా.. వెనుకడుగు వేయలేదు. అనుకోకుండా వచ్చిన ఒకే ఒక్క అవకాశాన్ని అందిపుచ్చుకున్నాడు. అదే రంగంపై విశ్వాసంతో నేడు రైతుల నమ్మకమే పెట్టుబడిగా ఎరువుల దుకాణాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్నాడు. నాడు ఉపాధి కోసం వెళ్లిన ఆ యువకుడే నేడు మరో ఎనిమిదిమందికి అవకాశం కల్పించి చేయూతనిస్తున్నాడు. మిర్యాలగూడ పట్టణంలో విశ్వాస్ ఫర్టిలైజర్స్ దుకాణం యజమాని గంగవరపు హరిబాబు గురించి ఈ వారం 'విజేత' ప్రత్యేకం..

– మిర్యాలగూడ రూరల్

విజేత winner



రైతులతో మాట్లాడుతున్న ఫర్టిలైజర్ దుకాణ యజమాని హరిబాబు

గంగవరపు హరిబాబుది నల్లగొండ జిల్లా అనుముల మండలం చింతగూడెం గ్రామం. ఆయన తల్లిదండ్రులు గంగవరపు వెంకటేశ్వర్లు, విజయలు. హరిబాబుకు బాల్యంలోనే తండ్రి మరణం.. చదువుకు ఆర్థిక ఇబ్బందుల అవరోధం.. ఓ వైపు కుటుంబ భారాన్ని మోయాల్సి రావడంతో ఇంటర్మీడియట్ దశకు చేరుకున్న ఆయన చదువుకు మధ్యలోనే స్వస్తి పలికాడు. ప్రైవేట్ ఉద్యోగంలో చేరేందుకు విద్యార్హత సరిపోని పరిస్థితి. ఈ తరుణంలో తన స్నేహితులు, బంధువుల ద్వారా విశ్వాస్ ఫర్టిలైజర్స్ కంపెనీలో సేల్స్ వర్కర్‌గా ఉపాధి పొందేందుకు సుమారు 16ఏళ్ల ప్రాయంలో హైదరాబాద్‌కు వలస వెళ్లాడు. ఆయనే నేడు ఫర్టిలైజర్ షాపును ఏర్పాటు చేసి 8మంది యువకులకు ఉపాధి కల్పిస్తున్నాడు. పెద్ద చదువులు పూర్తి చేయకున్నా...



ఫర్టిలైజర్ దుకాణంలో రశీదు ఇస్తున్న హరిబాబు

కుటుంబాన్ని పోషించేందుకు నిరంతరం శ్రమించి ఆర్థికంగా స్థిరపడిన యువకుడు నేడు పలువురికి ఆదర్శంగా నిలిచాడు.

వర్కర్ నుంచి యజమానిగా..

కుటుంబానికి ఆసరాగా నిలించేందుకు విశ్వాస్ ఫర్టిలైజర్ కంపెనీలో రూ.3వేల వేతనంతో సేల్స్ ఎగ్జిక్యూటివ్‌గా చేరాడు. 2001 నుంచి 2006 వరకు ఇదే కంపెనీలో పని చేస్తూ సేల్స్ పెంచడంలో విజయవంతమయ్యాడు. కాగా సదరు ఫర్టిలైజర్ కంపెనీ మిర్యాలగూడ పట్టణంలో బ్రాంచిని ప్రారంభించి హరిబాబును బ్రాంచ్ హెడ్‌గా నియమించింది. ఈ క్రమంలో కంపెనీ అనివార్య కారణాలతో ఫర్టిలైజర్ దుకాణం మూసివేసింది. సేల్స్ వర్కర్‌గా పనిచేసిన అనుభవం, రైతులతో ఎరువుల అమ్మకాల ద్వారా వచ్చిన సామర్థ్యంతో స్థానిక మున్సిపల్ కాంప్లెక్స్‌లో రైతుల సహకారంతో విశ్వామిత్ర ఆగ్రో కెమికల్స్ పేరుతో సొంతంగా ఫర్టిలైజర్ షాపును ఏర్పాటు చేయడం విశేషం. చదువును మధ్యలోనే నిలిపిన హరిబాబు అగ్రికల్చర్ డిప్లొమాను ఇటీవల పూర్తి చేశారు. ఏ వ్యాపారం రంగమైనా వృద్ధిలోకి రావాలంటే ఆత్మవిశ్వాసంతో కూడిన 100శాతం కష్టం అవసరం. ఈ సూత్రం అందరికీ తెలిసినా ఆచరించడంలో విఫలమై నిరాశకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో హరిబాబు అన్నీ తానై వ్యాపారంలో రాణిస్తూ ఇతరులకు జీవితం అందించడం అభినందనీయం.

నాడు ఉపాధి కోసం వలస..

ఆదరణ కరువు.. ఆర్థిక ఇబ్బందుల నుంచి బయటపడేందుకు చదువుకునే వయసులోనే హరిబాబు ఉపాధి కోసం వలస వెళ్లాడు. రూ. 3000జీతానికి పనిచేసిన హరిబాబు తాను ఏర్పాటు చేసుకున్న ఫర్టిలైజర్ దుకాణంలో నేడు సుమారు 8మంది యువకులకు ఉపాధి కల్పించడం గమనార్హం. వర్కర్లకు ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా వేతనాలను ఇస్తుండటం గమనార్హం.

- దూరమవుతున్న అనుబంధాలు
- తోబుట్టువులైనా పండగ పూటే పలుకరింపులు
- మిగతా రోజుల్లో కన్నెత్తి చూడని వైనం
- ఒంటరిగా ఉండేందుకే మొగ్గు చూపుతున్న కుటుంబాలు



అగాధం..

ఆధునిక సమాజంలో ఉరుకులు పరుగుల జీవితంలో బంధాలు, బంధుత్వాలు దెబ్బ తింటున్నాయి. తోడబుట్టిన వాళ్ల మధ్య ఆప్యాయతలు, అనురాగాలు కనుమరుగవుతున్నాయి. ఒకప్పుడు ఉమ్మడిగా ఉంటూ కష్టసుఖాల్లో పాలు పంచుకున్నవారు నేడు ఒంటరిగా ఉండేందుకే మొగ్గు చూపుతున్నారు. దీంతో తోడబుట్టిన వాళ్లు సైతం పండుగలు, ఇతర శుభకార్యాల సమయాల్లోనే కలుసుకునే పరిస్థితి ఏర్పడింది. మిగతా సమయాల్లో కన్నెత్తి కూడా చూడని దుస్థితి. పక్కింటి వాళ్లతో ఉన్నంత సన్నిహితంగా కూడా తోబుట్టువులతో ఉండటం లేదంటే కుటుంబ సంబంధాలు ఎంత బలహీనపడుతున్నాయో అర్థం చేసుకోవచ్చు.

– మునుగోడు

ఉద్యోగాలు, వ్యాపారాల నిమిత్తం సుదూర ప్రాంతాల్లో ఉన్న కుటుంబ సభ్యులను, బంధువులను పండుగలే కలుపుతున్నాయి. దసరా, దీపావళి, ఇతర ప్రధాన పండుగలు, వేడుకలు మినహా సాధారణ రోజుల్లో తోబుట్టువులు ఒకరినొకరు పలకరించుకోవడం కరువైంది. అందుబాటులో ఉన్నవారు సైతం పని ఒత్తిడి అంటూ సొంతవారికి దూరంగా ఉంటున్నారు. చిన్నాన్న, పెద్దనాన్న, పిన్ని, పెద్దమ్మ అంటూ ఒకరినొకరు ఆప్యాయంగా పిలుచుకునే ఉమ్మడి కుటుంబాల ఊసే కనిపించని పరిస్థితి ఏర్పడింది. ఇదంతా కాలక్రమేణా మారిన జీవన విధానం. అయితే రక్తం పంచుకు పుట్టిన వాళ్లు ఏ సంబంధం లేని వాళ్లలా ఏడాదిలో ఒకటి రెండుసార్లు ముఖ్యమైన పండుగల్లో మాత్రమే కలుస్తున్నారు.

కుటుంబ సభ్యులకు దూరంగా జీవనం

పెళ్లి కానంత వరకు చదువుల కోసమని కన్నవాళ్లకు, తోబుట్టువులకు దూరంగా ఉంటున్నవారు వివాహ బంధం ముడిపడగానే ఉద్యోగం, ప్రైవసీ ఇతర కారణాలతో దూరమవుతున్నారు. పండుగల సమయంలో కలిసినా ఆప్యాయతగా పలకరింపులు మరిచి సహజ బంధాలకు కృత్రిమ హంగులు సృష్టిస్తున్నారు. కుటుంబంలోని వ్యక్తులంతా ఆరోగ్యంగా, సౌఖ్యంగా ఉంటేనే పండుగలను ఉత్సాహంగా జరుపుకోవాల్సిన పరిస్థితుల్లో సైతం విభజన కుటుంబాలు తన సొంత వారికి వచ్చిన కష్టాలపై స్పందించకుండా ఎవరికి వారే వేడుకలు జరుపుకుంటూ కుటుంబ వ్యవస్థకు అర్థం లేకుండా చేస్తున్నారు.

ఆత్మీయ స్పర్శకు దూరంగా...

తమ చిన్నారులు చిటికెన వేలు పట్టుకుని బుడిబుడి అడుగులు వేసిన ఆత్మీయ స్పర్శ తల్లిదండ్రులు ఎప్పటికీ మర్చిపోలేనివి. పెరిగి పెద్ద అవుతున్న వేళ చిన్నారులు చేసే అల్లర్లు చిలిపి చేష్టలు తల్లిదండ్రులకు మధుర ఘట్టాలు. ప్రస్తుతం పండుగ రోజు తన కొడుకు, కూతురు విదేశాల్లో ఉన్న కారణంగా ఆత్మీయ స్పర్శకు, సంతోషాలకు దూరంగా ఉంటున్నామని దంపతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో సంపాదన కోసం విదేశాలకు వెళ్లిన వాళ్లు కొన్నేళ్లు ఉండి కన్నవాళ్లు, సొంత వాళ్ల కోసం స్వదేశానికి తిరిగి రావాల్సిన అవసరముందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

విదేశాల్లో బిడ్డలు.. ఇంటర్‌నెట్ ముందు తల్లిదండ్రులు

వ్యక్తులుగా కుటుంబ వ్యవస్థను బలోపేతం చేసింది నాటి సమాజం. పరస్పర సహకారంతో సాగిన నాటి సమాజ ప్రయాణం బంధాలను ధృడపరిచింది. కానీ, నేటి తరం సంపాదనే లక్ష్యంగా పల్లెల నుంచి ప్రారంభమైన ప్రయాణాన్ని ఉద్యోగాల పేరుతో ఖండాంతరాలను దాటించింది. ఇతర దేశాల్లో ఉంటున్నవారు ఈ దేశ పుట్టింటి పండుగలను, బంధాలను విస్మరించి ఆన్‌లైన్‌లో తల్లిదండ్రులను, అన్నదమ్ములను, అక్కాచెల్లెళ్లను పలకరిస్తుంటడం గమనార్హం. సంప్రదాయ పండుగల రోజున విదేశాల్లో ఉంటున్న కొడుకులు, కూతుళ్లు తమ తల్లిదండ్రులను ఇంటర్‌నెట్ ద్వారానే పలకరిస్తున్నారు. కంప్యూటర్ జ్ఞానం అంతగా లేని తల్లిదండ్రుల కోసం కంప్యూటర్‌కు వెబ్ కెమెరా ఏర్పాటు చేసి ఆన్‌లైన్‌లోనే మాట్లాడుతున్నారు.



(Dwaraka) https://t.me/telugudailynews




మత్తుకు యువత చిత్తు

- సరదాగా మొదలై.. వ్యసనంగా మారి..
- 30 ఏళ్లలోపువారే అధికం
- కొరవడిన పర్యవేక్షణ

మామ సిగరేట్ ఉందా.. చాలా సేపయింది.. మనస్సు బాగా లేదురా.. ఒక దమ్ము కొడితే సెట్ అవుతుంది.. ఇలాంటి మాటలు ప్రతీ ఒక్కరూ ఏదో ఒక సందర్భంలో వింటుంటారు. ముఖ్యంగా నేటి యువతలో పది మందిలో నలుగురు మాట్లాడే మాటలు ఇలాగే ఉంటున్నాయి. నలుగురు కలిస్తే దమ్ము కొడుతూ మాట్లాడుకుందాం పదా.. అనే మాటలు ఇప్పటి యువతకు చాలా రుచిగా ఉంటాయి. సినమాలో హీరో లాగా సిగిరేట్ తాగాలి. మందు కొట్టాలి. మనసు హాయిగా ఉంటుంది. ఇలాంటి మాటల సపోర్ట్‌తో ముందు సరదాగా ప్రారంభమై.. ఆ తరువాత మానుకోలేని స్థితి (వ్యసనంగా)గా మారుతుంది. శక్తివంతమైన యువత మత్తు పదార్థాలకు బానిసై బతుకులను అంధకారం చేసుకుంటున్నారు. వయసుతో సంబంధం లేకుండా పాఠశాల స్థాయి నుంచే గుట్కా, సిగరేట్, మద్యం వీటికి ఆకర్శితులు కావడమే కాకుండా అలవాటు పడుతున్నారు. మార్కెట్లో వందల కొద్ది బ్రాండ్లు, రకరకాల ప్లేవర్లు నిత్యం అందుబాటులో ఉంటున్నాయి. వీటివల్ల బంగారు భవిష్యత్, ఆరోగ్యం రోజురోజుకూ క్షీణిస్తోంది.

– నేరేడుచర్ల

ప్రకృతిలో పండే పంట పొగాకు నుంచి బీడీ, సిగరేట్, తంబాకు, గుట్కాల రూపంలో తయారు చేసి తీసుకుంటున్నారు. పొగాకులో సుమారు 4000 రకాల రసాయనాలు ఉన్నాయి. మొదట సిగిరెట్ తాగే వారికి, దానిని పీల్చే వ్యక్తికి, సిగరేట్ ముక్కలను ముట్టుకోనే వారికి ఈ విధంగా ముగ్గురిపై దాని ప్రభావం పడుతుంది. గుట్కా, సిగరేట్ ముందు ఉత్ప్రేరకంగా పనిచేసిన ఆ తరువాత ఖచ్చితంగా అలవాటుగా మారుతాయి. పొగాకు ఉండే 'నికోటిన్' శరీరంపై చాలా ప్రభావం చూపుతుంది. పొగాకులో ఉండే అనేక రకాల రసాయన కారకాలు క్యాన్సర్ కారకాలుగా మారుతున్నాయి. గుట్కా, సిగరేట్ వల్ల అన్నవాహిక, దవడ, శ్వాసకోశ క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. ఇది మానాలన్నా సులువుగా మానుకోలేరు. దీనికోసం ఎలక్ట్రానిక్ సిగరేట్ అందుబాటులో ఉంది. డాక్టర్ల పర్యవేక్షణలో దీనిని వాడాలి.



సకల రోగాలకు మూలం ఆల్కహాల్

సర్వరోగాలకు కేరాఫ్ అడ్రస్‌గా ఆల్కహాల్ నిలుస్తుంది. సరదాగా ఒక్క బీరు, ఒక్క పెగ్గుతో మొదలువుంది. దీని ప్రభావం శరీరంలో ఎన్ని అవయవాలు ఉన్నాయో... అన్ని అవయావాలపై పడుతుంది. మద్యంలో 'ఇథైల్ ఆల్కహాల్' ఉంటుంది. మద్యం సేవించడం వల్ల అల్సర్‌తో పాటు క్లోమగ్రంథి (ప్యాంక్రియాటిక్), క్యాన్సర్, డయాబెటిస్ వస్తుంది. డయాబెటెడ్ కార్డియోమోపతి (హార్ట్ ట్రాన్స్ ప్లాంటేషన్) చేయాల్సి ఉంటుంది. ఫోర్సకాస్ సైకోసిస్ (మతిమరుపు) వస్తుంది. ప్యారసైట్ డైల్యూషన్ (రసాయనాల మార్పు వల్ల భార్యపై లైంగిక పరమైన అనుమానాలు కలుగుతాయి). రమ్ ఫిట్స్(మద్యం తాగటం వల్ల వస్తాయి). విత్‌డ్రల్ సిండ్రోమ్ (మద్యాన్ని ఒక్కసారిగా మానేయడం వల్లే ఫిట్స్), ఫెరబెల్లమ్ (చిన్న మెదడు దెబ్బతింటుంది). సెన్సారీ అటాకోసియా (సరిగ్గా నడవలేకపోవడం), ట్రీమర్స్ (శరరంలో వణుకు వస్తుంది.) బెరిబెరి (పాదాలలో వణుకు వస్తుంది). ఇలా సర్వ రోగాలు వారి శరీరతత్వాన్ని బట్టి సంక్రమిస్తాయి. పెను ప్రభావాన్ని చూపుతాయి.



మొదటి దశలోనే నిర్మూలించాలి



గుట్కా, తంబాకు, సిగిరేట్, మద్యం ఇవి అన్నింటినీ సరదాగా మొదుల పెడుతారు. ఆ తరువాత వాటిని మానాలన్నా మానలేని పరిస్థితి ఏర్పడుతుంది. శరీరంపై విపరీమైన ప్రభావం చూపుతాయి. మద్యం వల్ల శరీరంలో ఎన్ని భాగాలు ఉన్నాయో వాటన్నింటిపై ప్రభావం పడుతుంది. ముందుగా ప్రాణాంతకమైన వ్యాధి క్యాన్సర్‌కు దారితీస్తాయి. శరీరంలో ఒక్కో పార్టు పాడైపోతున్నా చివరి వరకు బయటపడదు. తమ పిల్లలను తల్లిదండ్రులు నిరంతరం పర్యవేక్షిస్తూ, వీటికి దూరంగా ఉండేలా చొరవ చూపాలి.

– కొణతం సీతారాంరెడ్డి, శ్రీవాణి ఇంగ్లిష్ మీడియం పాఠశాల డైరెక్టర్, నేరేడుచర్ల, సూర్యాపేట జిల్లా

అసాంఘిక ప్రేరణ కలుగుతుంది...



మద్యం సేవించడం వల్ల ఎక్కడా లేని శక్తి వచ్చినట్లు అనిపిస్తుంది. అసాంఘిక ప్రేరణ కలుగుతుంది. దీనివల్ల ఒకరిని చంపడమా, లేదా చావడమా అనేంత ధైర్యం వస్తుంది. మద్యం వల్ల ఎక్కువశాతం హత్యలు, లైంగిక దాడులు జరుగుతాయి. మొండివైఖరి పెరగుతుంది. కావున వీటికి దూరంగా వుండడం ఎంతో మంచిది. పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలి. తప్పు చేసినట్లు అనిపిస్తే వెంటనే మందలించి సరైన మార్గంలో నడిచే విధంగా వారికి సూచించాలి.

–నరేష్, ఎస్ఐ, నేరేడుచర్ల, సూర్యాపేట జిల్లా

మా మంచి మాస్టారు

- అనాథ, పేద విద్యార్థులకు అపన్నహస్తం
- స్వతహాగా ప్రారంభించిన మై బుక్ ఛాలెంజ్
- అందరికీ సహాయం.. ఎందరికో ఆదర్శం..

మనకంటూ అందరూ ఉన్నారు.. వారికెవరూ లేరు.. వారు బాధపడకూడదనే సానుభూతి.. పేద, అనాథ విద్యార్థుల జీవితాల్లో మార్పు తేవాలనే ఆశయం.. అలాంటివారికి సాయం చేస్తూ.. స్నేహితులతో చేయిస్తూ ఉన్నతమైన లక్ష్యంతో ముందుకు సాగుతున్నాడో ప్రభుత్వ ఉపాధ్యాయుడు. విద్యార్థుల పాలిట ఆశాజ్యోతిగా, మార్గదర్శిగా నిలుస్తున్నాడు సూర్యాపేట జిల్లా నాగారం మండల పరిధిలోని ఈటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హిందీ ఉపాధ్యాయుడు పసుపులేటి రాఘవేంద్రస్వామి (రఘు).

– నాగారం



మై బుక్స్ బకెట్ ఛాలెంజ్‌తో విద్యార్థులకు బకెట్‌లో పుస్తకాలు సామాగ్రి పంపిణీ చేస్తున్న రఘు (ఫైల్)

సూర్యాపేట జిల్లా నాగారం మండలం ఈటూరు జడ్పీ హైస్కూల్‌లో పసుపులేటి రాఘవేంద్రస్వామి హిందీ సీనియర్ పండిట్‌గా పనిచేస్తున్నారు. ఆయన స్వగ్రామం తిరుమలగిరి మండల కేంద్రం. 2012 నుంచి ఈటూరు హైస్కూల్‌లోనే ఉపాధ్యాయుడిగా కొనసాగుతున్నారు. ఈ ఉపాధ్యాయుడు అందరిలాగే తరగతి గదిలో పాఠాల బోధిస్తున్నాడు. వాటితో పాటు మానవత్వ విలువలను, సేవాగుణాలను కూడా విద్యార్థులకు నూరిపోస్తున్నాడు. ప్రతి పిల్లవాడు సామాజిక సేవాతత్వం కలిగి ఉండాలని, సమాజంలో ఆదర్శప్రాయంగా నిలవాలని వారిని తీర్చిదిద్దుతున్నాడు. ఇలా మానవతా దృక్పథంతో అనాథ, నిరుపేద విద్యార్థులకు సేవ చేస్తూ తోటి ఉపాధ్యాయులకు స్ఫూర్తిగా నిలిచాడు. అలాగే ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కొరకు ఎన్నో కార్యక్రమాలు చేస్తూ ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ఫలితాలు వచ్చేలా కృషి చేస్తున్నాడు. పేద విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్ది వారి జీవితాల్లో నూతన ఉత్తేజాన్ని నింపుతున్నాడు. ఉపాధ్యాయుడు రఘు తన సామాజిక కార్యక్రమాలతో నాగారం మండలంలో తల్లి తండ్రి లేని పేద విద్యార్థిని విద్యార్థులకు బాసటగా నిలుస్తున్నాడు.

మై బుక్స్ బకెట్ ఛాలెంజ్..

'మై బుక్స్ బకెట్ ఛాలెంజ్' అంటే మనం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు ఒక బకెట్‌లో నోటుబుక్స్ తదితర సామగ్రిని ఉంచి విద్యార్థికి అందజేసి ఆ ఫొటోను మన ఫేస్ బుక్, ట్విట్టర్, వాట్సప్‌కు పంపించి మన స్నేహితులను కూడా ఇలానే ఇవ్వమని చెప్పడం. ఈ కార్యక్రమాన్ని రఘు మాస్టారు స్వతహాగా ప్రారంభించి పేద విద్యార్థుల కోసం వినియోగించారు. ఒకరి నుంచి ఒకరు అందరూ తమ తమ స్నేహితులకు మేసేజ్ రూపంలో పంపిస్తుంటే కొంత మందికి అయినా ఉపయోగం కలుగుతుందని ఆయన నమ్మకం. ఈ కార్యక్రమానికి రఘు మిత్రులు ఎన్ఆర్ఐలైన శ్రీపాద ఉపేందర్, డాక్టర్ మాధవీ శ్రవణ్, తమీమ్, నివేదిత, కవిత, గౌసియా, నిహారిక, దస్తగిరి, బడేమియాలు సహకరించారు.


నేనున్నానని..

- ఈటూరు పాఠశాలలో చదువుతున్న 20 మందిఅనాథ పిల్లలకు గత ఏడాది దీపావళికి ఆయన మిత్రుడు రాపాక మహేష్ ద్వారా నూతన వస్త్రాలను కొనుగోలు చేసి అందజేశారు.
- నాగారం మండలం కొత్తపల్లి, పర్సాయపల్లి, వర్ధమానుకోట, ఈటూరు, గుండెపురి, తుమ్మల పెన్‌పహాడ్, గట్టికల్, సిరికొండ, మోతె పాఠశాలల్లోని 500 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, ఇతర సామగ్రిని ప్రవాస భారతీయులు ముత్యాల స్వప్న, దస్తగిరి బడేమియాల ద్వారా విద్యార్థులకు అందజేశారు.
- నాగారం మండలంలో 20మంది అనాథ విద్యార్థులకు తన మిత్రుడు బుద్ధ ప్రవీణ్ హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ ద్వారా స్కూల్ బ్యాగ్‌లు, నోటుబుక్స్, పెన్నులు, పెన్సిళ్లను అందించాడు.
- తండ్రికి అనారోగ్యంగా ఉండి కుటుంబ పోషణ కష్టంగా మారిన పాఠశాల పూర్వ విద్యార్థి మంజులకురఘు తన మిత్రుడు దయా యాదవ్ ద్వారా నాలుగు జతల బట్టలు, కళాశాల బ్యాగ్, నోటుబుక్స్, ఇంటి నిర్మాణానికి ఆర్థికసాయం అందజేయడంతో పాటు ఆమెకు ఉన్నత విద్యాభ్యాసం నిమిత్తం స్టాస్ ఫౌండేషన్ ద్వారా దత్తత తీసుకునేలా కృషి చొరవ చూపారు.
- మాచిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఈటూరు పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ప్రతిభ గల విద్యార్థిని హరిచందన సిరి చిన్నతనంలోని తండ్రిని కోల్పోయి ఆర్థిక ఇబ్బందులు పడుతుండడంతో తన మిత్రుల ద్వారా సైకిల్, నాలుగు జతల బట్టలు, పుస్తకాలు, బ్యాగ్‌తో పాటు ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే ఆమెను ఉన్నత చదువులు చదివించేందుకు ప్రవాస భారతీయుడు రాపాక మహేష్ దత్తత తీసుకునేలా చొరవ చూపాడు.

యాసంగి మురిసింది..

సాగునీళ్ల రాజసం.. రైతు సంబురం.. సకల వృత్తుల కోలాహలం.. నారుమళ్ల పచ్చదనం.. బురద పొలాల్లో చిరుదరహాసం తెలంగాణ సర్కారు చేపట్టిన మిషన్ కాకతీయ పథకంతో సాగు సాగింది. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చెరువు పూడికతీత కార్యక్రమంలో సకల వృత్తిదారుల జీవనాధారానికి దృశ్య కావ్యమిది. శనివారం నల్లగొండ మండలం కంచనపల్లి చెరువు వద్ద యాసంగి పంట వేస్తూ నారుమళ్లలో కానవచ్చిన దృశ్యాలు కనువిందు చేశాయి.

– ఆర్.ఆకాశ్, స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నల్లగొండ



విశ్వాసమే విజయమై..



రైతులతో మాట్లాడుతున్న ఫర్టిలైజర్ దుకాణ యజమాని హరిబాబు

విజేత
winner

- నాడు ఉపాధి కోసం వలస... నేడు పలువురికి యూతనిస్తూ..
- రైతుల సహకారంతో సొంతంగా ఎరువుల దుకాణం స్థాపన
- నమ్మకమే పెట్టుబడిగా వ్యాపారంలో రాణిస్తున్న హరిబాబు

'ఒక ధ్యేయంతో కృషి చేస్తే నేడు కాకపోయినా రేపైనా విజయం తప్పదు'. స్వామి వివేకానంద చెప్పిన ఈ మాటల్నే నమ్ముకున్న ఆ యువకుడు నేడు వ్యాపారంలో రాణిస్తున్నాడు. బాల్యంలోనే తండ్రి మరణించినా.. చదువు కొనసాగించేందుకు పేదరికం వెక్కిరించినా.. వెనుకడుగు వేయలేదు. అనుకోకుండా వచ్చిన ఒకే ఒక్క అవకాశాన్ని అందిపుచ్చుకున్నాడు. అదే రంగంపై విశ్వాసంతో నేడు రైతుల నమ్మకమే పెట్టుబడిగా ఎరువుల దుకాణాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్నాడు. నాడు ఉపాధి కోసం వెళ్లిన ఆ యువకుడే నేడు మరో ఎనిమిదిమందికి అవకాశం కల్పించి చేయూతనిస్తున్నాడు. మిర్యాలగూడ పట్టణంలో విశ్వాస్ ఫర్టిలైజర్స్ దుకాణం యజమాని గంగవరపు హరిబాబు గురించి ఈ వారం 'విజేత' ప్రత్యేకం..

– మిర్యాలగూడ రూరల్



ఫర్టిలైజర్ దుకాణంలో రశీదు ఇస్తున్న హరిబాబు

గంగవరపు హరిబాబుది నల్లగొండ జిల్లా అనుముల మండలం చింతగూడెం గ్రామం. ఆయన తల్లిదండ్రులు గంగవరపు వెంకటేశ్వర్లు, విజయలు. హరిబాబుకు బాల్యంలోనే తండ్రి మరణం.. చదువుకు ఆర్థిక ఇబ్బందుల అవరోధం.. ఓ వైపు కుటుంబ భారాన్ని మోయాల్సి రావడంతో ఇంటర్మీడియట్ దశకు చేరుకున్న ఆయన చదువుకు మధ్యలోనే స్వస్తి పలికాడు. ప్రైవేట్ ఉద్యోగంలో చేరేందుకు విద్యార్హత సరిపోని పరిస్థితి. ఈ తరుణంలో తన స్నేహితులు, బంధువుల ద్వారా విశ్వాస్ ఫర్టిలైజర్స్ కంపెనీలో సేల్స్ వర్కర్‌గా ఉపాధి పొందేందుకు సుమారు 16ఏళ్ల ప్రాయంలో హైదరాబాద్‌కు వలస వెళ్లాడు. ఆయనే నేడు ఫర్టిలైజర్ షాపును ఏర్పాటు చేసి 8మంది యువకులకు ఉపాధి కల్పిస్తున్నాడు. పెద్ద చదువులు పూర్తి చేయకున్నా... కుటుంబాన్ని పోషించేందుకు నిరంతరం శ్రమించి ఆర్థికంగా స్థిరపడిన యువకుడు నేడు పలువురికి ఆదర్శంగా నిలిచాడు.

వర్కర్ నుంచి యజమానిగా..

కుటుంబానికి ఆసరాగా నిలించేందుకు విశ్వాస్ ఫర్టిలైజర్ కంపెనీలో రూ.3వేల వేతనంతో సేల్స్ ఎగ్జిక్యూటివ్‌గా చేరాడు. 2001 నుంచి 2006 వరకు ఇదే కంపెనీలో పని చేస్తూ సేల్స్ పెంచడంలో విజయవంతమయ్యాడు. కాగా సదరు పర్టిలైజర్ కంపెనీ మిర్యాలగూడ పట్టణంలో బ్రాంచిని ప్రారంభించి హరిబాబును బ్రాంచ్ హెడ్‌గా నియమించింది. ఈ క్రమంలో కంపెనీ అనివార్య కారణాలతో ఫర్టిలైజర్ దుకాణం మూసివేసింది. సేల్స్ వర్కర్‌గా పనిచేసిన అనుభవం, రైతులతో ఎరువుల అమ్మకాల ద్వారా వచ్చిన సామర్థ్యంతో స్థానిక మున్సిపల్ కాంప్లెక్స్‌లో రైతుల సహకారంతో విశ్వామిత్ర ఆగ్రో కెమికల్స్ పేరుతో సొంతంగా పర్టిలైజర్ షాపును ఏర్పాటు చేయడం విశేషం. చదువును మధ్యలోనే నిలిపిన హరిబాబు అగ్రికల్చర్ డిప్లొమాను ఇటీవల పూర్తి చేశారు. ఏ వ్యాపారం రంగమైనా వృద్ధిలోకి రావాలంటే ఆత్మవిశ్వాసంతో కూడిన 100శాతం కష్టం అవసరం. ఈ సూత్రం అందరికీ తెలిసినా ఆచరించడంలో విఫలమై నిరాశకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో హరిబాబు అన్నీ తానై వ్యాపారంలో రాణిస్తూ ఇతరులకు జీవితం అందించడం అభినందనీయం.

నాడు ఉపాధి కోసం వలస..

ఆదరణ కరువు.. ఆర్థిక ఇబ్బందుల నుంచి బయటపడేందుకు చదువుకునే వయసులోనే హరిబాబు ఉపాధి కోసం వలస వెళ్లాడు. రూ. 3000జీతానికి పనిచేసిన హరిబాబు తాను ఏర్పాటు చేసుకున్న ఫర్టిలైజర్ దుకాణంలో నేడు సుమారు 8మంది యువకులకు ఉపాధి కల్పించడం గమనార్హం. వర్కర్లకు ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా వేతనాలను ఇస్తుండటం గమనార్హం.

- దూరమవుతున్న అనుబంధాలు
- తోబుట్టువులైనా పండగ పూటే పలుకరింపులు
- మిగతా రోజుల్లో కన్నెత్తి చూడని వైనం
- ఒంటరిగా ఉండేందుకే మొగ్గు చూపుతున్న కుటుంబాలు



అగాధం..

ఆధునిక సమాజంలో ఉరుకులు పరుగుల జీవితంలో బంధాలు, బంధుత్వాలు దెబ్బతింటున్నాయి. తోడబుట్టిన వాళ్ల మధ్య ఆప్యాయతలు, అనురాగాలు కనుమరుగవుతున్నాయి. ఒకప్పుడు ఉమ్మడిగా ఉంటూ కష్టసుఖాల్లో పాలు పంచుకున్నవారు నేడు ఒంటరిగా ఉండేందుకే మొగ్గు చూపుతున్నారు. దీంతో తోడబుట్టిన వాళ్లు సైతం పండుగలు, ఇతర శుభకార్యాల సమయాల్లోనే కలుసుకునే పరిస్థితి ఏర్పడింది. మిగతా సమయాల్లో కన్నెత్తి కూడా చూడని దుస్థితి. పక్కింటి వాళ్లతో ఉన్నంత సన్నిహితంగా కూడా తోబుట్టువులతో ఉండటం లేదంటే కుటుంబ సంబంధాలు ఎంత బలహీనపడుతున్నాయో అర్థం చేసుకోవచ్చు.

– మునుగోడు

ఉద్యోగాలు, వ్యాపారాల నిమిత్తం సుదూర ప్రాంతాల్లో ఉన్న కుటుంబ సభ్యులను, బంధువులను పండుగలే కలుపుతున్నాయి. దసరా, దీపావళి, ఇతర ప్రధాన పండుగలు, వేడుకలు మినహా సాధారణ రోజుల్లో తోబుట్టువులు ఒకరినొకరు పలకరించుకోవడం కరువైంది. అందుబాటులో ఉన్నవారు సైతం పని ఒత్తిడి అంటూ సొంతవారికి దూరంగా ఉంటున్నారు. చిన్నాన్న, పెద్దనాన్న, పిన్ని, పెద్దమ్మ అంటూ ఒకరినొకరు ఆప్యాయంగా పిలుచుకునే ఉమ్మడి కుటుంబాల ఊసే కనిపించని పరిస్థితి ఏర్పడింది. ఇదంతా కాలక్రమేణా మారిన జీవన విధానం. అయితే రక్తం పంచుకు పుట్టిన వాళ్లు ఏ సంబంధం లేని వాళ్లలా ఏడాదిలో ఒకటి రెండుసార్లు ముఖ్యమైన పండుగల్లో మాత్రమే కలుస్తున్నారు.

విదేశాల్లో బిడ్డలు.. ఇంటర్‌నెట్ ముందు తల్లిదండ్రులు

వ్యక్తులుగా కుటుంబ వ్యవస్థను బలోపేతం చేసింది నాటి సమాజం. పరస్పర సహకారంతో సాగిన నాటి సమాజ ప్రయాణం బంధాలను ధృడపరిచింది. కానీ, నేటి తరం సంపాదనే లక్ష్యంగా పల్లెల నుంచి ప్రారంభమైన ప్రయాణాన్ని ఉద్యోగాల పేరుతో ఖండాంతరాలను దాటించింది. ఇతర దేశాల్లో ఉంటున్నవారు ఈ దేశ పుట్టింటి పండుగలను, బంధాలను విస్మరించి ఆన్‌లైన్‌లో తల్లిదండ్రులను, అన్నదమ్ములను, అక్కాచెల్లెళ్లను పలకరిస్తుంటడం గమనార్హం. సంప్రదాయ పండుగల రోజున విదేశాల్లో ఉంటున్న కొడుకులు, కూతుళ్లు తమ తల్లిదండ్రులను ఇంటర్‌నెట్ ద్వారానే పలకరిస్తున్నారు. కంప్యూటర్ జ్ఞానం అంతగా లేని తల్లిదండ్రుల కోసం కంప్యూటర్‌కు వెబ్ కెమెరా ఏర్పాటు చేసి ఆన్‌లైన్‌లోనే మాట్లాడుతున్నారు.



కుటుంబ సభ్యులకు దూరంగా జీవనం

పెళ్లి కానంత వరకు చదువుల కోసమని కన్నవాళ్లకు, తోబుట్టువులకు దూరంగా ఉంటున్నవారు వివాహ బంధం ముడిపడగానే ఉద్యోగం, ప్రైవసీ ఇతర కారణాలతో దూరమవుతున్నారు. పండుగల సమయంలో కలిసినా ఆప్యాయతగా పలకరింపులు మరిచి సహజ బంధాలకు కృత్రిమ హంగులు సృష్టిస్తున్నారు. కుటుంబంలోని వ్యక్తులంతా ఆరోగ్యంగా, సౌఖ్యంగా ఉంటేనే పండుగలను ఉత్సాహంగా జరుపుకోవాల్సిన పరిస్థితుల్లో సైతం విభజన కుటుంబాలు తన సొంత వారికి వచ్చిన కష్టాలపై స్పందించకుండా ఎవరికి వారే వేడుకలు జరుపుకుంటూ కుటుంబ వ్యవస్థకు అర్థం లేకుండా చేస్తున్నారు.

ఆత్మీయ స్పర్శకు దూరంగా...

తమ చిన్నారులు చిటికెన వేలు పట్టుకుని బుడిబుడి అడుగులు వేసిన ఆత్మీయ స్పర్శ తల్లిదండ్రులు ఎప్పటికీ మర్చిపోలేనివి. పెరిగి పెద్ద అవుతున్న వేళ చిన్నారులు చేసే అల్లర్లు చిలిపి చేష్టలు తల్లిదండ్రులకు మధుర ఘట్టాలు. ప్రస్తుతం పండుగ రోజు తన కొడుకు, కూతురు విదేశాల్లో ఉన్న కారణంగా ఆత్మీయ స్పర్శకు, సంతోషాలకు దూరంగా ఉంటున్నామని దంపతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో సంపాదన కోసం విదేశాలకు వెళ్లిన వాళ్లు కొన్నేళ్లు ఉండి కన్నవాళ్లు, సొంత వాళ్ల కోసం స్వదేశానికి తిరిగి రావాల్సిన అవసరముందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

(Dwaraka) https://t.me/telugudailynews

49. ప్రపంచ మానవాభివృద్ధి సూచీలో చివరి స్థానంలో ఉన్న దేశం?
1) సియెర్రాలియోన్ 2) లిబియా
3) ఇథియోపియా 4) సూడాన్

50. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో ఎన్నో అంతర్జాతీయ సమావేశం నిర్వహించనున్నారు?
1) 40 2) 42 3) 43 4) 48

51. వరల్డ్ బుక్‌ఫెయిర్ జనవరి 6 నుంచి 14 వరకు ఏ నగరంలో జరుగుతున్నది?
1) హైదరాబాద్ 2) కోల్‌కతా 3) న్యూఢిల్లీ 4) పాట్నా

52. దేశంలో పౌష్టికాహార లోపాన్ని నియంత్రించేందుకు జాతీయ పౌష్టికాహార మిషన్ (ఎన్‌ఎన్‌ఎం)ను ఏర్పాటుచేయాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించి మూడేండ్లకు రూ. 9046.17 కోట్లు కేటాయించింది. అయితే ఎన్‌ఎన్‌ఎం ఏర్పాటు నిర్ణయాన్ని కేంద్రం ఎప్పుడు తీసుకుంది?
1) 2017, డిసెంబర్ 1 2) 2017, నవంబర్ 1
3) 2017, సెప్టెంబర్ 1 4) 2017, అక్టోబర్ 1

53. 2022లో 39వ జాతీయ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వనున్న రాష్ట్రం?
1) పశ్చిమబెంగాల్ 2) కేరళ 3) బీహార్ 4) మేఘాలయ

54. నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్స్ ముసాయిదాను విడుదల చేసిన రాష్ట్రం?
1) అరుణాచల్‌ప్రదేశ్ 2) అసోం
3) హిమాచల్‌ప్రదేశ్ 4) బీహార్

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

రామాయణాన్ని ఉర్దూలోకి అనువదించినవారు?

కరెంట్ అఫైర్స్ & జీకే

1. రాష్ట్ర ఆర్థిక సంఘం తొలి చైర్మన్?
1) నిరంజన్‌రెడ్డి 2) రాజేశంగౌడ్
3) ఎం చెన్నయ్య 4) శ్రీనివాస్

2. 84వ రంజీ ట్రోఫీ విజేత విదర్భ, రన్నరప్ ఢిల్లీ. అయితే ఢిల్లీ జట్టు ఎన్నిసార్లు రంజీ ట్రోఫీ విజేతగా నిలిచింది?
1) ఆరు 2) 7 3) 8 4) 9

3. కింది వాటిలో 1934-35 మధ్య ఏ టోర్నీ ప్రారంభమైంది?
1) సంతోష్ 2) రంజీ
3) విజయ్‌హజారే 4) దులీప్

4. సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో 2018, జనవరి 1 నుంచి వ్యాట్ అమలులోకి వచ్చింది. మన దేశంలోని హర్యానా రాష్ట్రంలో వ్యాట్ ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?
1) 2003 2) 2004 3) 2005 4) 2006

5. స్వచ్ఛ భారత్ మిషన్ బహిరంగ మల విసర్జన రహిత నగరంగా హైదరాబాద్‌ను ప్రకటించింది. గతంలో ఈ హోదా ఏయే నగరాలకు దక్కింది?
1) విశాఖపట్నం, ముంబై 2) ముంబై, చెన్నై
3) చెన్నై, కోల్‌కతా 4) ఢిల్లీ, కోల్‌కతా

6. ప్రముఖ గాయని రాధా విశ్వనాథన్ 2018, జనవరి 3న ఏ నగరంలో మృతిచెందారు?
1) బెంగళూరు 2) చెన్నై
3) హైదరాబాద్ 4) కోల్‌కతా

7. 35 ఏండ్ల తర్వాత సౌదీ అరేబియాలో ఏ సినిమా విడుదల కానున్నది?
1) రోబో 2.0 2) రోబో
3) పద్మావతీ 4) న్యూటన్



8. ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా ఎర్రోళ్ల శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ కమిషన్‌లో సభ్యులు కాని వారు?
1) బీ విద్యాసాగర్ 2) కే నీలాదేవి
3) రాంపాల్‌నాయక్ 4) పైడి నర్సింహ

9. భారత విదేశాంగ శాఖ కార్యదర్శిగా విజయ్ కేశవ్ గోఖలే ఎంపికయ్యారు. గతంలో ఆయన ఏ దేశంలో భారత రాయబారిగా పనిచేశారు?
1) హాంకాంగ్ 2) చైనా
3) జర్మనీ 4) జపాన్

10. భారత్, చైనాల మధ్య 'డోక్లామ్' వివాదం ఎన్ని రోజుల పాటు కొనసాగింది?
1) 55 2) 56 3) 57 4) 58

11. కింది వాటిలో 2018, ఫిబ్రవరి 14 నుంచి 19 వరకు ఏ సదస్సు జరుగనున్నది?
1) ఐటీ కాంగ్రెస్ 2) బయో ఏషియన్
3) ఖనిజ సంపద 4) పర్యావరణం

12. వ్యవసాయానికి 24 గంటల విద్యుత్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఏ రోజు నుంచి సరఫరా చేస్తున్నది?
1) 2018, జనవరి 1 2) 2018, జనవరి 2
3) 2018, జనవరి 3 4) 2018, జనవరి 4



13. కింది వాటిలో భీమా కోరెగావ్ అల్లర్లతో సంబంధం ఉన్న రాష్ట్రం?
1) మహారాష్ట్ర 2) ఉత్తరప్రదేశ్
3) మధ్యప్రదేశ్ 4) రాజస్థాన్

14. భరిపా బహుజన్ మహాసంఘ్ ర్యాలీ కారణంగా కింది వాటిలో ఏ రాష్ట్రంలో అల్లర్లు జరిగాయి?
1) మహారాష్ట్ర 2) కర్ణాటక
3) ఉత్తరప్రదేశ్ 4) తమిళనాడు

15. కింది వాటిలో దేశంలో అత్యంత వేగంగా (గంటకు 160 కి.మీ.) నడిచే రైలు ఏది?
1) గతిమాన్ ఎక్స్‌ప్రెస్ 2) తేజస్ ఎక్స్‌ప్రెస్
3) శతాబ్ది ఎక్స్‌ప్రెస్ 4) బంధన్ ఎక్స్‌ప్రెస్

16. కింది వాటిలో కోల్‌కతా- ఢాకా మధ్య నడిచే రైలు ఏది?
1) శతాబ్ది ఎక్స్‌ప్రెస్ 2) బంధన్ ఎక్స్‌ప్రెస్
3) మాతృభూమి 4) కర్మభూమి

17. పీఎస్‌ఎల్వీ సీ-40 రాకెట్ ద్వారా ఎన్ని ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపించనున్నారు?
1) 21 2) 31 3) 41 4) 28

18. 105వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ ఏ రాష్ట్రంలో నిర్వహించనున్నారు?
1) కర్ణాటక 2) తమిళనాడు
3) తెలంగాణ 4) మణిపూర్

19. అమెరికా బయట గూగుల్ ఎక్స్‌ప్రెస్ తొలి కేంద్రం ఎక్కడ ప్రారంభించనున్నారు?
1) హైదరాబాద్ 2) విశాఖపట్నం
3) బెంగళూరు 4) మైసూరు

20. సర్కారు దవాఖానలో జన్మించే ఆడపిల్లల సంరక్షణ కోసం 'అదృష్టలక్ష్మి' కార్యక్రమాన్ని ఏ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 1న ప్రారంభించింది?
1) తెలంగాణ 2) ఆంధ్రప్రదేశ్
3) కర్ణాటక 4) తమిళనాడు

21. బొగ్గు కుంభకోణం కేసులో తాత్కాలిక బెయిల్ పొందిన మధు కోడా ఏ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేశారు?
1) తమిళనాడు 2) ఉత్తరప్రదేశ్
3) జార్ఖండ్ 4) ఛత్తీస్‌గఢ్

22. కింది వారిలో రాష్ట్ర ఆర్థిక సంఘం కార్యదర్శి ?
1) సురేష్ చందా 2) అరవింద్‌కుమార్
3) ఒమర్ జలీల్ 4) దానకిశోర్

23. యునిసెఫ్ ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా జనవరి 1న ఎంత మంది శిశువులు జన్మించారు?
1) 3.86 లక్షలు 2) 2.86 లక్షలు
3) 2.70 లక్షలు 4) 2.45 లక్షలు

24. కింది వాటిలో ఏ సంస్థ రాయబారి అర్జయ్ అజావులా?
1) యునిసెఫ్ 2) యునెస్కో
3) యూఎన్‌డీపీ 4) డబ్ల్యూహెచ్‌వో

25. కింది ఏ సంస్థకు 1965లో నోబెల్ బహుమతి లభించింది?
1) యునిసెఫ్ 2) యునెస్కో
3) యూఎన్‌డీపీ 4) డబ్ల్యూహెచ్‌వో

26. ప్రపంచంలోనే అత్యంత రద్దీ గల ఎయిర్‌పోర్టు ?
1) జాన్ ఎఫ్ కెన్నడీ ఎయిర్‌పోర్టు
2) ఇందిరాగాంధీ ఎయిర్‌పోర్టు
3) రాజీవ్‌గాంధీ ఎయిర్‌పోర్టు
4) షార్జా ఎయిర్‌పోర్టు

27. క్రికెట్ మ్యాచ్‌ను ఒకేసారి 50 వేల మంది ప్రేక్షకులు వీక్షించే సామర్థ్యం ఉన్న స్టేడియం ఏది?
1) వడోదర 2) దుబాయ్
3) షార్జా 4) వాంఖడే

28. రాష్ట్ర ప్రభుత్వం ఏ జాతరను జాతీయ జాతరగా గుర్తించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది?
1) నాగోబా 2) మేడారం
3) గొల్లగట్టు 4) ఏడుపాయలు

29. చంద్రుడి ఉపరితలంపైకి ఏ దేశం రోవర్‌ను పంపనున్నది?
1) అమెరికా 2) జపాన్
3) జర్మనీ 4) చైనా

30. కేంద్ర ప్రెస్ అకాడమీ చైర్మన్?
1) ఆర్కే మాథుర్ 2) చంద్రకుమార్ మురళీప్రసాద్
3) విశ్వాస్‌కుమార్ 4) అరవింద్‌కుమార్

31. కింది వాటిలో ఏ రెండు దేశాలు 70 ఏండ్ల స్వాతంత్ర్య వేడుకలు జరుపుకోనున్నాయి?
1) దక్షిణకొరియా, ఉత్తరకొరియా
2) ఉత్తర వియత్నాం, దక్షిణ వియత్నాం
3) నమీబియా, అంగోలా
4) జపాన్, దక్షిణకొరియా


32. 2018లో 23వ వింటర్ ఒలింపిక్స్‌ను ప్యాంగ్‌చాంగ్ పట్టణంలో నిర్వహించనున్నారు. ఇందులో మొత్తం క్రీడాంశాలు ఎన్ని?
1) ఆరు 2) ఏడు 3) ఎనిమిది 4) తొమ్మిది

33. కింది వాటిలో కోకాపేటలో ఏ సామాజికవర్గానికి ప్రత్యేక భవన నిర్మాణం కోసం సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేశారు?
1) గొల్లకురుమ 2) గౌడ
3) బ్రాహ్మణ 4) పద్మశాలి

34. బేటీ బచావో బేటీ పడావో రాష్ట్ర ప్రచారకర్తగా ఎవరు నియమితులయ్యారు?
1) సమంత 2) రకుల్‌ప్రీత్‌సింగ్
3) సానియామీర్జా 4) మిథాలీరాజ్

35. నిజామాబాద్ జిల్లా జక్రాన్‌పల్లిలో ఏ సంస్థ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది?
1) రైల్వేజోన్ 2) సైనిక్ స్కూల్
3) ఎయిర్‌పోర్టు 4) సాంస్కృతిక పరిషత్

36. రామాయణాన్ని ఉర్దూలోకి అనువదించిన అన్వర్ జలాల్‌పూర్ ఏ రాష్ట్రానికి చెందినవారు?
1) మధ్యప్రదేశ్ 2) తమిళనాడు
3) ఉత్తరప్రదేశ్ 4) రాజస్థాన్



వేముల సైదులు
జీకే & కరెంట్ అఫైర్స్ నిపుణులు
ఆర్‌సీ రెడ్డి స్టడీ సర్కిల్
హైదరాబాద్



37. కింది వాటిలో సాహిత్యరంగంతో సంబంధం లేని బహుమతి?
1) వ్యాస్ సమ్మాన్ 2) కబీర్ సమ్మాన్
3) కాళిదాసు సమ్మాన్ 4) సుధాకర్ సమ్మాన్

38. కింది వారిలో 2017కు వైద్యరంగంలో నోబెల్ బహుమతి గ్రహీతలతో సంబంధం లేనివారు?
1) జఫ్రిన్ సి ఆల్
2) మైఖేల్ డబ్ల్యూ యంగ్
3) మైఖేల్ రోష్ బాస్ 4) మైఖేల్ బరోస్

39. 2018 ఏప్రిల్ 5 - మే 4 వరకు ఆస్ట్రేలియాలో 21వ కామన్‌వెల్త్ క్రీడలు జరుగనున్నాయి. ఈ టోర్నీలో మొత్తం క్రీడాంశాలు?
1) 19 2) 18 3) 20 4) 21

40. కింది వాటిలో ఏ రాష్ట్ర శాసనసభలో సభ్యుల సంఖ్య 60 కాదు?
1) అరుణాచల్‌ప్రదేశ్ 2) త్రిపుర
3) నాగాలాండ్ 4) గోవా

41. సమాచార హక్కు చట్టం రాష్ట్ర ప్రధాన కమిషనర్ డాక్టర్ రాజా సదారాం ఏ జిల్లాకు చెందినవారు?
1) మహబూబ్‌నగర్ 2) జనగామ
3) వరంగల్ 4) భువనగిరి

42. మిస్ వరల్డ్ కిరీటం ఎన్నేండ్ల తర్వాత 2017లో భారత్‌ను వరించింది?
1) 16 2) 17 3) 18 4) 19

43. మానేరు డ్యాం ప్రాజెక్టు ఏ జిల్లాలో ఉన్నది?
1) పెద్దపల్లి 2) కరీంనగర్
3) జగిత్యాల 4) సిరిసిల్ల

44. ప్రపంచంలో తొలిసారి గూడ్స్ సర్వీస్ ట్యాక్స్ (జీఎస్టీ)ని అమలు చేసిన దేశం?
1) జపాన్ 2) జర్మనీ
3) ఫ్రాన్స్ 4) అమెరికా

45. ఏ దేశ అంతరిక్ష పరిశోధన సంస్థ ఏర్పడి 60 ఏండ్లు పూర్తికావస్తున్నాయి?
1) అమెరికా 2) జపాన్
3) ఫ్రాన్స్ 4) యురోపియన్ యూనియన్

46. ట్రిపుల్ తలాక్ బిల్లుకు లోక్‌సభ ఏ తేదీన ఆమోదం తెలిపింది?
1) డిసెంబర్ 28 2) డిసెంబర్ 30
3) డిసెంబర్ 29 4) డిసెంబర్ 27

47. కింది వాటిలో జర్మన్‌తో సంబంధం లేని సంస్థ ?
1) వోక్స్ వ్యాగన్ 2) ఫోర్డ్
3) హీరో 4) టయోటా

48. కేంద్ర ప్రభుత్వంలో క్యాబినెట్ మంత్రుల సంఖ్య?
1) 76 2) 86 3) 73 4) 78

సమాధానాలు

1-2,	2-2,	3-2,	4-1,	5-1,	6-1,
7-2,	8-4,	9-4,	10-4,	11-3,	12-1,
13-1,	14-1,	15-1,	16-2,	17-2,	18-4,
19-2,	20-3,	21-3,	22-1,	23-1,	24-2,
25-3,	26-4,	27-2,	28-2,	29-4,	30-2,
31-1,	32-2,	33-1,	34-2,	35-3,	36-3,
37-4,	38-4,	39-2,	40-4,	41-3,	42-2,
43-2,	44-3,	45-1,	46-1,	47-4,	48-1,
49-1,	50-4.	51-3	52-1	53-4	54-2

(Dwaraka) https://t.me/telugudailynews

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
ఫైనాన్స్ కంపెనీలలో సీనియర్/జూనియర్ అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, సూపర్‌వైజర్స్, డేటా ఎంట్రీ, కలక్షన్ బాయ్స్ కావలెను. జీతం: 17,500/- to 24000/- రూం+భోజనం ఫ్రీ, Q:10th to Degree, బైక్ సౌకర్యం, M/F కావలెను. ఫోన్:7901537201, 7901537128.
NLG_10622

ఉద్యోగ అవకాశం
మీరు సరైన ఉద్యోగ అవకాశం కోసం ఎదురుచూస్తున్నారా? ఐతే Dr.Reddys Foundation వారి Grow సెంటర్‌లో చేరండి కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లీష్, కమ్యూనికేషన్ స్కిల్స్‌తో 100% జాబ్ ఆఫర్‌లతో వెళ్ళండి. సెల్:7032649925, 9177785983.
NLG_184471

శుభవార్త
ఆల్కహాల్/మద్యం & సిగరేట్, గుట్కా త్రాగే వారికి తెలియకుండా మాన్పించబడును. శ్రీ సాయి ఆయుర్వేద క్లినిక్ సంప్ర|| సెల్:9398301942.
NLG_184470

EDUCATION TRAINING
★కేంద్ర ప్రభుత్వ అనుబంధ సంస్థ HIHM ఆధ్వర్యంలో హోటల్ మేనేజ్‌మెంట్ కోర్స్ 2/3/6 నెలలలో నేర్చుకుంటూ ఉద్యోగం. 10th/ఇంటర్/డిగ్రీ(పాస్/ఫెయిల్). Ph: 8179389986.
NT-197203

KIDNEY STONES
★మూత్రపిండాల్లో రాళ్ళ సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం. 40 సం|| అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidney Stones, Opp: Rly. డిగ్రీ కాలేజ్, తార్నాక. Sec-bad. Ph: 9550336677, 9866007924.
NT-195341

DTCP APPROVED PLOTS
★ New Launching DTCP Approved Plots Near Yadagirigutta 150 Sq.yds 4,50,000/- Rs Only, this offer outrate customers only. For details & site visit Whatsaap -9032878926
NT-176892

PLOTS FOR SALE
★ "ప్రత్యేక ఆఫర్" క్రిస్టమస్, న్యూ ఇయర్, సంక్రాంతి సందర్భంగా కేవలం రూ|| 1 లక్షా 50 వేలకే యాదాద్రి టెంపుల్‌కు అతి చేరువులో ప్లాట్లు కలవు. ఆ ఆఫర్ నెల రోజులు మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్. 9390189907.
NT-195427

DISTRIBUTORS WANTED
★Distributors Wanted for Patanjali Products, Respond with Valid Drug License to chak.gadde@otify.in or Call : 9703601111/ 9294005679.
NT-51336

WANTED
★KCR Jana Chitfund Pvt. Limited, Hyderabad మా కొత్త బ్రాంచ్‌లు మెయింటెన్ చేయడానికి బ్రాంచ్ మేనేజర్లు, చిట్, రియల్ ఎస్టేట్ ఏజెంట్లు కావాలి. Ph: 9000919675.
NT-195426

GRAND OPENING
On 7-1-2018
DTCP APPROVED LAYOUT
@ YADADRI
భూమి పూజ ఆఫర్
Per Sqyd
3999/-
Yadadri-Wangapally Main Road
9948087333
9948087444

DOCUMENT WRITER COURSE
మా వద్ద భూమి దస్తావేజులు ఎలా తయారుచేయాలో నేర్పించబడును. మరియు దస్తావేజులు మా వద్ద "Computer" పైన తయారుచేయబడును. Add: BHARATH DOCUMENT WRITER's, Bhongir, Cell No.9912784072. Dist. Yadadri Bhongir, "LEARN AND EARN UNLIMITED INCOME" .
NLG_

ఉద్యోగావకాశాలు
తెలంగాణలో ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలో పనిచేయుటకు "మార్కెటింగ్ మేనేజర్స్"కావలెను. (జీతం+ఇన్సెంటివ్ 50,000-లక్ష రూ||లు) మహిళలు LIC ఏజెంట్స్, RMP డాక్టర్స్, రిటైర్డ్ ఉద్యోగులు, టీచర్స్ అందరూ ఆహ్వానితులే. సంప్ర||9705999218.
NLG_

DISTANCE EDUCATION
★Direct 10th, Inter, Degree (All), P.G (All), MBA, MCA, B.Ed, D.Ed, B.Tech ITI, LLB, Ph.D for Discontinue March Exams. Ph: 9160081597/ 7093266087.
NT-51583

WANTED
★To work in pan India e-Govt and private projects. Please join hands with us to fill your dreams in right, way. For future details Contact Naresh. Ph: 830-912-9133.
NT-195601

SERVICES
★తక్కువ పెట్టుబడితో ట్యూబ్‌లైట్ చౌక్ తయారుచేస్తూ అధిక ఆదాయం పొందండి. రా మెటీరియల్ మేమే ఇస్తాము, తయారీ సరుకు మేము కొంటాము. Ph: 8978517836/ 40021822
NT-189822

గమనిక

ప్రతి 4 లైన్లకు 150/- ప్రతి అదనపు లైన్‌కు 40/-
పేరుమార్పు, పోయినవి వాటికి 4లైన్లకు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం.
నల్లగొండ : 9182777629 | సూర్యాపేట : 9182777630 | సూర్యాపేట : 9182777631
కోదాడ : 9182777196 | మిర్యాలగూడ : 9182777059 | భువనగిరి : 9182777636
దేవరకొండ : 8096677635 | చౌటుప్పల్ : 9182777638 | హాలియా : 8096677635

పట్టణాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవ

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్
- 13వవార్డులో రూ.25లక్షల వ్యయంతో సీసీరోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన


శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ, నమస్తేతెలంగాణ : సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతో రాష్ట్రంలోని అన్ని పట్టణాలు అభివృద్ధిపథంలో దూపుకుపోతున్నాయని రవీంద్రకుమార్ అన్నారు. 'మన పట్టణం మనం బాగుచేసుకుందాం' కార్యక్రమంలో భాగంగా 13వ వార్డులో రూ.25 లక్షలతో నిర్మించ తలపెట్టిన సీసీరోడ్డు, డ్రైనేజీ పనులకు శనివారం ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం పట్టణాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు. దేవరకొండలో మౌలిక వసతుల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు విడుదల చేస్తున్నదని చెప్పారు. పట్టణాభివృద్ధికి అధికారులతో కలిసి ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తునున్నట్లు తెలిపారు. అనంతరం వార్డు పరిధిలోని కాలనీల్లో పర్యటించి స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రూ.50 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు ప్రభుత్వానికి వెంటనే నివేదిక పంపుతామని ఆయన హామీ ఇచ్చారు. రోడ్ల మధ్యలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలను వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. వారం లోగా పందులను పట్టణానికి దూరంగా తరలించాలని నగరపంచాయతీ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ మేకల శ్రీనివాస్‌యాదవ్, జడ్పీటీసీ ఆలంపల్లి నర్సింహ, నగరపంచాయతీ చైర్మన్ కేతావత్ మంజ్యానాయక్, వైస్ చైర్మన్ నల్లగాసు జాన్‌యాదవ్, వైస్ ఎంపీపీ దూదిపాల వేణుధర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ముత్యాల సర్వయ్య, నగరపంచాయతీ కమిషనర్ పూర్ణచందర్, కౌన్సిలర్లు వడ్త్య దేవేందర్, పొట్ట సుగుణయ్య, పొన్నెబోయిన సైదులు, చీదెళ్ళ గోపి, ఏఈలు బిక్కు నాయక్, రాజు, టీఆర్‌ఎస్వీ నాయకులు వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, మల్లారెడ్డి, మల్లేష్, తదితరులున్నారు.

ఆడపిల్లల సంరక్షణ అందరి బాధ్యత

- స్త్రీ, శిశుసంక్షేమ ఆర్గనైజర్ మాలె శరణ్యారెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న మాలె శరణ్యారెడ్డి

నాగార్జునసాగర్ : ఆడపిల్ల సంరక్షణ అందరి బాధ్యతని స్త్రీ, శిశుసంక్షేమ ఆర్గనైజర్ మాలె శరణ్యారెడ్డి అన్నారు. హిల్ కాలనీలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం సీడీపీఓ గంధం పద్మావతి అధ్యక్షతన నిర్వహించిన మండల స్థాయి 'మా ఇంటిలక్ష్మి' కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు. ఆడశిశువుల మరణాలను తగ్గించేందుకు అంగన్‌వాడీ కార్యకర్తలు మరింత కృషి చేయాలన్నారు. అనంతరం పీడీ పుష్పలత మాట్లాడుతూ ఆడపిల్లను రక్షించుకుందాం, కాపాడుకుందాం, చదివించుకుందాం అనే నినాదంతో కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ మా ఇంటి లక్ష్మి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని చెప్పారు. అంగన్‌వాడీలు గర్భిణులు, శిశువుల ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించడంతో మరణాల రేటు తగ్గిందని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వనజాత, డాక్టర్లు రవికుమార్, హరికృష్ణ, నాట్కో ట్రస్టు ప్రతినిధి జనార్దన్, ఆర్‌ఐ లక్ష్మీకాంత్, టీఆర్‌ఎస్ పెద్దవూర మండలాధ్యక్షుడు కర్న బ్రహ్మానందరెడ్డి, రమేష్‌జీ, మాలె వల్లపురెడ్డి, శేఖారాచారి, విజయ్, చాంద్‌పాషా, అంగన్‌వాడి, ఆశ కార్యకర్తలు మరియు మండలస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఎస్టీ అయినందున ఇంత అవమానమా.?

- సీఎం కేసీఆర్, కేటీఆర్‌కు ఫిర్యాదు చేస్తా
- ఆవేదన వ్యక్తం చేసిన దేవరకొండ నగరపంచాయతీ చైర్మన్

దేవరకొండ, నమస్తేతెలంగాణ : ఎస్టీ ప్రజాప్రతినిధిని అయినందునే తనను అన్ని రకాలుగా అవమానాలకు గురిచేస్తున్నారని దేవరకొండ నగరపంచాయతీ చైర్మన్ కేతావత్ మంజ్యానాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల సందర్భంగా ప్రోటోకాల్‌ను పాటించడంలేదని, కనీసం సమావేశాలకు కూడా తనను పిలవడం లేదని వాపోయారు. ఈనెల 4న పట్టణంలోని 20వ వార్డులో జడ్పీనిధులతో నిర్మించనున్న ఖిల్లా ముఖద్వారం శంకుస్థాపన కార్యక్రమానికి తనకు కనీసం సమాచారం కూడా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాను టీఆర్‌ఎస్‌లో ఉన్నప్పటికీ సొంత పార్టీ నేతలే తనను అవమానానికి గురిచేయడం బాధ కలిగిస్తున్నదని అన్నారు. పట్టణ ప్రథమ పౌరుడిని అయినప్పటికి నా మాటను అధికారులు లెక్కచేయడం లేదని అన్నారు. పట్టణంలో సదరన్ పవర్ ఆధ్వర్యంలో విద్యుదీకరణ పనులు చేస్తుండడంతో తాగునీటి పైపులైన్లు దెబ్బతింటున్నాయని, విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టింపు లేదన్నారు. తన కు జరుగుతున్న అవమానంపై సీఎం కేసీఆర్‌కు, మున్సిపల్ శాఖమంత్రి కేటీఆర్‌కు, కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తానని తెలిపారు.

'స్వచ్ఛ సర్వేక్షణ్'ను జయప్రదం చేయాలి

- నగర పంచాయతీ కమిషనర్ పూర్ణచందర్

దేవరకొండ, నమస్తేతెలంగాణ : దేవరకొండ నగరపంచాయతీలో స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నగరపంచాయతీ కమిషనర్ పూర్ణచందర్ కోరారు. స్థానిక నగరపంచాయతీ కార్యాలయంలో సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణంలో తడిచెత్త, పొడిచెత్తలను వేరువేరుగా సేకరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సమావేశంలో నగరపంచాయతీ చైర్మన్ కేతావత్ మంజ్యానాయక్, వైస్ చైర్మన్ నల్లగాసు జాన్‌యాదవ్, మేనేజర్ రవీందర్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకే క్రీడాపోటీలు

- జీఆర్‌ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గడ్డంపల్లి రవీందర్‌రెడ్డి


క్రీడాపోటీల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న రవీందర్‌రెడ్డి

నాగార్జునసాగర్ : గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకే క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నట్లు జీఆర్‌ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు గడ్డంపల్లి రవీందర్‌రెడ్డి అన్నారు. ఈ నెల 10 నుంచి 17 వరకు హిల్‌కాలనీ బీసీ గురుకుల పాఠశాల మైదానంలో నిర్వహించనున్న నియోజకవర్గస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రచార పోస్టర్‌ను శనివారం ఆయన హిల్‌కాలనీలోని బీసీ పాఠశాల ఆవరణలో ఉమ్మడి జిల్లాల స్త్రీ, శిశుసంక్షేమ వికాలంగుల వయోవృద్ధుల ఆర్గనైజర్ మాలె శరణ్యారెడ్డితో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. క్రీడల్లో ప్రతిభ చూపిన 20మంది క్రీడాకారులకు తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి పోటీల్లోనేందుకు జీఆర్‌ఆర్ ఫౌండేషన్ పూర్తి ఆర్థిక సాయం అందిస్తున్నదని తెలిపారు. ఆసక్తిగల క్రీడా జట్లు ఈ నెల 5 నుంచి 8లోపు రూ.500 ప్రవేశ రుసుము చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నిడమనూర్ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ అనుమల శ్రీనివాస్‌రెడ్డి, చంద్రారెడ్డి, మాలె వల్లపురెడ్డి, నడ్డి శంకర్‌యాదవ్, తన్వీర్ సతీష్, రమేష్‌జీ, చంద్రమౌళి,రమేష్, రాజశేఖర్‌రెడ్డి, వినోద్, నాగరాజు, భానుప్రసాద్‌రెడ్డి, ఫకీరా, శ్రీధర్‌రెడ్డి శేఖారాచారి, లక్ష్మణ్, మసీదు రాము, కృష్ణ, మన్సూర్ తదితరులున్నారు.

విద్యుత్ పొదుపు పాటించాలి


- కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి

దామరచర్ల : విద్యుత్ పొదుపు పాటించాలని కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గోలి మధుసూదన్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రానికి చెందిన బీజేపీ జిల్లా నాయకుడు ఈగా సైదారావు తండ్రి వెంకటరామయ్య శనివారం మృతి చెందారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో సైదారావును ఆయన పరామర్శించి అనంతరం విలేకరులతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం విద్యుత్ పొదుపే లక్ష్యంగా సబ్సిడీపై ఇప్పటికే దేశవ్యాప్తంగా 23కోట్ల ఎల్‌ఈడీ బల్బులు పంపిణీ చేసిందని చెప్పారు. విద్యుత్ ఆదాతో ప్రభుత్వం రూ.12,400కోట్లు మిగిల్చిందని చెప్పారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కన్మంత్‌రెడ్డి అశోక్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జువ్వాజి సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షుడు రమణారెడ్డి, బారె డ్డి సైదిరెడ్డి, భీష్మారెడ్డి, ప్రభూరావు, శ్రీనివాస్‌గౌడ్, కొండలు, మణికంఠ పాల్గొన్నారు.

(Dwaraka) https://t.me/telugudailynews

సంక్రాంతి శుభాకాంక్షలతో...

ఈ నెల 10న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 MM A/C ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్

PRASADS	ఎన్.టి.ఆర్. గార్డెన్స్
INOX BANJARA HILLS	ఐనాక్స్ - బంజారాహిల్స్
INOX M.P.MALL - KACHIGUDA	ఐనాక్స్ MP MALL - కాచిగూడ
PVR CINEMAS	పివిఆర్ - బంజారాహిల్స్
PVR CINEMAS	పివిఆర్ ఇన్ఆర్బిట్‌మాల్-మాదాపూర్
PVR CINEMAS	పివిఆర్ -పంజాగుట్ట
PVR CINEMAS	పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి
Cinépolis	సినీపోలిస్-కూకట్‌పల్లి
Cinépolis	సినీపోలిస్-మల్కాజ్‌గిరి
Cinépolis	మంత్రామాల్ -అత్తాపూర్
BIG CINEMAS	బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్
BIG CINEMAS	బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్
Cine Planet Multiplex	సినీప్లానెట్ - కొంపల్లి
MIRAJ CINEMAS	మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ASIAN GPR MULTIPLEX	జిపిఆర్-కూకట్‌పల్లి
ASIAN CINE SQUARE	సినీ స్క్వేర్ - ఉప్పల్
ASIAN RADHIKA MOVIEPLEX	రాధిక - కాప్రా
ASIAN CINEMAS	M CUBE - అత్తాపూర్
ASIAN SHIVA GANGA	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ASIAN LAXMIKALA CINEPRIDE	లక్ష్మీకళ -మూసాపేట్
ASIAN SHAH SHAHENSHAH	షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్
MULTIPLEX BVK VIJAYA LAKSHMI L.B.NAGAR	విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్
T	తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్
Cinetown MIYAPUR	సినీటౌన్ - మియాపూర్
TIVOLI EXTREME	టివోలి - సికింద్రాబాద్

దేవి 70 MM A/C ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

సంధ్య 35 MM A/C ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ (2 DAYS)

SVC CINEMAS **మహాలక్ష్మి** 70 ఎంఎం - కొత్తపేట్ | **శాంతి** 70 ఎంఎం - నారాయణగూడ | SVC CINEMAS **మహాలక్ష్మి** 35 ఎంఎం - కొత్తపేట్

SVC CINEMAS **సంగీత** - ఆర్.సి.పురం | SVC CINEMAS **ఈశ్వర్** - అత్తాపూర్

తారకరామ - కాచిగూడ	శ్రీసాయిరాజ - ముషీరాబాద్	రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్	గెలాక్సీ - టోలిచౌకి
పద్మావతి - కాచిగూడ	గోకుల్ - ఎర్రగడ్డ	వైజయంతి - నాచారం	యాదగిరి - సంతోష్‌నగర్
రామకృష్ణ - అబిడ్స్	నాగేంద్ర - కర్మన్‌ఘాట్	సాయిరంగ - మియాపూర్	ప్రియా - మల్లేపల్లి
మంజు - సికింద్రాబాద్	శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్	అంబ - మెహదీపట్నం	శ్రీదేవి - చిలకలగూడ
అంజలి - సికింద్రాబాద్	ఇంద్ర - కర్మన్‌ఘాట్	అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌజ్	శ్రీప్రేమ - తుక్కుగూడ
భ్రమరాంబ - కూకట్‌పల్లి	జ్యోతి - ఆర్.సి.పురం	విజేత - బోరబండ	కృష్ణ సినిమా - నాగారం
మల్లిఖార్జున - కూకట్‌పల్లి	శ్రీలత - ఆర్.సి.పురం	సత్యం - అమీర్‌పేట్	స్వప్న 70 - కాటేదాన్
శివపార్వతి - కూకట్‌పల్లి	శ్రీదేవి - ఆర్.సి.పురం	BR హైటెక్ - మాదాపూర్	స్వప్న 35 - కాటేదాన్
అర్జున్ - కూకట్‌పల్లి	శ్రీకృష్ణ - ఉప్పల్	సూపర్ - బాలాపూర్	సంతోష్ - ఇబ్రహీంపట్నం
విశ్వనాథ్ - కూకట్‌పల్లి	శ్రీనివాస - ఉప్పల్	ఆరాధన - తార్నాక	జగదాంబ - ఘట్‌కేసర్
రాజధాని కాంప్లెక్స్ 70 ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్	రాజ్యలక్ష్మి - ఉప్పల్	విమల్ - బాలానగర్	జ్యోతి - ఐడిఎ బొల్లారం
వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్	లక్ష్మీకళామందిర్ - అల్వాల్	కళ్యాణి మూవీమ్యాక్స్ - బోయిన్‌పల్లి	కృష్ణ సినిమా - అలియాబాద్
మెగా - దిల్‌సుఖ్‌నగర్	నర్తకి - అల్వాల్	యాకుత్ మహల్ - యాకుత్‌పుర	సెలక్ట్ - మచ్చబొల్లారం
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్	సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్	విజయలక్ష్మి - మహేశ్వరం	వెంకటసాయి - కీసర
శ్రీరాములు 70 - మూసాపేట్	సెన్సేషన్ ఇన్సోమ్నియా - ఖైరతాబాద్	SV సినీస్క్వేర్ - పటాన్‌చెరు	లక్ష్మి - శంషాబాద్
రాఘవేంద్ర 70 - మల్కాజ్‌గిరి	శ్రీరమణ 35 - అంబర్‌పేట్	రుక్మిణి - పటాన్‌చెరు	గణేష్ - శంషాబాద్
రాఘవేంద్ర 35 - మల్కాజ్‌గిరి	శ్రీరమణ 70 - అంబర్‌పేట్	వెంకట్రామ - కాచిగూడ	వెంకటేశ్వర - మేడ్చల్
రాఘవేంద్ర డీలక్స్ - మల్కాజ్‌గిరి	సుష్మ - వనస్థలిపురం	శ్రీరామ - బహదూర్‌పుర	
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి	సంపూర్ణ - వనస్థలిపురం		
శారద - కాప్రా	విష్ణు - వనస్థలిపురం		
SVR'S శివశక్తి - కాప్రా			
భుజంగ - జీడిమెట్ల			
రంగ - జీడిమెట్ల			

మరియు మీ అభిమాన థియేటర్లలో

(Dwaraka) https://t.me/telugudailynews

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 3వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 11.00, 2.15, 5.45, 9.15
Enjoy 4k Digital projection & Dolby atmos sound System

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00, 2.00, 6.00, 9.00 | ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00 | శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00 | విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.15, 1.00, 3.45, 6.30, 8.35, 11.00
ఐనాక్స్ - బంజారాహిల్స్ 4.25, 7.15, 10.30 PM
ఐనాక్స్ MP MALL - కాచిగూడ 1.,15, 4.15, 7.20 PM
పివిఆర్ - బంజారాహిల్స్ 10.15, 7.45, 11.00PM
పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్ 10.45, 11.50, 7.35, 10.40PM

పివిఆర్ - పంజాగుట్ట 10.35, 4.25, 7.45, 10.50PM
పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.05, 1.10, 4.50, 7.55, 11.00 PM
బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 1.30, 7.45, 10.45 PM
బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 10.00, 4.15, 10.30 PM

సినీప్లానెట్ - కొంపల్లి 1.25, 7.25, 10.10PM
టివోలి - సికింద్రాబాద్ 4.00PM, 7.30 PM
విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 1.50, 7.30, 10.20 PM
జిపిఆర్ - కూకట్‌పల్లి 10.30, 4.40, 7.20, 10.30PM

సినీపోలిస్ - కూకట్‌పల్లి 10.15, 1.15, 7.10, 10.10 PM
సినీపోలిస్ - మల్కాజ్‌గిరి 10.15, 1.15, 7.15, 10.15PM
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 6.15PM
మంత్రామాల్ - అత్తాపూర్ 10.00, 1.00, 9.30 PM
సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.40, 1.40, 7.20, 10.30 PM
మిరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.,15, 8.00, 10.45

రాధిక - కాప్రా 10.30, 1.40, 7.20, 10.30 PM
M CUBE - అత్తాపూర్ 10.40, 4.50, 7.20 PM
తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.00, 2.00, 6.00, 9.00
షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 11.15PM, 6.15 PM
శ్రీదేవి మాల్ - హన్మకొండ 1.25, 7.05, 10.15PM
ఉషాప్రసాద్ - నిజామాబాద్ 1.20, 4.20, 7.15, 10.10
ఎస్2 సినిమాస్ - వరంగల్

ప్రతిమా - కరీంనగర్
దేవి - జనగాం
రామకృష్ణ - షాద్‌నగర్
నటరాజ్ - నల్గొండ

వరంగల్ జిల్లా
రాధిక - వరంగల్
అశోక - హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
జయ డీలక్స్ - పరకాల
రామకృష్ణ - తొర్రూర్
సన్‌సినిమా - కమలాపురం (ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా
వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట్
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
మెహర్ రంగ - పస్ర

కరీంనగర్ జిల్లా
తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఏసి - హుస్నాబాద్
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్ - జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర - వేములవాడ

నిజామాబాద్ జిల్లా
విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్

మహబూబ్‌నగర్ జిల్లా
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్

శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తల్
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట

నల్గొండ జిల్లా
వెంకటేశ్వర - మిర్యాలగూడ
2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్ - సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
లక్ష్మి - యాదగిరిగుట్ట
భద్రాద్రి - భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
మల్లీశ్వరి - తిరుమలగిరి
సత్యనారాయణ - చండూర్
సాయిరాం - పోచంపల్లి

ఆదిలాబాద్ జిల్లా
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
తిరుమల - సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ

మెదక్ జిల్లా
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస - దుబ్బాక
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
సువర్ణ - నారాయణఖేడ్

రంగారెడ్డి జిల్లా
సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా - శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర - సింధనూర్
శివె - కొప్పల్
అపర్ణ - మాన్వి

మంజు - సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
భ్రమరాంభ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీరాములు - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15
SVR'S శివశక్తి - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00
భుజంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీలత - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15

లక్ష్మి కళామందిర్ - అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00, 2.00, 6.00, 9.00
శ్రీ ప్రేమ - తుక్కుగూడ 11.00, 2.00, 6.00, 9.00
సుష్మ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15
గెలాక్సీ - టోలిచౌకి 11.00, 2.00, 6.00, 9.00
సాయిరంగ - మియాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
వైజయంతి - నాచారం 11.00, 2.00, 6.00, 9.00

కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00
శ్రీదేవి - చిలకలగూడ 11.30, 2.30, 6.30, 9.30
స్వప్న 70 - కాటేదాన్ 11.15, 9.00PM
SV సినీపార్క్ - పటాన్‌చెరు 11.00, 2.00, 6.00, 9.00
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00, 2.00, 6.00, 9.00
గణేష్ - శంషాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
సూపర్ - బాలాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
కళ్యాణి మూవీ మ్యాక్స్ - బోయిన్‌పల్లి 11.00, 2.00, 6.00, 9.00
విమల్ - బాలానగర్ 11.00, 2.00, 6.00, 9.00
అంబ - మెహదీపట్నం 11.15, 2.15, 6.15, 9.15

సంక్రాంతి శుభాకాంక్షలతో...
ఈ వారమే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35 MM A/C ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్

శివపార్వతి - కూకట్‌పల్లి
వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్

ఎన్.టి.ఆర్. గార్డెన్స్
ఐనాక్స్ - బంజారాహిల్స్
ఐనాక్స్ MP MALL - కాచిగూడ
బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్
బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్
సినీప్లానెట్ - కొంపల్లి
సినీపోలిస్ - కూకట్‌పల్లి
సినీపోలిస్ - మల్కాజ్‌గిరి
మంత్రామాల్ - అత్తాపూర్
పివిఆర్ - బంజారాహిల్స్
పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్
పివిఆర్ - పంజాగుట్ట

పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
జిపిఆర్ - కూకట్‌పల్లి
సినీ స్క్వేర్ - ఉప్పల్
రాధిక - కాప్రా
టివోలి - సికింద్రాబాద్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్
M CUBE - అత్తాపూర్
విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్
తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్

లక్ష్మీకళ - మూసాపేట్
సినీటౌన్ - మియాపూర్
శ్రీకృష్ణ 70MM A/C - ఉప్పల్

మరియు మీ అభిమాన థియేటర్లలో

సాయంపై సన్నాహం..

- సాగుకు అందించే సాయంపై రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు
- రైతుల అభిప్రాయం మేరకే అందించడానికి చర్యలు
- మన జిల్లా నుంచే అభిప్రాయ సేకరణకు శ్రీకారం
- మే 15వరకు ఖాతాల్లో చేరనున్న తొలి విడుత రూ.4వేలు
- జిల్లాలో 2.97లక్షల మంది అన్నదాతలకు ప్రయోజనం

నల్లగొండ ప్రధాన ప్రతినిధి, నమస్తేతెలంగాణ : 10,50,000 ఎకరాల సాగు భూమి.. 2లక్షల 97వేల మంది రైతులు.. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న వ్యవసాయానికి పెట్టుబడి మద్దతు పథకం ద్వారా నూతన నల్లగొండ జిల్లాలోని 31మండలాల పరిధిలో లబ్ధి పొందనున్న వారి సంఖ్య ఇది. రైతు పక్షపాతిగా సాగుతున్న సీఎం కేసీఆర్ నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సాగుకు ఆర్థిక సాయం అందించనున్న సంగతి తెలిసిందే. వచ్చే వానాకాలం సీజన్ నుంచే రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు ఏటా రూ.8వేలు ఆర్థిక సాయం అందించనుంది. వానాకాలం సాగుకు రూ.4వేలు, యాసంగి సాగుకోసం మరో రూ.4వేలు రెండు విడతలుగా చెల్లించనుంది. నేరుగా రైతుల చేతికే సాయం అందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి పెట్టుబడి మద్దతు పథకం పేరుతో ఈ పథకం ప్రారంభించనుంది. ఇందుకోసం గతంలోనే రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర రైతు సర్వే చేపట్టి.. రైతులు, సాగు భూమి వివరాలను సేకరించింది. అతి తొందర్లోనే ఈ పథకం ప్రారంభం కావాల్సి ఉన్న నేపథ్యంలో.. సాయాన్ని పక్కాగా రైతులకు చేర్చడం కోసం వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన అమలు కమిటీని ముఖ్యమంత్రి కేసీఆర్ ఏర్పాటు చేశారు. సీఎం ఆదేశాల అనంతరం ముందుగా చిట్యాల మండలం పెద్దకాపర్తిలో మంత్రి పోచారం, జిల్లా మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డితో కలిసి రైతులతో సమావేశం అయ్యారు.

సీజన్‌కు ముందే అందజేసేందుకు చర్యలు...

సాధారణంగా జూన్, జులైలో వానాకాలం పంటల సాగు సీజన్ ప్రారంభం అవుతున్న నేపథ్యంలో.. అంతకు ముందే రైతులకు సాయం అందించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తోంది. తొలి సీజన్ సాయాన్ని మే 15లోపు అందించేలా చర్యలు చేపడుతోంది. పంటల సాగుకు ముందే రైతాంగం విత్తనాలు, ఎరువులు సమకూర్చుకోవాల్సి ఉన్న నేపథ్యంలో.. ముందే సాయం అందించేందుకు ప్రభుత్వం ఆలోచించింది. నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయడమా? లేకుంటే పోస్ట్ ఆఫీస్ ద్వారా ఫించన్లు అందజేస్తున్న విధంగా నేరుగా రైతుల చేతికే సాయం అందించాలా? అనే అంశాలపై సర్కార్ ఆలోచనలు జరుపుతోంది. ఉన్నతస్థాయిలో అధికారులు, మంత్రుల నిర్ణయం మేరకే నిర్ణయం తీసుకోకుండా నేరుగా రైతులతోనే సమావేశమై, వారి అభిప్రాయం మేరకే సాయం అందించే విధంగా చర్యలు చేపట్టనున్నారు. జిల్లాలోని మొత్తం 2.97లక్షల మంది రైతులు తొలి సీజన్‌లోనే ఆర్థిక సాయం అందుకోనున్నారు. సాగు దారిలో ఉత్సాహంగా సాగనున్నారు.

మద్దతు ధర కల్పన పైనా సర్కార్ సన్నాహాలు...

అధికారంలోకి వచ్చిన నాటి నుంచీ రైతాంగం గురించి, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి సాగుకు స్వర్ణయుగం తేవడం గురించి తీవ్రంగా ఆలోచిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.. ఆ దిశగా అనేక చర్యలు చేపడుతున్న సంగతి తెలిసిందే. సాగుకు సాయం అందించడమే కాకుండా నిరంతర విద్యుత్, అనుబంధ రంగాలకు ప్రోత్సాహంతోపాటు మద్దతు ధర కల్పన పైనా ప్రభుత్వం కృషి చేస్తోంది. రైతులను సంఘటిత శక్తిగా మార్చడానికి ఇప్పటికే రైతు సమన్వయ సమితులను ఏర్పాటు చేయగా.. మద్దతు ధర దక్కని పక్షంలో ప్రభుత్వమే పంటలు కొనుగోలు చేసేందుకు యోచిస్తోంది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడిని పెంచనుంది. ఇతర రాష్ట్రాల్లో మద్దతు ధర కల్పన విషయంపై మంత్రి హరీశ్‌రావు నేతృత్వంలో కమిటీని ఏర్పాటు చేసి పరిశీలన నిర్వహించనుంది. రాష్ట్రంలోనే అత్యధికంగా బోరు బావులపై ఆధారపడ్డ మన జిల్లాలో 24గంటల విద్యుత్ ఇప్పటికే రైతాంగానికి ఎంతో మేలు చేకూరుస్తుండగా.. ఆర్థిక సాయం, మద్దతు ధర కల్పన వంటి అంశాలు కూడా మరింత ఫలితాన్ని అందించనున్నాయి.

న్యాయమైన వాటా కోసమే పోరాటం

- టీఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి
- నాగార్జునసాగర్‌లో రెండు తెలుగు రాష్ట్రాల కార్యకర్తలకు రాజకీయ శిక్షణ తరగతులు



అభివాదం చేస్తున్న వంగపల్లి శ్రీనివాస్‌మాదిగ, తదితరులు

నాగార్జునసాగర్ : విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో న్యాయమైన వాటా కోసమే పాతికేళ్లుగా తమ పోరాటం కొనసాగుతున్నదని టీఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి శ్రీనివాస్ మాదిగ అన్నారు. నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్‌లోని రెండు తెలుగు రాష్ట్రాల కార్యకర్తల రాజకీయ శిక్షణ తరగతులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమాజంలో మొదటి సైంటిస్టులు మాదిగలేనని, స్వచ్ఛ భారత్‌కు పునాది వేసింది కూడ మాదిగలేనని పేర్కొన్నారు. ఆరు వేల కులాలు జాతులు వున్న భారతీయ సమాజంలో ఒక కులం 25 సంవత్సరాలుగా నిరంతరం ఉద్యమిస్తూ పౌరసమాజాన్ని ప్రభావితం చేస్తున్నది మాదిగ ఉద్యం ఒక్కటేనని తెలిపారు. శిక్షణ తరగతుల్లో ప్రతి ఒక్కరు రాజకీయ, సామాజిక స్ఫూర్తి పెంచుకోవాలని కోరారు. అనంతరం ప్రొఫెసర్ కంచె అయిలయ్య మాట్లాడుతూ కులాంతర వివాహం చేసుకున్న వారికి ప్రత్యేక రిజర్వేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మాదిగ మహిళ దేశ ప్రధాని అయిన రోజు కుల అసమానతలు తొలగిపోతాయని, ప్రైవేటు రంగంలో రిజర్వేషన్ల సాధన కోసం మరిన్ని సం ఘాలను కలుపుకుని ఉద్యమానికి సిద్ధం కావాలని సూచించారు.

ప్రొఫెసర్ కంచె ఐలయ్య మాట్లాడుతూ మాదిగ మహిళ దేశ ప్రధాని అ యిన రోజు కుల అసమానతలు తొలగిపోతాయన్నారు. ప్రైవే టు రంగంలో రిజర్వేషన్ల సాధన కోసం అన్ని సంఘాలతో కలిసి ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ ప్లాన్‌ను పకడ్బందిగా అమలుచేయాలని అన్నారు. సామాన్య మాదిగల పిల్లలు విద్యను అభ్యసించినప్పుడే అక్కడ సమాజం మార్పు మరియు మాదిగల అభివృద్ధి సాధ్యమతుందన్నారు. పుట్టిన బిడ్డకు నుంచి ఇంటర్మీడియట్ దశ వరకు విద్యను అందించే బాధ్యతను ప్రభుత్వమే తీసుకోవాలన్నారు. కులాంతర వివాహం చేసుకున్న వారికి ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. అంతకు ముందు ప్రతినిధులు కాలనీల్లో ర్యాలీ నిర్వహించి టీ ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించి అమరులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి కృపాకర్ మాదిగ, జాతీయ ప్రధాన కార్యదర్శి మేడిపాపయ్యమాదిగ, జిల్లా ఇన్‌చార్జి లింగాల పెద్దన్న, మొండికత్తి లింగయ్య, ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు జెన్ని రమణయ్యమాదిగ, డాక్టర్ ఎలీషాకుమార్, సీనియర్ నాయకులు అల్లారం రత్నయ్య, కొండ్రశంకర్ మాదిగ, బొడ్డు రామన్న, చింతబాబు, చిలుకమర్రి గణేష్, కత్తుల తులసీదాస్, బీసీ జాతీయ నాయకుడు ఆల్మన్ రాజు, ఆదాసు విక్రమ్, క్రాంతి పాల్గొన్నారు.

నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి

- షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి నరోత్తమ్‌రెడ్డి



మాట్లాడుతున్న నరోత్తమ్‌రెడ్డి

నీలగిరి: సంక్షేమ హాస్టళ్లలో ఉంటూ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ప్రభుత్వం అన్ని రకాల వసతులు కల్పిస్తున్నందున మార్చిలో జరుగబోయే పదో తరగతి, ఇంటర్ పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తీసుకోవాలని షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి పి.నరోత్తమ్‌రెడ్డి అన్నారు. ఇప్పటికే అన్ని విద్యా సంస్థల్లో సిలబస్ పూర్తి అయినందున విద్యార్థులకు ప్రత్యేకమైన ప్రణాళికలు తయారు చేయించి ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలన్నారు. విద్యార్థులపై వ్యక్తిగతంగా దృష్టి కేంద్రీకరించి చదువులో వెనుకబడిన వారిపై ప్రత్యేక చొరవ చూపాలన్నారు. చదువుల్లో ప్రతిభ కనబరిచే విద్యార్థులను మరింత ప్రోత్సహించి ర్యాంకులు సాధించేలా మెలకువలు నేర్పించాలన్నారు. సమావేశంలో ఏఎస్‌డబ్ల్యూఓలు కోయలకొండ ఈశ్వరయ్య, హెలెన్, టీఎన్‌జీఓస్ జిల్లా అధ్యక్షుడు ఏడుదొడ్ల వెంకట్రాంరెడ్డి, వార్డెన్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేకల కృష్ణయ్య, వార్డెన్లు రమ్యసుధ, వెంకటనర్సమ్మ, సోమేశ్వరి, పెరిక భీమయ్య, డేగ స్వామి, వాణిజ్యోత్స్న, నిర్మల, ముజఫరొద్దిన్, చిలుకూరి వెంకటేశం, విజయలక్ష్మి ఉన్నారు.



మాట్లాడుతున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేఖల భద్రాద్రి

గ్రంథాలయ ఉద్యోగుల

సమస్యల పరిష్కారానికి కృషి

- మూడు జిల్లాల గ్రంథాలయ సంస్థల చైర్మన్లు

నల్లగొండ కల్చరల్: గ్రంథాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి జిల్లాల గ్రంథాలయ సంస్థల చైర్మన్లు రేఖల భద్రాద్రి, నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, జడల అమరేందర్ తెలిపారు. జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థ సమావేశ మందిరంలో శనివారం నిర్వహించిన గ్రంథాలయ ఉద్యోగుల సమీక్ష సమావేశంలో ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు. మిగిత శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులతో సమానంగా గ్రంథాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు కూడా ట్రెజరీ ద్వారా వేతనాలు, హెల్త్‌కార్డులు అందజేసేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం గ్రంథాలయంలో బయోమెట్రిక్ హాజరు విధానను ప్రారంభించారు. సమావేశంలో నల్లగొండ జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి.బాలమ్మ, సూర్యాపేట జిల్లా ఇన్‌చార్జి కార్యదర్శి పి.శుక్లాదేవి, గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఎన్.వేణుగోపాలాచార్యులు, జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఎల్.ఎన్.రెడ్డి, కార్యదర్శి ఎస్.శ్రవణ్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ సుమతి, సహాయ గ్రంథపాలకులు కట్టా నాగయ్య, నిర్మలాదేవి పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల అసోసియేషన్ ఎన్నిక

ఉమ్మడి జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల అసోసియేషన్ ఎన్నికలు శనివారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహించారు. ఉమ్మడిజిల్లా అధ్యక్షుడిగా సీహెచ్‌ఎల్ఎన్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా బి.జాన్‌నిషాంతం, కార్యదర్శిగా శ్రవణ్‌కుమార్, సహాయ కార్యదర్శిగా ఎం.సుబ్బాలక్ష్మి, కోశాధికారిగా ఎం.నిర్మలాదేవి, పబ్లిసిటీ కార్యదర్శిగా కె.నాగయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా టి.కిశోర్‌తోపాటు కార్యవర్గ సభ్యులుగా సీహెచ్ రుకోదర్, జి.రాజ్యలక్ష్మి ఎన్నికయ్యారు. ఎన్నిక టీఎన్‌జీఓ జిల్లా అధ్యక్షుడు ఏడుదొడ్ల వెంకట్రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రవణ్‌కుమార్, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘం అసోసియేట్ అధ్యక్షుడు వేణుగోపాలాచార్యులు ఆధ్వర్యంలో జరిగింది.

9నుంచి జాతీయస్థాయి ఫెన్సింగ్ టోర్నమెంట్

శివాజీనగర్ : ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో 63వ పాఠశాలల క్రీడలు అండర్-17, అండర్14 బాల, బాలికలకు జాతీయస్థాయి ఫెన్సింగ్ టోర్నమెంట్ ఈనెల 9 నుంచి 13 వరకు స్థానిక ఇంద్రారెడ్డి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించనున్నారు. శనివారం ఫోటీలకు సంబంధించిన ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ నారాయణరెడ్డి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడాకారులకు ఏలాంటి అసౌకర్యాలు లేకుండా జాతీయ స్థాయి టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట డీఈఓ చైతన్య జైని, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి నాగిరెడ్డి, కుంబం నర్సిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అనుముల వాసి సైదయ్యకు డాక్టరేట్



హాలియా, నమస్తే తెలంగాణ: అనుముల మండలం అనుముల గ్రామానికి చెందిన గోర్ల సైదయ్యకు అర్థశాస్త్ర విభాగంలో ఓయూ డాక్టరేట్ వచ్చింది. ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ జె.అంజయ్య పర్యవేక్షణలో ద ఇంఫాక్ట్ ఆఫ్ సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ ఆన్ ఇన్‌క్లూసీవ్ గ్రోత్ ఆఫ్ దిపూర్ ఇన్ తెలంగాణ అనే అంశంపై పరిశోధన చేశారు. ఇందుకుగాను సైదయ్యకు ఉస్మానియా పరీక్షల విభాగం అధికారులు పీహెచ్‌డీ పట్టా అందచేశారు. ఈసందర్భంగా సైదయ్య మాట్లాడుతూ ఓయూ నుంచి గౌరవ డాక్టరేట్ రావడం ఆనందంగా ఉందన్నారు. డాక్టరేట్ పొందిన సైదయ్యను స్నేహితులు ఎండీ.కరీం, ఇ.పాపిరెడ్డి, రవీందర్, బి.వెంకటరమణారెడ్డి అభినందించారు.

మాడ్గులపల్లి మండల వాసికి...




మాడ్గులపల్లి : మండలంలోని అభంగాపురం గ్రామానికి చెందిన సోమిరెడ్డి శ్రవణ్‌కుమార్‌రెడ్డికి డాక్టరేట్ వచ్చింది. ఉస్మానియా యునివర్సిటీలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సీహెచ్. గోపాల్‌రెడ్డి పర్యవేక్షణలో భౌతిక శాస్త్రంలో చేసిన పరిశోధన చేశారు. ఆయనకు యూనివర్సిటీ అధికారులు పీహెచ్‌డీ పట్టాను అందజేశారు. శ్రవణ్‌కుమార్‌రెడ్డి మిర్యాలగూడలో డిగ్రీ, ఉస్మానియా యునివర్సిటీలో ఎంఎస్‌సీ(ఫిజిక్స్) పూర్తిచేశాడు. భవిష్యత్‌లో యునివర్సిటీలో ప్రొఫెసర్ కావాలనే లక్ష్యంతో పరిశోధనలు కొనసాగిస్తున్నాడని కుటుంబ సభ్యులు రాంరెడ్డి, అన్నపూర్ణమ్మ తెలిపారు.

(Dwaraka) https://t.me/telugudailynews

సంక్రాంతి శుభాకాంక్షలతో...

ఈ నెల 12న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70 MM A/C
ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్
Enjoy 4k Digital projection & Dolby atmos sound System

భ్రమరాంబ 70 ఎంఎం - కూకట్‌పల్లి | కోణార్క్ 70 ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్

ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మికళ సినీప్రైడ్ -మూసాపేట్ | ASIAN LAXMIKALA CINEPRIDE శశికళ సినీప్రైడ్ -మూసాపేట్

సత్యం 70 ఎంఎం - అమీర్‌పేట్ | ప్రశాంత్ 70 ఎంఎం - సికింద్రాబాద్ | స్వప్న కాంప్లెక్స్ - కాటేదాన్

ASIAN GPR MULTIPLEX జిపిఆర్-కూకట్‌పల్లి
ASIAN SHIVA GANGA శివగంగ-దిల్‌సుఖ్‌నగర్
Cine Planet Multiplex సినీప్లానెట్ - కొంపల్లి
PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్
PVR CINEMAS పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి
PVR CINEMAS పివిఆర్ - బంజారాహిల్స్

ASIAN CINE SQUARE సినీ స్క్వేర్ - ఉప్పల్
INOX LIVE THE MOVIE BANJARA HILLS ఐనాక్స్ - బంజారాహిల్స్
INOX LIVE THE MOVIE M.P.MALL - KACHIGUDA ఐనాక్స్ MP MALL - కాచిగూడ
PVR CINEMAS పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్
PVR CINEMAS పివిఆర్ -పంజాగుట్ట
MIRAJ CINEMAS మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్

ASIAN RADHIKA MOVIEPLEX రాధిక- కాప్రా
BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్
BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్
Cinépolis సినీపోలిస్-కూకట్‌పల్లి
Cinépolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ -అత్తాపూర్

ASIAN CINEMAS ATTAPUR M CUBE - అత్తాపూర్
MULTIPLEX VIJAYA LAKSHMI L.B.NAGAR విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్
Cinetown MIYAPUR సినీటౌన్ - మియాపూర్
T2 Multiplex తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్
ASIAN SHAH SHAHENSHAH షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్
ASIAN CINEMAS శ్రీదేవి మాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి
రంగ - జీడిమెట్ల
విమల్ - బాలానగర్
విష్ణు - వనస్థలిపురం

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్
శ్రీదేవి - ఆర్.సి.పురం
రాజ్యలక్ష్మి - ఉప్పల్
సంతోష్ 70- అబిడ్స్
శివరంజని - ఇస్నాపూర్

అంబ - మెహదీపట్నం
ఆరాధన - తార్నాక
నాగేంద్ర - కర్మన్‌ఘాట్
మెట్రో - బహదూర్‌పుర
శ్రీ సాయిపూజ - సూరారం

సెన్సేషన్ ఇన్సోమ్నియా - ఖైరతాబాద్
SVC మహాలక్ష్మి - కొత్తపేట్
కుమార్ 70- కాచిగూడ
రుక్మిణి - పటాన్‌చెరు
లక్ష్మి 70- శంషాబాద్

మరియు మీ అభిమాన థియేటర్లలో... GLOBAL CINEMAS GLOBAL CINEMAS LLP

(Dwaraka) https://t.me/telugudailynews

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- రైతుల్లో ధైర్యం నింపేందుకే ఎకరాకు రూ.4 వేలు
- ప్రతి గ్రామంలో రైతు వేదికలు నిర్మిస్తాం
- వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి
- రైతుల బాగు కోసం సీఎం కేసీఆర్ తపిస్తున్నారు : మంత్రి గుంటకండ్ల
- చిట్యాల మండలం పెద్దకాపర్తిలో రైతులతో ముఖాముఖి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పోచారం, పక్కన జగదీష్‌రెడ్డి

చిట్యాల : రైతు సంక్షేమమే ధ్యే యంగా రాష్ట్ర ముఖ్య మంత్రి కేసీఆర్ పనిచేస్తున్నారని వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నా రు. నల్లగొండ జిల్లా చిట్యాల మం డలం పెద్దకాపర్తి గ్రామంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అధ్యక్షతన శనివారం రైతు సంక్షేమ పథకాలపై ఏర్పాటు చేసిన ముఖాముఖి కార్యక్రమంలో విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. రైతులు భవిష్యత్తులో ఆత్మగౌరవంగా బతికే విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఎకరాకు రూ. 4వేల పథకాన్ని వచ్చే పంటకు అందజేయనున్నట్లు తెలిపారు. రైతులకు ధైర్యాన్ని ఇచ్చేందుకే ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టింద న్నారు. అట్టి డబ్బులు ఏ విధంగా రైతులకు చేరాలో తెలుపాలని రైతులను కోరారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో రూ.71 లక్షల 75 వేల 096 వ్యవసాయ ఖాతాలు ఉన్నాయని తెలిపారు. గత సమైక్య పాలనలో రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొని ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. అందుకే రైతులకు ఎకరానికి రూ.4 వేలు ఇచ్చేందుకు ప్రభుత్వం ముందుకొచ్చిందన్నారు. పార్టీలకు అతీతంగా పథకాలను అమలుచేస్తున్నట్లు తెలిపారు. కోటి ఎకరాలకు సాగు నీరు ఇవ్వాలనే ఆకాంక్షతో ముఖ్యమంత్రి కేసీఆర్ ఉన్నారన్నారు. పెద్దకాపర్తి గ్రామంలో 5 వేల ఎకరాలు 1874 మంది రైతులు ఉన్నందున వారి ఖాతాలలో రూ. 2 కోట్ల సొమ్ము పడుతుందని, ఎలాంటి దిగులు పెట్టుకోవద్దని రైతులకు భరోసా ఇచ్చారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడులు సాధించి ఎకరాకు రూ.50వేలు మిగిలేలా వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతీ గ్రామంలో రైతు సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో రైతు వేదికలను నిర్మించి పంటల గురించి అవగాహన తెలుసుకునేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. మంత్రి జగీష్‌రెడ్డి మట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే అప్పుల ఊబిలో కూరుక పోతుందని ఆంధ్ర పాలకులు హేళన చేశారని, అదే రైతుల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుంటే ఆశ్చర్యపోతున్నారని అన్నారు. ప్రభుత్వ ధనం దుర్వినియోగం కాకుండా రైతులకు ఏమి చేస్తే బాగుంటుందోనని ముఖ్యమంత్రి కేసీఆర్ నిరంతరం తపన పడుతున్నారని పేర్కొన్నారు. నకిరేకల్ నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని, ఎమ్మెల్యే వేముల వీరేశం పాలన ఈ విధంగా ఉంటుందా అని ప్రజలు తెలంగాణ ప్రభుత్వానికి బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. కొంతమంది రైతులు 24 గంటల కరెంటు వద్దు 12 గంటలు ఇవ్వమని మంత్రి దృష్టికి తీసుకురాగా మంత్రి స్పందించి త్వరలో మీరేవిధంగా కోరితే ఆవిధంగానే ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ గౌరవ్ ఉప్పల్, వ్యవసాయ శాఖ కమిషనర్ జగన్మోహన్, వెంకట్‌రామిరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి నర్సింహారావు, ఆర్డీఓ వెంకటాచారి, ఎంపీపీ బట్టు అరుణ, జెడ్పీటీసీ శేపూరి రవీందర్, సర్పంచ్ శిశుపాల్ రెడ్డి, తహశీల్దార్ విశాలాక్షి, కాటం వెంకటేశం, కూనూరి సంజయ్ దాస్, బెల్లి సత్తయ్య, రైతులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న పెద్దకాపర్తి గ్రామస్తులు

పార్టీలకు అతీతంగా అభివృద్ధి

- విద్యుత్, ఎస్సీ అభివృద్ధిశాఖల మంత్రి జగదీష్‌రెడ్డి



సభలో మాట్లాడుతున్న మంత్రి జగదీష్‌రెడ్డి, వేదికపై ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

చండూరు : పార్టీలకు అతీతంగా అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర విద్యుత్, ఎస్సీ అభివృద్ధిశాఖల మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. శనివారం గట్టుప్పల్‌లో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడారు. గట్టుప్పల్‌లో రూ. 1.75 కోట్ల పలు అబివృద్ధి పనులు చేపట్టడమే ఇందుకు నిదర్శనమన్నారు. రూ. 85.18 లక్షలతో మిషన్ భగీరథ ఓహెచ్‌ఎస్‌ఆర్ ట్యాంకు, రూ. 32.60 లక్షలతో అంతర్గత పైపులైన్, చేనేత మరియు జౌళి శాఖ నిధులు రూ. 30 లక్షలతో చేనేత సహకార సంఘం వర్క్‌షెడ్, టై అండ్ డై హౌజ్, రూ. 28లక్షలతో కామన్ ఫెసిలిటీ సెంటర్ పనులు ప్రారంభించినట్లు తెలిపారు.

గట్టుప్పల మండలం ఏర్పాటుకు కృషి

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మండలాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా అన్ని రకాలు అర్హతలున్న గట్టుప్పల మండలం చివరిక్షణంలో రద్దు కావడం తనను బాధించిందన్నారు. ప్రజల మనోభావాలకనుగునంగా గట్టుప్పల మండలం ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మండలం కోసం ఆత్మహత్యకు ప్రయత్నించి ఆర్థిక ఇబ్బందులతో అవస్థలు పడుతున్న ఏర్పుల యాదయ్య కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, పార్టీ తరపున రూ. 2లక్షలు ఆర్థిక సాయం చేయిస్తానన్నారు. ఉద్యమ సమయంలో పెట్టిన పలు కేసులు ఎత్తివేయించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమం లో కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్, ఆర్డీఓ వెంకటాచారి, ఎంపీపీ తోకల వెం కన్న, చండూరు, నారాయణపురం జడ్పీటీసీలు అన్నెపర్తి సంతోష శేఖర్, బొల్ల శివశంకర్, మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్‌చైర్మన్లు జగ్రాంనాయక్, గుర్రం వెంకట్ రెడ్డి, ఎంపీడీఓ శైలజ, తహసీల్దారు వెంకట్ రెడ్డి, వైస్ ఎంపీపీ అవ్వారు శ్రీనివాస్, ఎంపీటీసీలు బండారు చంద్రయ్య, సర్పంచ్ నామని జగన్నాథం, మాజీ జడ్పీటీసీ నామని గోపాల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దోర్నాల విష్ణు, ధనలక్ష్మి సిల్క్ సొసైటీ డైరెక్టర్ దోర్నాల అమరేందర్, టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పెద్దగోని వెంకన్న, కర్నాటి వెంకటేశం, గ్రామశాఖ అధ్యక్షులు చెరుపెల్లి అంజనేయులు, గణేష్, కోడి వెంకన్న, కళ్లెం సురేందర్ రెడ్డి, కర్నాటి అశోక్, తిరందాసు ఆనంద్, రాఘువేందర్, పాల్గొన్నారు.

నేడు 'నమస్తే తెలంగాణ' ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

- నల్లగొండ ఎన్జీ మైనదానం వేదిక
- ప్రథమ, ద్వితీయ, తృతీయతో పాటు ప్రతి ఒక్కరికీ బహుమతులు

నల్లగొండ కల్చరల్ : మన సంస్కృతి, సంప్రదాయలకు ప్రతికైన ముగ్గుల పోటీలను ఆదివారం 'నమస్తే తెలంగాణ' ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నారు. పవన్ మోటర్ సహకారంతో నల్లగొండలోని ఎన్జీ కళాశాల మైదానంలో ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం వరకు పోటీలు జరుగనున్నాయి. పోటీలల్లో పాల్గొన్నవారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతోపాటు పాల్గొన్న ప్రతి ఒక్కరికీ బహుమతులు అందచేయనున్నారు. దీంతో పాటు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రామలింగేశ్వరస్వామి దేవాలయం సమీపంలో 'జీ-షాపింగ్' మాల్ సహకారంతో ముగ్గుల పోటీలు నిర్వహిస్తుండగా అక్కడ కూడా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు పాల్గొన్న వారందరికీ బహుమతులు అందించనున్నారు.

చెర్వుగట్టు బ్రహ్మోత్సవాలను

విజయవంతం చేయాలి

- ఆధికారులు సమన్వయంతో పనిచేయాలి
- కలెక్టర్ గౌరవ్ ఉప్పల్

నార్కట్‌పల్లి : అధికారులు, పాలకవర్గ సమన్వయంతో పనిచేసి ఈ నెల 22 నుంచి 29 వరకు జరిగే చెర్వుగట్టు శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్. గౌరవ్ ఉప్పల్ అన్నారు. శనివారం మండల పరిధిలోని చెర్వుగట్టు గుట్టపై దేవాలయ చైర్మన్ నల్ల వెంకన్న అధ్యక్షతన నిర్వహించిన వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే వేముల వీరేశం, ఎస్పీ శ్రీనివాస రావు, జేసీ నారాయణరెడ్డితో కలిసి పాల్గొని మాట్లాడారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా 2 లక్షల మంది భక్తులు స్వామివారి కల్యాణోత్సవానికి హజరయ్యే అవకాశం ఉందని, వారికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అధికారులు చురుకైన పాత్ర పోషించాలన్నారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ గుట్టపై తక్కువ స్థలం ఉన్నందున భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ సిబ్బంది, పాలకవర్గ సభ్యులు చూడాలన్నారు. ఎస్పీ శ్రీనివాస రావు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసు సిబ్బందిని అధిక సంఖ్యలో ఏర్పాటు చేస్తామన్నారు. డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. అంతకుముందు దేవాదాయ ఈఓ సైకం అంజనా రెడ్డి, సూపరింటిండెంట్ తిరుపతి రెడ్డి, ప్రధాన అర్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మలు కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యేలకు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ఎంపీపీ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, జడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య యాదవ్, సర్పంచ్ మల్గ రమణ బాలకృష్ణ, దేవాలయ డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

'ఆపరేషన్ స్మైల్' ద్వారా తప్పిపోయిన పిల్లల గుర్తింపు

- ఎస్పీ శ్రీనివాసరావు



మాట్లాడుతున్న ఎస్పీ శ్రీనివాసరావు

నల్లగొండ క్రైం : ఆపరేషన్ స్మైల్ ద్వారా జిల్లాలో తప్పిపోయిన, తప్పించబడిన పిల్లలతో పాటు వెట్టి చాకిరి చేయిస్తున్న పిల్లలను గుర్తించి రక్షించనున్నట్లు జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు తెలిపారు. శనివారం పోలీస్ హెడ్‌క్వార్టర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల నుంచి తప్పిపోయిన పిల్లలను కూడా రక్షించాలనే ఉద్దేశ్యంతో జనవరి 1 నుంచి 31వరకు రెస్క్యూటీమ్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో రిస్క్యూటీమ్స్, చైల్డ్ వేల్ఫేర్ కమిటీ, ఐసీడీఎస్, రెవెన్యూ శాఖ, లేబర్ హెల్త్, ఎడ్యూకేషన్ డిపార్ట్‌మెంట్, సర్వశిక్ష అభియాన్ తదితర విభాగాలతో కలిసి జనవరి చివరి వరకు ఈ రిస్క్యూ ఆపరేషన్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆపరేషన్ ముష్కాన్, ఆపరేషన్ స్మైల్ -4 జిల్లాలో నియమించిన టీమ్స్ వారి వారి పరిధిలో తిరుగుతూ బస్టాండ్స్, రైల్వే స్టేషన్స్, హోటళ్లు, పరిశ్రమలు, దుకానాల సముదాయాలు, రహదారుల వెంట గస్తీ నిర్వహిస్తూ పిల్లల్ని గుర్తించనున్నట్లు తెలిపారు. వెట్టి చాకిరికి గురవుతున్న, భిక్షాటన చేస్తున్న వారిని సంవత్సరం 123 మందిని రక్షించినట్లు ఇందులో బాలురు 98, బాలికలు 23మంది ఉన్నారన్నారు. ఇలాంటి వారు ఎవరైనా కనిపిస్తే డయల్ యువర్ 100, 1098కు సమాచారం అందించాలని సూచించారు.

DISTANCE EDUCATION
INTER, B.A, B.Sc, B.Com, MA, MSC, M.Com, MBA, MCA, BLIsc, B.Ed etc
All Groups app by UGC/DEB/NCTE
నోట్: ఎలాంటి విద్యార్హత ఉన్నను, లేకున్నను ,18 సం॥ నిండిన వారు ఎంట్రెన్స్ ద్వారా డిగ్రీ ప్రవేశం పొంద వచ్చు
A.V.M DEGREE & PG COLLEGE
Nakrekal, Nalgonda (Dist)
9032271879/89/98/99/ 9866034716

RC రెడ్డి & Hydrabad సీనియర్ ఫ్యాకల్టీచే
Gr-2,3,4, S.I, P.C
VRO పంచాయితి సెక్రటరీస్ & ALL Exams
DEMO ఈరోజు 10.00AM
ఉదయం : 9.00 AM- 4.00 PM, సాయంత్రం : 5.00 PM- 9.00 PM
అర్థమెటిక్, రీజనింగ్ స్పెషల్ బ్యాచ్ త్వరపడండి
అవని గడ్డ కోచింగ్ సెంటర్
నల్లగొండ 9676642050 9000654713

మీ చిన్నారికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపాలనుకుంటున్నారా!...
అయితే నమస్తే తెలంగాణ దినపత్రికలో ప్రకటన ఇచ్చి శుభాకాంక్షలు అందజేయండి.
Nalgonda Dist.
Size: H: 4 cms, W: 6 cms
కలర్‌లో Rs. 400/-
బ్లాక్ & వైట్ Rs. 250/- మాత్రమే
ప్రకటనల విభాగం:
8096677625



నల్లగొండ : 9182777626 9182777627 9182777628 9182777629
సూర్యాపేట : 9182777630 9182777631
కోదాడ : 9182777196
మిర్యాలగూడ : 9182777059
హుజూర్‌నగర్ : 9182777059
హాలియా : 8096677635
భువనగిరి : 9182777636
దేవరకొండ : 8096677635
చౌటుప్పల్ : 9182777638

(Dwaraka) https://t.me/telugudailynews

పారదర్శక పాలనకు చర్యలు : కలెక్టర్

మునుగోడు : పారదర్శక పాలనకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ అన్నారు. తహసీల్దార్ కార్యాలయాన్ని శనివారం ఆకస్మికంగా సందర్శించారు. పలు సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలు తీరుపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిర్దేశించిన ప్రకారం భూరికార్డుల ప్రక్షాళన కార్యక్రమాన్ని గడువులోగా పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే ఈ ప్రక్రియ పూర్తవుతుందని, ఈనెల 26 నుంచి రైతులకు డిజిటల్ పట్టాదారు పాస్‌పుస్తకాలను అందించనున్నట్లు వెల్లడించారు. అలాగే ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యలు చేసుకున్న రైతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని, నిజమైన బాధిత కుటుంబాలను గుర్తించి నివేదికలు ప్రభుత్వానికి అందించనున్నట్లు తెలిపారు. తద్వారా వారికి ఆర్థిక సాయం అందుతుందని స్పష్టం చేశారు. రెవెన్యూ శాఖ పనితీరుపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రతి కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వర్తించాలని వారికి ఆయన సూచించారు. అనంతరం నల్లగొండ ఆర్డీఓ వెంకటాచారి కార్యాలయాన్ని సందర్శించి అధికారులతో మాట్లాడారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ హెచ్. ప్రమీల, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసులు, సీనియర్ అసిస్టెంట్ దాడి రాజిరెడ్డి, ఆర్ఐ ప్రతాప్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్


మూఢనమ్మకాలపై అవగాహన కల్పిస్తున్న సైంటిఫిక్ విద్యార్థి నరేశ్

ఆకతాయిలు వేధిస్తే సమాచారమివ్వాలి

మర్రిగూడ : ఆకతాయిలు యువతులను వేధిస్తే సమాచారమివ్వాలని మర్రిగూడ ఎస్ఐ కె.కొండల్‌రెడ్డి సూచించారు. శనివారం మండలంలోని కస్తూర్బాలో విద్యార్థులకు మూఢనమ్మకాలు, మహిళా చట్టాలపై అవగాహన కల్పించారు. ఆకతాయిలు యువతులను వేధించడానికి ప్రయత్నిస్తే స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం వాసవి, మల్లీశ్వరి, శోభ, విద్యార్థులు పాల్గొన్నారు

ఎంపీటీసీ ఉపఎన్నికల బరిలో నలుగురు

మునుగోడు : మండల పరిధిలోని కిష్టాపురం గ్రామ ఎంపీటీసీ ఉపఎన్నికల్లో నలుగురు బరిలో నిలిచారు. అందులో టీఆర్ఎస్ అభ్యర్థి కదిరె లింగయ్య, టీడీపీ అభ్యర్థి పులకరం భిక్షం, బీజేపీ అభ్యర్థి బొమ్మకంటి నర్సింహ, కాంగ్రెస్ అభ్యర్థి మునుకుంట్ల గోపాల్‌గౌడ్ పోటీలో ఉన్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజ్‌కుమార్ శనివారం తెలిపారు. ఈ నెల 9న సాయంత్రం వరకు ఎన్నికల ప్రచారం ముగుస్తుందని, 11న ఎన్నికలు జరుగనున్నట్లు, అందులో కిష్టాపురంలో 1302 ఓట్లకు గాను రెండు పోలింగ్ కేంద్రాలు, ఇప్పర్తిలో 1006 ఓట్లకు గాను ఒక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల ఫలితాలను ఈ నెల 13న మండల పరిషత్ కార్యాలయంలో వెల్లడించనున్నట్లు స్పష్టం చేశారు.

కచలాపురం 'ముదిరాజ్' గ్రామ కమిటీ

మునుగోడు : మండల పరిధిలోని కచలాపురంలో ముదిరాజ్ సంఘం గ్రామ కమిటీని శనివారం ఆ సంఘం మండలాధ్యక్షుడు కాగితం వెంకన్నముదిరాజ్ అధ్యక్షతన ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా జిట్టగోని రమేష్‌ముదిరాజ్, ఉపాధ్యక్షుడిగా జెట్టి గణేష్, కార్యదర్శిగా నీరుడు కృష్ణ, సహాయ కార్యదర్శులుగా పండుగ రామచంద్రం, పండుగ నరేష్, కోశాధికారిగా పండుగ నర్సింహ, సభ్యులుగా పండుగ యల్లయ్య, కొంగని శ్రీశైలం, నీరుడు లింగయ్య యువజన విభాగం అధ్యక్షుడిగా పండుగ మహేష్, ఉపాధ్యక్షుడిగా జెట్టి మహేష్, కార్యదర్శిగా పండుగ అశోక్, కోశాధికారిగా సైదులు, సహాయ కార్యదర్శులుగా శివ, రాజశేఖర్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో కాగితం రామలింగం, గడ్డం రఘుపతి పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి వినతి

మునుగోడు : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగను విడుదల చేయాలని కోరుతూ శనివారం స్థానిక అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు జాల వెంకన్నయాదవ్, పట్టణాధ్యక్షుడు సాగర్ల లింగస్వామియాదవ్, ఎంపీటీసీ పందుల భాస్కర్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు పందుల అశోక్, దుబ్బ రాజశేఖర్, ఎండీ అన్వర్, పందుల లింగస్వామి పాల్గొన్నారు.

తెలంగాణ గౌడ సంఘం 'నాంపల్లి' అధ్యక్షుడిగా నరసింహగౌడ్



నల్లగొండ రూరల్ : తెలంగాణ గౌడ సంఘం నాంపల్లి మండల అధ్యక్షుడిగా మండలంలోని గానుగుపల్లి గ్రామానికి చెందిన కారింగు నరసింహగౌడ్‌ను నియమిస్తూ ఆసంఘం జిల్లా అధ్యక్షుడు కాకునూరి నారాయణగౌడ్ శనివారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నరసింహగౌడ్ మాట్లాడుతూ గౌడ్‌లను ఐక్యం చేసి సమస్యల పోరాటానికి కృషి చేస్తానన్నారు.

విద్యుదాఘాతంతో కోతి మృతి

శాలిగౌరారం : మండల కేంద్రంలోని జమిందారు బావి వద్ద గల ట్రాన్స్‌ఫార్మర్ తీగ తగలడంతో శనివారం కోతి మృతి చెందింది. శాలిగౌరారం గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి వెంటే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు మృతి చెందిన కోతి వేలాడుతుండడాన్ని గమనించిన స్థానికులు వెంటనే సబ్‌స్టేషన్‌కు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు. దీంతో కరెంట్‌ను ఆఫ్ చేసి తీగలపై వేలాడుతున్న కోతి మృతదేహాన్ని తొలగించారు.

అంబారిపేటలో ఎద్దు ...

మండల పరిధిలోని అంబారిపేట గ్రామానికి చెందిన చెలకాని మల్లయ్యకు చెందిన కాడెద్దు శనివారం తన పొలాన్ని దున్నుతున్న క్రమంలో స్తంభానికి సపోర్టుగా పాతిన తీగకు ప్రమాదవశాత్తు తగిలింది. విద్యుత్ సరఫరా కావడంతో ఎద్దు అక్కడికక్కడే మృతి చెందినట్లు బాధితుడు మల్లయ్య తెలిపాడు. దీని విలువ సుమారు రూ.45వేలు ఉంటుందని బోరున విలపించాడు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి : ఎమ్మెల్యే

మునుగోడు : టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని మరింత చైతన్యం చేయాలని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కిష్టాపురంలో టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొడ్డు నర్సింహాగౌడ్ ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన 150 మంది కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించి మాట్లాడారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలంతా గులాబీ గూటికి చేరుతున్నారన్నారు. ఏ ప్రభుత్వాలు చేయని అభివృద్ధిని టీఆర్ఎస్ ప్రభుత్వం కనీవిని ఎరుగని రీతిలో అభివృద్ధి చేసి చూపిస్తున్నారన్నారు. కార్యకర్తలంతా టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని లింగయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ బండా పురుషోత్తంరెడ్డి, టీఆర్ఎస్ జిల్లా కార్యదర్శి గుర్రం సత్యం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండీ రఫీక్, సర్పంచ్ ఆకుల వెంకన్న, టీఆర్ఎస్ జిల్లా నాయకులు భవనం శ్రీనివాస్‌రెడ్డి, దాడి శ్రీనివాస్‌రెడ్డి, మేడి యాదయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు బోయ గాలయ్య, నాయకులు బొజ్జ శ్రీను, బూడిద వెంకన్న, దోటి సైదులు, వడ్డేపల్లి నర్సింహ, పోగుల సుధాకర్‌రెడ్డి, బోయ లక్ష్మణ్, కుమార్ పాల్గొన్నారు.


టీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

మర్రిగూడ, నాంపల్లికి చేరిన పూలే అంబేద్కర్ యాత్ర


మర్రిగూడ : యాత్రకు స్వాగతం పలుకుతున్న నాయకులు

మర్రిగూడ : బహుజనులకు రాజ్యాధికారం కోరుతూ చేపట్టిన పూలే అంబేద్కర్ జాతర యాత్ర శనివారం మర్రిగూడకు చేరింది.ఈయాత్రకు స్థానిక నాయకులు స్వాగతం పలికారు. కార్యక్రమంలో పూలే అంబేద్కర్ యాత్ర స్టీరింగ్ కమిటీ సభ్యుడు ప్రభాజన్, యాత్ర అధ్యక్షుడు సుధాకర్, నాయకులు కంచుకట్ల సుభాష్, ఈద రాములు, యాదయ్య, గొట్టి ముక్కల ప్రకాష్, రవీందర్ ఉన్నారు.

నాంపల్లి : పూలే, అంబేద్కర్ జాతరపై నిర్వహిస్తున్న బస్సు యాత్ర శుక్రవారం రాత్రి నాంపల్లి మండల కేంద్రానికి చేరింది. జనవరి 3న ప్రారంభమైౖన యాత్ర ఏప్రిల్ 14న హైదరాబాద్‌లో ముగుస్తుందని ప్రొఫెసర్ జితేంద్రయాదవ్ తెలిపారు. కార్యక్రమంలో మాల్గ యాదయ్య, కురుపాటి సుదర్శన్, నక్క యాదిశ్వర్, ఏదుళ్ల సత్యనారాయణ, రాజేష్ పాల్గొన్నారు.

అధికారుల చొరవతో 'మధ్యాహ్నం' వంట సమస్య పరిష్కారం

శాలిగౌరారం : శాలిగౌరారం గ్రామపంచాయతీ పరిధిలోని బాలిశెట్టిగూడెం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో మధ్యాహ్నం భోజనం బంద్.. విద్యార్థులు పస్తులున్న విషయంపై అధికారులు ఆరా తీశారు. శనివారం తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీఓ గంజి హరీష్‌కుమార్, ఎంఈఓ నాగయ్య, ఏపీఎం జానకి పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులు, మధ్యాహ్నం ఏజన్సీల నిర్వాహకులు, మహిళా సంఘాలు, విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఇప్పటి వరకు వంట చేస్తున్న మహిళా సంఘాన్ని వంట చేయొద్దని నచ్చచెప్పారు. తిరిగి కొత్త సంఘానికి వంట ఏజన్సీ బాధ్యతను అప్పగిస్తూ అధికారులు తీర్మాణం చేశారు. సమస్యను పరిష్కరించడంపై విద్యార్థుల తల్లిదండ్రులు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.


విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతున్న అధికారులు

పేదల నడ్డివిరిచిన కేంద్రం : సుధాకర్

శాలిగౌరారం : నిత్యావసర వస్తువుల ధరలను కేంద్ర ప్రభుత్వం పెంచి సామాన్య ప్రజల నడ్డివిరుస్తుందని డీసీసీ ప్రధాన కార్యదర్శి అన్నెబోయిన సుధాకర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను విస్మరించి నేడు ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దారిద్ర్యరేఖకు దిగువనున్న ప్రజలందరికీ డబుల్ బెడ్రూం ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. సమావేశంలో చింత ధనుంజయ్య, డేగల ఎలీష, నిమ్మల కృష్ణమూర్తి పాల్గొన్నారు.

నేడు ఆప్ సమావేశం

శాలిగౌరారం: మండల కేంద్రంలో నేడు ఆదివారం ఆమ్‌ఆద్మీ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆపార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి యంపల్ల పురుషోత్తంరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రాబోయో సంస్థాగత ఎన్నికల నేపథ్యంలో పార్టీ విధి విధానాలు, పార్టీ తరఫున పోటీ చేసే అభ్యర్థులను ప్రకటించడం జరుగుతుందని పేర్కొన్నారు.


కరపత్రం ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ హుస్సేన్

పేద విద్యార్థులకు కోచింగ్ అభినందనీయం

నాంపల్లి : పేద విద్యార్థులకు వివిధ పోటీ పరీక్షలకు ఉచిత కోచింగ్, ఉపాధిఅవకాశాలు కల్పించేందుకు ఆసరా ఫౌండేషన్ చేస్తున్న కృషి అభినందనీయమని తహసీల్దార్ ఇంద్రవెల్లి హుస్సేన్ అన్నారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందజేస్తున్న పేద విద్యార్థులకు ఉచిత ఉపాధి అవకాశాలు, కోచింగ్‌కు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో ఆసరా ఫౌండేషన్ సభ్యుడు కాశిమల్ల అనిల్‌కుమార్, అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గాలెంక గురుపాదం, గిరిబాబు, జంపాల శ్రీధర్, దామెర యాదగిరి, బాలస్వామి, శ్రీను, లక్ష్మణ్ పాల్గొన్నారు.

విద్యాసాగర్‌ను కలిసిన టీఆర్ఎస్వీ నాయకులు

శాలిగౌరారం: రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడిగా ఇటీవల నియమించబడిన బోయిళ్ల విద్యాసాగర్‌ను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో శనివారం టీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు గంట శంకర్ కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్కే జహంగీర్, ఆనంద్, నర్సింహ ఉన్నారు.


ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యుడు విద్యాసాగర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

నకిరేకల్

ntnews.com ntnalgonda.com

(Dwaraka) https://t.me/telugudailynews


క్రీడాపోటీలను ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే నర్సింహయ్య

క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో ఆడాలి

● మాజీ ఎమ్మెల్యే నోముల నర్సింహయ్య

నకిరేకల్ : క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో ఆడాలని మాజీ ఎమ్మెల్యే నోముల నర్సింహయ్య అన్నారు. పట్టణంలోని మినీ స్టేడియం 12వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని స్టేడియం కమిటీ ఆధ్వ ర్యంలో నిర్వహించనున్న ఆటల పండుగను శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడలతో శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం సాధ్యమని అన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు స్టేడియం అభివృద్ధిపై దృష్టి పెట్టాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ లింగాల మల్లేశ్వరి వెంకన్న, సర్పంచ్ పన్నాల రంగమ్మ రాఘవరెడ్డి, ఉపసర్పంచ్ మంగినపల్లి రాజు, స్టేడియం అధ్యక్షుడు బొజ్జ సుందర్, ఎంపీటీసీ రాచకొండ వెంకన్న, మారం చెన్న కృష్ణారెడ్డి, నోముల గోవిందరాజులు, గంధమల్ల జానయ్యగౌడ్, వెంకన్న, యల్లస్వామి, విజయ్, వలి, సాకుంట్ల నర్సింహ, కొండ సైదులు, శోభన్ బాబు, సంతోష్, లింగయ్య పాల్గొన్నారు.

నేడు ఉద్దీపన నియోజకవర్గ కోర్ కమిటీ సమావేశం

నకిరేకల్ : పట్టణంలోని ఎంఎంరెడ్డి ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం 10 గంటలకు ఉద్దీపన నియోజకవర్గస్థాయి కోర్ కమిటీ సమావేశం నిర్వహిస్తున్నట్లు కమిటీ కన్వీనర్, ఎంఈఓ జి. చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. ఉద్దీపన చైర్మన్, ఎమ్మెల్యే వీరేశం అధ్యక్షతన జరుగు సమావేశానికి ముఖ్యఅతిథులుగా కలెక్టర్ గౌరవ్ ఉప్పల్, డీఈఓ చైతన్య జైని, ఎన్‌ఐఆర్‌డీపీఆర్ అసోసియేట్ ప్రొఫెసర్ విజయకుమార్, ఎంపీడీఓల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాఘవేంద్ర, డైట్ లెక్చరర్ మంగారెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు.

ఉచిత కంప్యూటర్ శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలి

నకిరేకల్ : ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజనలో భాగంగా నిరుద్యోగులకు పట్టణంలోని అలయన్స్ ఇన్‌స్టిట్యూట్‌లో ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇవ్వనున్నట్లు శిక్షణా సంస్థ కో ఆర్డినేటర్ చంద్రశేఖర్ తెలిపారు. ఆసక్తిగల యువతీ యువకులు ఈనెల 13లోపు పది/ఇంటర్ మెమో, ఆధార్‌కార్డు, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్, 5పాస్ ఫోటోలతో కనకదుర్గా ఆలయం ఎదురుగా ఉన్న పన్నాల కాంప్లెక్స్‌లో సంప్రదించాలని కోరారు. వివరాలకు 9666181071, 9542729109నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

పంబ్లర్స్ యూనియన్ పట్టణ కార్యవర్గం

నకిరేకల్ : నకిరేకల్ ప్లంబర్స్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని పట్టణంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అధ్వర్యంలో శనివారం జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా కిన్నెర సైదులు, గౌరవాధ్యక్షుడిగా ఆకుల భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా చిట్టిపాక సైదులు, కోశాధికారి పాలడుగు సైదులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో సభ్యులు జిల్లా ఉపేందర్, గద్దపాటి విజయ్‌కుమార్, దండెంపల్లి సైదులు, చింత నర్సింహ, మాచర్ల రవి, నాగిళ్ల ప్రసాద్, బొజ్జ వెంకన్న, చిట్టిపాక రమేష్, సహదేవ్, శేఖర్, పాల్గొన్నారు.

'విద్యా సదస్సు జయప్రదం చేయాలి'

నకిరేకల్ : నల్లగొండలోని ఏచూరి గార్డెన్స్‌లో ఈనెల 7న ట్రస్మా ఆధ్వర్యంలో నిర్వహించనున్న విద్యా సదస్సును జయప్రదం చేయాలని ట్రస్మా జిల్లా గౌరవాధ్యక్షుడు ఎర్ర శంభులింగారెడ్డి కోరారు. పట్టణంలోని ఎస్పీఆర్ పాఠశాలలో శనివారం విద్యా సదస్సు కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరుగు విద్యా సదస్సులో మండలంలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల వ్యవహార్తలు, ఉపాధ్యాయులు పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి విశ్వనాథం, కోశాధికారి కన్నయ్యగౌడ్, పాఠశాల డైరెక్టర్ సుందరిశివరామకృష్ణ, అధ్యాపకులు పాల్గొన్నారు.


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

భూ వివరాలను ఆన్‌లైన్‌లో పక్కాగా నమోదు చేయాలి

- డీఏఓ లాల్‌బహదూర్‌శాస్త్రి
- కట్టంగూర్‌లో భూ దస్త్రాల పరిశీలన
- భూ రికార్డుల ప్రక్షాళనను విజయవంతంగా నిర్వహించిన అధికారులకు అభినందన

కట్టంగూర్, నమస్తే తెలంగాణ : భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ రికార్డుల ప్రక్షాళనలో పరిశీలించిన ప్రతీ సర్వే నెంబర్‌లోని భూ వివరాలను పక్కాగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని డీఏఓ లాల్‌బహదూర్‌శాస్త్రి సూచించారు. మండలంలో భూ రికార్డుల ప్రక్షాళన పూర్తయిన సందర్భంగా శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో భూ దస్త్రాలను ఆయన పరిశీలించి మాట్లాడారు. భూ రికార్డుల ప్రక్షాళన ద్వారా రైతుల సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. మండలంలో భూ రికార్డుల ప్రక్షాళన సమర్ధవంతంగా నిర్వహించిన అధికారులను ఆయన అభినందించారు. రికార్డుల ప్రక్షాళనలో గుర్తించిన లోటుపాట్లను పరిశీలించి సరి చేస్తామని చెప్పారు. సమావేశంలో తహసీల్దార్ తిరందాసు వెంకటేశం, డీటీ వెంకటరమణ, వీఆర్‌ఐ విజయ, రామారావు, రాజు, వీఆర్‌ఓలు పంగ కృష్ణ, బాజ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.


రికార్డులను పరిశీలిస్తున్న డీఏఓ లాల్‌బహదూర్‌శాస్త్రి

పేదలకు అండగా సీఎం కేసీఆర్

● ఎంపీటీసీ వెంకటేశ్వర్లు ● లబ్ధిదారుకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత


లబ్ధిదారుకు చెక్కు అందజేస్తున్న ఎంపీటీసీ వెంకటేశ్వర్లు

కట్టంగూర్, నమస్తే తెలంగాణ : పేదలకు అండగా సీఎం కేసీఆర్ నిలుస్తున్నారని ఎంపీటీసీ పబ్బు వెంకటేశ్వర్లు అన్నారు. మండల పరిధిలోని అయిటిపాముల గ్రామానికి చెందిన జంగలి వెంకమ్మకు సీఎం సహాయ నిధి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కును శనివారం లబ్ధిదారుడి ఇంటికి ఆయన స్వయంగా వెళ్లి అందజేసి మాట్లాడారు. పేదలు మెరుగైన చికిత్స చేయించుకునేందుకు సీఎం సహాయ నిధి ఎంతగానో దోహదం చేస్తున్నదని అన్నారు. ఆయన వెం ట టీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు అనంతుల సైదులు, బెజవాడ సైదులు, కొమ్ము కోటి, కొండ్ర నర్సింహ, చెవుగోని యాదయ్య, ము క్కెర అయిలయ్య, చీరబోయిన లచ్చయ్య, నలమాద యాదగిరి తదితరులున్నారు.

విద్యార్థులు సామాజిక సేవలో ముందుండాలి

● ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాజశే ఖర్

నకిరేకల్ : విద్యార్థులు సామాజిక సేవలో ముందుండాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ దాసరి రాజశేఖర్ అన్నారు. మండలంలోని చందుపట్ల గ్రామంలో కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు చేపట్టిన శీతాకాల ప్రత్యేక శిబిరాన్ని శనివారం ఆయన ప్రారంభి మాట్లాడారు. విద్యార్థులు తరగతి గదికే పరిమితం కాకుండా సామాజిక అంశాలపైనా దృష్టి పెట్టాలని అన్నారు. యువత సమాజానికి మార్గనిర్దేశం కావాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కొమ్ము వెంకటేశం, హెచ్‌ఎం జి. వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ పుట్ట సరిత, బాణాల రాం రెడ్డి, ఎన్‌ఎస్‌ఎస్ పోగ్రాం ఆఫీసర్ జల్లెల శ్రీనివాస్, కళాశాల అధ్యాపకులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్

వ్యాధుల నివారణకు ముందస్తు జాగ్రత్తలు పాటించాలి

- ఎంపీటీసీ సునీత
- కొత్తపేటలో పశువులకు గాలికుంటు నివారణ టీకాల పంపిణీ

కేతేపల్లి : పశువుల్లో వ్యాధుల నివారణకు పాడి రైతులు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని కొత్తపేట ఎంపీటీసీ దాసరి సునీత కోరారు. మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో పశు వైద్యసిబ్బందితో కలిసి శనివారం గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీని ఆమె ప్రారంభించి మాట్లాడారు. పాడి రైతులు పశు సంవర్ధకశాఖ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ మల్లేష్, సిబ్బంది గిరిజారాణి, కిషోర్, రసూల్, మహేష్, పాల్గొన్నారు.


బర్రెకు టీకా వేస్తున్న ఎంపీటీసీ సునీత

వృద్ధులకు దుస్తులు పంపణీ

నార్కట్‌పల్లి : పట్టణంలోని సీనియర్ సిటీజన్ వృద్ధాశ్రమంలోని ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన తడకమళ్ళ శ్రీధర్ జ్ఞాపకార్థం ఆయన మిత్రులు వృద్ధులకు శనివారం బట్టలు పంపిణీ చేసి అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మల్లికార్జున్‌రెడ్డి, వైస్ ఎంపీపీ పుల్లెంల పద్మ ముత్తయ్య, జడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య యాదవ్, సర్పంచ్ పుల్లెంల అచ్చాలు గౌడ్, శ్రీధర్ మిత్రులు కందగట్ల శ్రీనివాస్, అర్థం శ్రీను, బండారు రాంబాబు, పాల్వాయి ప్రసాద్, దేవరశెట్టి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

'రజకుల సమస్యలు పరిష్కరించాలి'

నకిరేకల్ : రజకుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని రజక సంఘం పట్టణాధ్యక్షుడు పగిళ్ల వెంకన్న కోరారు. శనివారం పట్టణంలో జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.

'ఆరోగ్యం సంరక్షణపై దృష్టి పెట్టాలి'

నార్కట్‌పల్లి : ఆరోగ్య సంరక్షణపై దృష్టి పెట్టాలని ఎంపీటీసీ ఉయ్యాల అనిత అన్నారు. ఆరోగ్య సంరక్షణ, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించేందుకు మండల పరిధిలోని నెమ్మాని ప్రాథమిక పాఠశాల విద్యార్థులు తల్లిదండ్రులతో కలిసి శనివారం నిర్వహించిన స్మార్ట్ వాక్ ర్యాలీలో ఆమె పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అంగన్‌వాడీలు ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.


తల్లిదండ్రులతో కలిసి ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

సంక్షిప్తంగా...

- **నకిరేకల్ :** ఓయూ విద్యార్థి జేఏసీ చైర్మన్ డాక్టర్ దూదిమెట్ల బాలరాజు, రాజేశ్వరి ఫౌండేషన్(డీబీఆర్ ఫౌండేషన్) ఆధ్వర్యంలో మండల పరిధిలోని మంగళపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల పదోతరగతి విద్యార్థులకు సంస్థ బాధ్యులు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్యక్రమంలో జేఏసీ నియోజకవర్గ ఇన్‌చార్జి నోముల శంకర్, హెచ్‌ఎం వేణుగోపాల్, జాల రవి, అబ్బగోని సురేష్, టంగుటూరి నవీన్, బందెల నవీన్, చింతల సతీష్, దూదిమెట్ల శ్రీనివాస్, పాల్గొన్నారు.
- **నకిరేకల్ :** రైజింగ్‌స్టార్స్ యూత్ ఆధ్వర్యంలో ఈనెల 21నుంచి 24వరకు నిర్వహించనున్న జిల్లాస్థాయి 2వ ఇంటర్ స్కూల్ చాంపియన్‌షిప్ క్రీడాపోటీల కరపత్రాలను కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ శనివారం జిల్లా కేంద్రంలోని ఆయన కార్యాలయంలో ఆవిష్కరించినట్లు యూత్ అధ్యక్షుడు హేమంత్ తెలిపారు. పోటీల్లో పాల్గొలని ఆసక్తిగల విద్యార్థులు ఈనెల 20వ తేదీలోగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. వివరాలకు మిర్యాల రేవంత్ 8096264845, కొండ రాహుల్ 9963 139105లను సంప్రదించాలని కోరారు.
- **కట్టంగూర్, నమస్తే తెలంగాణ :** ట్రస్మా ఆధ్వర్యంలో నల్లగొండలోని ఏచూరి గార్డెన్స్‌లో ఆదివారం నిర్వహించనున్న విద్యా సదస్సును విజయవంతం చేయాలని సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు ఎర్ర శంభులింగారెడ్డి శనివారం ఓ ప్రకటనలో కోరారు. సమావేశానికి మంత్రి జగదీష్‌రెడ్డి, ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ పూల రవీందర్, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు కందాళ పాపిరెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు.

నల్లగొండ
ntnews.com ntnalgonda.com

అభివృద్ధిలో తిప్పర్తి మండలం ముందంజ

- ఎంపీపీ పాశం రాంరెడ్డి
- ప్రభుత్వ పథకాల వివరాలు ప్రజలకందించాలి : జడ్పీటీసీ



మాట్లాడుతున్న ఎంపీపీ పాశం రాంరెడ్డి, పక్కన జడ్పీటీసీ తండు సైదులు

తిప్పర్తి : నియోజకవర్గంలోనే తిప్పర్తి మండలం అభివృద్ధిలో ముందుందని ఎంపీపీ పాశం రాంరెడ్డి అన్నారు. శనివారం మండలపరిషత్ కార్యాలయంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండల సర్వసభ్య సమావేశానికి అధికారులు పూర్తి సమాచారంతో రావాలని, హార్టికల్చర్ అధికారులు కాకుండా కింది స్థాయివారు సమావేశానికి హాజరు కావడంతో పూర్తి వివరాలు వెల్లడించలేక పోతున్నారని పేర్కొన్నారు. పనులు పూర్తి అయిన శ్మశాన వాటికల బిల్లులు వెంటనే మంజూరు చేయాలన్నారు. జడ్పీటీసీ తండు సైదులు గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు అందిస్తున్న డ్రిప్‌ల వివరాలు, హార్టికల్చర్ ద్వారా మంజూరయ్యే పనిముట్ల గురించి రైతులకు తెలియజేయాలన్నారు. మిషన్ కాకతీయ నాలుగో విడతలో మంజూరైన చెరువుల అభివృద్ధి పనులను త్వరగా ప్రారంభించాలన్నారు. అంతకు ముందు పలువురు ప్రజాప్రతినిధులు వివిధ సమస్యలపై అధికారులను నిలదీశారు. కార్యక్రమంలో తహసీల్దార్ పందిరి వెంకటేశ్వరమూర్తి, ఎంపీడీఓ మహేందర్‌రెడ్డి, ఈఓఆర్డీ జగదీశ్వర్‌రావు, ఎంఈఓ అరుణశ్రీ, ఏఓ అమరేందర్‌గౌడ్, డా, యశ్వంత్, డా,ఎక్బాల్, సర్పంచులు జాకటి మోష, నారగోని భద్రయ్య, పేరం వెంకన్న, ఎంపీటీసీలు మల్లమ్మ, దాసరి యాదమ్మ, దామోదర్‌రెడ్డి, వనపర్తి నాగమ్మ, ఏఈలు చంద్రశేఖర్, ఎజాజ్ అహ్మద్, నాగయ్య, మోహన్, గంగభవాని, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థినికి అభినందన

నల్లగొండ విద్యావిభాగం : గత ఏడాది జాబ్‌మేళాలలో ఎంపికై ప్రస్తుతం హైదరాబాద్‌లోని తాజ్‌బంజార హోటల్‌లో ఎలక్ట్రీషియన్‌గా పని చేస్తున్న ప్రభుత్వ జూనియర్‌కళాశాల పూర్వ విద్యార్థి చింతల మహేష్‌ను ఎంజీయూ వీసీ అల్తాఫ్ హుస్సేన్ అభినందించారు. కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపాళ్లు అశోక్ రెడ్డి, నర్సిరెడ్డి, నరేంద్రకుమార్, ఎం.వి గోనారెడ్డి పాల్గొన్నారు.

20న నియోగి బ్రాహ్మణుల సమావేశం

నల్లగొండ కల్చరల్ : నియోగి బ్రాహ్మణ(కరణాలు) ఉమ్మడి జిల్లా సమావేశం ఈ నెల 20న జిల్లా కేంద్రంలో నిర్వహించనున్నట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బండారు రాంప్రసాద్‌రావు తెలిపారు. శనివారం స్థానిక చకిలం వేణుగోపాల్‌రావు ఇంట్లో జరిగిన మావేశంలో మాట్లాడారు. చకిలం అనిల్‌కుమార్, చకిలం వేణుగోపాల్‌రావు, ఆకునూరి పాండురంగారావు, సంధ్యారాణి, గావ్రూజీ హన్మంతరావు, సంతోష్, శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి : ఎస్పీ శ్రీనివాసరావు


క్రీడలను ప్రారంభిస్తున్న ఎస్పీ శ్రీనివాసరావు, డీఈఓ చైతన్య

నల్లగొండ విద్యావిభాగం : విద్యార్థులు చదువుతో పాటు క్రీడాల్లోనూ రాణించాలని ఎస్పీ డీవీ. శ్రీనివాసరావు అన్నారు. శనివారం సెయింట్ అల్ఫోన్సెస్ పాఠశాల 53వ వార్షిక క్రీడా దినోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. క్రీడలతో విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంచుకోవచ్చన్నారు. డీఈఓ జైని చైతన్య మాట్లాడారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అంజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మున్సిపల్‌చైర్‌పర్సన్ లక్ష్మి, ప్రిన్సిపాల్ అరుణ్ ప్రకాష్, థామస్‌రెడ్డి, చిన వెంకట్‌రెడ్డి, జీవన్, ప్రేమలత పాల్గొన్నారు.

బత్తాయి మార్కెట్ పనులు పరిశీలించిన కంచర్ల


మార్కెట్‌లో పనులు పరిశీలిస్తున్న కంచర్ల, అధికారులు

నల్లగొండ, నమస్తే తెలంగాణ: ఎస్ఎల్‌బీసీలో రూ.1.6 కోట్లతో నిర్మిస్తున్న బత్తాయి మార్కెట్ పనులను శనివారం టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంచర్ల భూపాల్‌రెడ్డి పరిశీలించారు. ఈ నెల చివరి నాటికి మార్కెట్ పనులు పూర్తి చేసుకొని ప్రారంభోత్సవం నిర్వహించనుండడంతో మార్కెటింగ్ అధికారులతో కలిసి పనులు పరిశీలించారు. కార్యక్రమంలో సుంకరి మల్లేష్ గౌడ్, మార్కెటింగ్ ఏడీ ఏంఏ అలీమ్, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అబ్బగోని రమేష్, మండల అధ్యక్షుడు బకరం వెంకన్న, కౌన్సిలర్లు అశోక్, ప్రదీప్ నాయక్, పిల్లి రామరాజు, కలీం పాష, యుగేంధర్, పుట్ట జనార్ధన్‌రెడ్డి, చిలుక విద్యాసాగర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పూలే, అంబేద్కర్ జాతర రథానికి స్వాగతం


యాత్రకు స్వాగతం పలుకుతున్న బీసీ సంఘం నాయకులు

నల్లగొండ రూరల్ : ఏప్రిల్ 29న హైదరాబాద్‌లోని నిజాం కళాశాల గ్రౌండ్‌లో నిర్వహించనున్న పూలే, అంబేద్కర్ జాతర ప్రచార రథయాత్ర శనివారం నల్లగొండ పట్టణానికి చేరుకుంది. ఈ సందర్భంగా తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రచార రథయాత్రకు స్వాగతం పలికారు. అనంతరం పట్టణంలోని అంబేద్కర్, పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నరేందర్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు సిరసనవాడ నరసింహ, తిప్పర్తి జడ్పీటీసీ తండు సైదులు, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు ఐతగోని జనార్దన్‌గౌడ్, జి.సుధాకర్, శ్రీరాములు, ధనుంజయ్ ఉన్నారు.

మహాసభల విజయవంతానికి ఏబీవీపీ ర్యాలీ

రామగిరి: ఈ నెల 19 నుంచి 21 వరకు నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించే ఏబీవీపీ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ శనివారం జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు నాగరాజు, కార్యవర్గ సభ్యులు గీత, ఝాన్సీ, జోనల్ ఇన్‌చార్జి మల్లేపల్లి నవీన్‌కుమార్, సిద్దోజు భావానీప్రసాద్, ప్రశాంత్, సామ మధు కుమార్, తదితరులు పాల్గొన్నారు.

డీటీఎఫ్ డైరీ, క్యాలండర్ ఆవిష్కరణ


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న డీఈఓ చైతన్య

నల్లగొండ విద్యావిభాగం : డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ నూతన సంవత్సర డైరీ, క్యాలండర్‌ను శనివారం డీఈఓ జైని చైతన్య తన కార్యలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షుడు ఎం. సోమయ్య, జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి పి.వెంకులు, ఆంజయ్య, ఏడుకొండల్, అశోక్, నాగయ్య, భిక్షమయ్య, వీరయ్య, వెంకన్న, చిన వెంకయ్య, జగతి తదితరులు పాల్గొన్నారు.

సంప్రదాయాల పరిరక్షణకు ముగ్గుల పోటీలు


ముగ్గుల పోటీల్లో పాల్గొన్న విద్యార్థినులు

రామగిరి : మన సంప్రదాయాల పరిరక్షణతో పాటు విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీసేందుకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎన్జీ కళాశాల తెలుగు విభాగం అధ్యాపకురాలు, యువతరంగ్ కల్చరల్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్.దీపిక అన్నారు. శనివారం నల్లగొండలోని ఎన్జీ కళాశాలలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు రీజినల్ స్థాయిలో పంపనున్నట్లు తెలిపారు.

దళితుల శ్మశాన వాటిక అక్రమించిన వారిని శిక్షించాలి

నీలగిరి: జిల్లా కేంద్రంలోని పాతబస్తీ అంబేద్కర్‌నగర్‌లో దళితులశ్మశాన వాటిక స్థలాన్ని అక్రమించిన వారిని కఠినంగా శిక్షించాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని అంబేద్కర్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున, పాల్గొన్నారు.

అన్ని వర్గాల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ కృషి


పార్టీలో చేరిన వారితో కంచర్ల

కనగల్ : రాష్ట్రంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. మండలంలోని చర్లగౌరారం గ్రామపంచాయతీ పరిధిలోని ఇస్లాంనగర్‌కు చెందిన ఎస్‌కె అన్వర్, లతీఫ్, ఇబ్రహీం, సయ్యద్, జాని, నజీర్, సలీంతో పాటు 40 మంది కాంగ్రెస్ నాయకులు టీఆర్ఎస్‌లో చేరారు. వీరికి కంచర్ల పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి ప్రజలే తగిన రీతిలో బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. పార్టీ మండలాధ్యక్షుడు ఎస్‌కె కరీంపాష ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు బోయపల్లి జానయ్య, బకరం వెంకన్న, దోటి శ్రీనివాస్, ఐతగొని యాదయ్య గౌడ్, ఎర్రమాద వెంకట్‌రెడ్డి, నాంపల్లి నర్సింహ, మామిడాల శివ, చెరుకుపల్లి రవి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్ బ్రోచర్ ఆవిష్కరించిన ఏఎస్పీ


బ్రోచర్ ఆవిష్కరిస్తున్న ఏఎస్పీ పద్మనాభరెడ్డి

నల్లగొండ విద్యావిభాగం : నెషనల్ యువ కోఆపరేటివ్ సొసైటీ(ఎన్‌వైసీఎస్) ఆధ్వర్యంలో ఈ నెల 9న హైదరాబాద్ సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించనున్న అథ్లెటిక్స్ బ్రోచర్‌ను శనివారం ఏఎస్పీ పద్మనాభరెడ్డి తన చాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌వైసీఎస్ వారు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన విద్యార్థులు ఒలింపిక్స్‌లో రాణించేలా కృషి చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో లింగస్వామి, బీజైవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నాగరాజు, పరమేష్ పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ


పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, తదితరులు

నల్లగొండ రూరల్ : పీఆర్‌టీయూ నూతన సంవత్సర క్యాలండర్‌ను శనివారం స్థానిక ఎంఈఓ కార్యాలయం ఆవరణంలో ఎంపీపీ దైద రజితారెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కత్తుల సత్యమ్మ, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శి సుంకరి భిక్షం గౌడ్ , బసిరెడ్డి రవీందర్‌రెడ్డి, మండల అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు జనగాం వెంకన్న గౌడ్, సకినాల ప్రభాకర్, ఇమ్మడి పరమేష్, ఫణికుమార్, రామకృష్ణరెడ్డి, తరాల పరమేష్, నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, గాదె వెంకట్‌రెడ్డి, లక్ష్మి, కవిత, తదితరులు పాల్గొన్నారు.

జిరాక్స్ షాపుల బంద్ విజయవంతం


ర్యాలీ నిర్వహిస్తున్న జీరాక్స్‌షాపుల నిర్వాహకులు

నీలగిరి: అన్ని షాపులలో జీరాక్స్ రేటు ఒకే విధంగా తీసుకోవాలని కోరుతూ నల్లగొండ పట్టణ జీరాక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన బంద్ విజయవంతమైంది. పట్టణంలో ర్యాలీ నిర్వహించి స్థానిక ఆర్యవైశ్యభవన్‌లో యూనియన్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం ప్రధానకార్యదర్శి మాలె మల్లారెడ్డి, అధ్యక్షుడు వనమా శ్యాంప్రంసాద్, కోశాధికారి అశోక్ కుమార్, కమాలకర్‌రావు,రఘు, అమ్జద్, శరత్‌బాబు పాల్గొన్నారు.

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
ఫైనాన్స్ కంపెనీలలో సీనియర్/జూనియర్ అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, సూపర్‌వైజర్స్, డేటా ఎంట్రీ, కలక్షన్ బాయ్స్ కావలెను. జీతం: 17,500/- to 24000/- రూం+భోజనం ఫ్రీ, Q:10th to Degree, బైక్ సౌకర్యం, M/F కావలెను. ఫోన్:7901537201, 7901537128.
NLG_10622

ఉద్యోగ అవకాశం
మీరు సరైన ఉద్యోగ అవకాశం కోసం ఎదురుచూస్తున్నారా? ఐతే Dr.Reddys Foundation వారి Grow సెంటర్‌లో చేరండి కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లీష్, కమ్యూనికేషన్ స్కిల్స్‌తో 100% జాబ్ ఆఫర్‌లతో వెళ్ళండి. సెల్:7032649925, 9177785983.
NLG_184471

శుభవార్త
ఆల్కహాల్/మద్యం & సిగరేట్, గుట్కా త్రాగే వారికి తెలియకుండా మాన్పించబడును. శ్రీ సాయి ఆయుర్వేద క్లినిక్ సంప్ర|| సెల్:9398301942.
NLG_184470

EDUCATION TRAINING
★కేంద్ర ప్రభుత్వ అనుబంధ సంస్థ HIHM ఆధ్వర్యంలో హోటల్ మేనేజ్‌మెంట్ కోర్స్ 2/3/6 నెలలలో నేర్చుకుంటూ ఉద్యోగం. 10th/ ఇంటర్/డిగ్రీ(పాస్/ఫెయిల్). Ph: 8179389986.
NT-197203

KIDNEY STONES
★మూత్రపిండాల్లో రాళ్ళ సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం. 40 సం|| అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidney Stones, Opp: Rly. డిగ్రీ కాలేజ్, తార్నాక. Sec-bad. Ph: 9550336677, 9866007924.
NT-195341

DTCP APPROVED PLOTS
★ New Launching DTCP Approved Plots Near Yadagirigutta 150 Sq.yds 4,50,000/- Rs Only, this offer outrate customers only. For details & site visit Whatsaap -9032878926
NT-176892

PLOTS FOR SALE
★ "ప్రత్యేక ఆఫర్" క్రిస్టమస్, న్యూ ఇయర్, సంక్రాంతి సందర్భంగా కేవలం రూ|| 1 లక్షా 50 వేలకే యాదాద్రి టెంపుల్‌కు అతి చేరువులో ప్లాట్లు కలవు. ఆ ఆఫర్ నెల రోజులు మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్. 9390189907.
NT-195427

DISTRIBUTORS WANTED
★Distributors Wanted for Patanjali Products, Respond with Valid Drug License to chak.gadde@otify.in or Call : 9703601111/ 9294005679.
NT-51336

WANTED
★KCR Jana Chitfund Pvt. Limited, Hyderabad మా కొత్త బ్రాంచ్‌లు మెయింటెన్ చేయడానికి బ్రాంచ్ మేనేజర్లు, చిట్, రియల్ ఎస్టేట్ ఏజెంట్లు కావాలి. Ph: 9000919675.
NT-195426

GRAND OPENING
On 7-1-2018
DTCP APPROVED LAYOUT
@ YADADRI
భూమి పూజ ఆఫర్
Per Sqyd
3999/-
Yadadri-Wangapally Main Road
9948087333
9948087444

DOCUMENT WRITER COURSE
మా వద్ద భూమి దస్తావేజులు ఎలా తయారుచేయాలో నేర్పించబడును. మరియు దస్తావేజులు మా వద్ద "Computer" పైన తయారుచేయబడును. Add: BHARATH DOCUMENT WRITER's, Bhongir, Cell No.9912784072. Dist. Yadadri Bhongir, "LEARN AND EARN UNLIMITED INCOME" .
NLG_

ఉద్యోగావకాశాలు
తెలంగాణలో ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలో పనిచేయుటకు "మార్కెటింగ్ మేనేజర్స్"కావలెను. (జీతం+ఇన్సెంటివ్ 50,000-లక్ష రూ||లు) మహిళలు LIC ఏజెంట్స్, RMP డాక్టర్స్, రిటైర్డ్ ఉద్యోగులు, టీచర్స్ అందరూ ఆహ్వానితులే. సంప్ర||9705999218.
NLG_

DISTANCE EDUCATION
★Direct 10th, Inter, Degree (All), P.G (All), MBA, MCA, B.Ed, D.Ed, B.Tech ITI, LLB, Ph.D for Discontinue March Exams. Ph: 9160081597/ 7093266087.
NT-51583

WANTED
★To work in pan India e-Govt and private projects. Please join hands with us to fill your dreams in right, way. For future details Contact Naresh. Ph: 830-912-9133.
NT-195601

SERVICES
★తక్కువ పెట్టుబడితో ట్యూబ్‌లైట్ చౌక్ తయారుచేస్తూ అధిక ఆదాయం పొందండి. రా మెటీరియల్ మేమే ఇస్తాము, తయారీ సరుకు మేము కొంటాము. Ph: 8978517836/ 40021822
NT-189822

గమనిక

ప్రతి 4 లైన్లకు 150/- ప్రతి అదనపు లైన్‌కు 40/-
పేరుమార్పు, పోయినవి వాటికి 4లైన్లకు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ
నల్లగొండ : 9182777629
సూర్యాపేట : 9182777630
సూర్యాపేట : 9182777631
కోదాడ : 9182777196
మిర్యాలగూడ : 9182777059
భువనగిరి : 9182777636
దేవరకొండ : 8096677635
చౌటుప్పల్ : 9182777638
8096677635

కోటిరెడ్డి మృతికి కంచర్ల నివాళి

నీలగిరి : పట్టణంలోని 27వ వార్డు లాల్లయ్య గూడానికి చెందిన కోటిరెడ్డి(30) శనివారం అనారోగ్యంతో మృతిచెందడంతో టీఆర్‌ఎస్ నియోజక వర్గ ఇన్‌చార్జి కంచర్ల భూపాల్‌రెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఆయన వెంట టీఆర్‌ఎస్ నాయకుడు పిల్లి రామరాజుయాదవ్, నల్గొండ, కనగల్ మండలాలల అధ్యక్షులు బకరం వెంకన్న, కరీంపాష, సైదిరెడ్డి తదితరలు ఉన్నారు.

బంగారు తెలంగాణ నిర్మాణంలో భాగస్వాములవ్వాలి : టీఆర్‌ఎస్వీ

మాడ్గులపల్లి : బంగారు తెలంగాణ నిర్మాణంలో టీఆర్‌ఎస్వీ నాయకులు భాగస్వాములవ్వాలని టీఆర్‌ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి యండీ.షోయబ్ కోరారు. శనివారం స్థానిక టీఆర్‌ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణలో విద్యార్థుల చదువుల కోసం అనేక గురుకుల పాఠశాలలను నెలకొల్పి న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. సమావేశంలో నాయకులు ఇమ్రాన్, వల్లపుదాసు జనార్దన్, రమేష్ నాయక్, మహేష్ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే కూసుకుంట్ల


కిష్టాపురంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల

మునుగోడు : ప్రజా సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్ద పీట వేసిందని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని ఇప్పర్తి, కిష్టాపురంలో టీఆర్‌ఎస్ ఎంపీటీసీ అభ్యర్థి కదిరె లింగయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలకులు ఈ ప్రాంతాన్ని విస్మరించారని, తెలంగాణ ఏర్పాటయ్యాక తాను అభివృద్ధికి పాటుపడ్డానని పేర్కొన్నారు. ఫ్లోరోసిస్‌తో సతమతమయ్యే ఈ ప్రాంతానికి త్వరలోనే రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండీ రఫిక్, పీఏసీఎస్ చైర్మన్ బండా పురుషోత్తమ్‌రెడ్డి, సర్పంచ్ ఆకుల వెంకన్న, టీఆర్‌ఎస్ జిల్లా కార్యదర్శి గుర్రం సత్యం, పార్టీ మండలాధ్యక్షుడు బొడ్డు నర్సింహగౌడ్, జిల్లా నాయకులు దాడి శ్రీనివాస్‌రెడ్డి, భవనం శ్రీనివాస్‌రెడ్డి, మేడి యాదయ్య, ఎంపీటీసీ అభ్యర్థి కదిరె లింగయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు బోయ గాలయ్య, నాయకులు మునుకుంట్ల మల్లయ్య, కొత్త శంకర్, బూడిద వెంకన్న, దోటి సైదులు, కుమార్, బోయ లక్ష్మణ్, బొజ్జ శ్రీను, మాదగోని దేవలోకం, బోయ సతీష్, రేవెల్లి నరేష్, వెంకన్న, వరగంటి శంకర్, పోగుల సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యాసదస్సును విజయవంతం చేయాలి


మాట్లాడుతున్న ట్రస్మా జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి

నల్లగొండ విద్యావిభాగం : ట్రస్మా ఆధ్వర్యంలో అదివారం ఉదయం 11 గంటలకు ఏచూరి గార్డెన్స్‌లో జరగనున్న జిల్లా విద్యా సదస్సును విజయవంతం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు యానల ప్రభాకర్‌రెడ్డి కోరారు. శనివారం జిల్లా కేంద్రంలోని మమత హైస్కూల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. విద్యాసదస్సులో ట్రస్మా క్యాలండర్, డైరీని మంత్రి జగదీష్‌రెడ్డి ఆవిష్కరించనున్నట్లు తెలిపారు.

కూరగాయల రైతులు గుర్తింపుకార్డులు పొందాలి

శివాజీనగర్: నల్లగొండ మార్కెట్ యార్డులో నూతనంగా నిర్మించిన రైతు బజార్‌లో కూరగాయలు అమ్ముకునేందుకు జిల్లాలో కూరగాయలు పండించే రైతులు గుర్తింపు కార్డులు తీసుకోవాలని జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్ ఒక ప్రకటనలో తెలిపారు. నల్లగొండ రైతు బజార్ ఇచ్చే ధ్రువీకరణ పత్రంతో ఎస్టేట్ అధికారిని సంప్రదించాలని కోరారు.

ఘనంగా క్రీస్తు సాక్షాత్కార వేడుకలు

కేతేపల్లి : మండల కేంద్రంలోని జపమాలమాత చర్చిలో ముగ్గురు రాజుల పండుగ (క్రీస్తు సాక్షాత్కార వేడుకలు) శుక్రవారం రాత్రి అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. క్రైస్తవులు చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఏసుక్రీస్తు జన్మ వృత్తాంతాన్ని వివరించే ముగ్గురు రాజుల నాటికను ప్రదర్శించారు. శనివారం చర్చిలో జరిగిన ప్రత్యేక ప్రార్థనలకు జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన క్రైస్తవ మతస్తులు హాజరయ్యారు. బిషప్ ఘనగోవిందు జోజి ఉపదేశమిచ్చారు. చర్చి ఆవరణలో ఏర్పాటైన తిరునాళ్ల వద్ద సందడి నెలకొంది. ఈ సందర్భంగా ఎంపీపీ గుత్తా మంజుల, జడ్పీటీసీ జటంగి లక్ష్మమ్మ, ఎంపీటీసీ మట్టి సునీత, వివిధ పార్టీల నాయకులు క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో చర్చి ఫాదర్ ప్రతాప్‌రెడ్డి, చర్చి కమిటీ ప్రతినిధులు కాల్వ శౌరయ్య, పసల శౌరయ్య, బందా లూబెత్, పసల రవి, ఇజాక్, విజయ్‌కుమార్, రాయప్ప, ఆల్బెత్, కస్పరాజు పాల్గొన్నారు.


ప్రార్థనలు చేస్తున్న బిషప్ గోవింద్ జోజి

నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి

- ఎంజీయూ వీసీ ప్రొ|| అల్తాఫ్ హుస్సేన్



మాట్లాడుతున్న ఎంజీయూ వీసీ ఖాజా అల్తాఫ్‌హుస్సేన్

నల్లగొండ విద్యావిభాగం : విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని ఎంజీయూ వీసీ ప్రొ|| అల్తాఫ్ హుస్సేన్ అన్నారు. పట్టణంలోని కోమటిరెడ్డి ప్రతీక్ మెమోరియల్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో టాటా స్ట్రైవ్ సహకారంతో ప్రతీక్ ఫౌండేషన్ వారు నిర్వహించిన జాబ్‌మేళాను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఫౌండేషన్ సీఈఓ ఎం.వీ గోనారెడ్డి మాట్లాడుతూ ఈ జాబ్ మేళాకు జిల్లా వ్యాప్తంగా 600 మది నిరుద్యోగులు హాజరుకగా 220 మందిని ఎంపిక చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఐఈఓ హనుమంతురావు, టాటా స్ట్రైవ్ ప్రతినిధులు సందీప్, నరేష్, ప్రిన్సిపాల్ మందడి నర్సిరెడ్డి కుమార్, అశోక్‌రెడ్డి, నరేంద్ర కుమార్, ఇస్మాయిల్, చిత్రం యాదగిరి యాదయ్య, అన్సారీ, కొండల్, పాల్గొన్నారు.

గోకుల్ డీఈడీ కళాశాలో గెట్ టు గెదర్

నల్లగొండ కల్చలర్ : జిల్లా కేంద్రంలోని గోకుల్ డిప్లొమో ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ (డీఈఎల్‌డీ) కళాశాలలో శనివారం ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థులు గెట్ టు గెదర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కాశీరాములు, కరస్పాండెంట్ లింగయ్య, వైస్ చైర్మన్ జి.సందీప్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో గోకుల్ డీఈడీ, బీఈడీ కళాశాలల ప్రిన్సిపాల్స్ ఎస్.మురళీ మోహన్, బొల్లోజు యాదాచారి, డైరెక్టర్స్ శరత్‌చంద్ర, విజయలక్ష్మి, అధ్యాపకులు భావాజీశంకర్, చంద్రం, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

వడ్డెర గర్జన బహిరంగసభను జయప్రదం చేయాలి : భిక్షపతి


మాట్లాడుతున్న వడ్డెర సంఘం అధ్యక్షుడు భిక్షపతిరావు

పానగల్ : రాష్ట్ర వడ్డెర హక్కుల సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 21న పట్టణంలోని ఎన్జీ కళాశాలలో జరిగే వడ్డెర గర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పల్లపు భిక్షపతిరావు కోరారు. శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వడ్డెర గర్జన సభకు మంత్రులు కేటీఆర్, టి. హరిశ్‌రావు, జగదీష్‌రెడ్డి, ఈటెల రాజేందర్, జోగు రామన్న, ఎమ్మెల్యేలు, ఎంపీలు హాజరవుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సంఘం నాయకులు రూపని సైదులు, బొంత ఎల్లయ్య, ఓర్సు అంజయ్య, బొంత శ్రీను, రూపని భీముడు వెంకన్న, గోగుల విజయ బాబు పల్లపు బుద్ధుడు రూపని రామచంద్రు, కోడదల ఆదినారాయణ పాల్గొన్నారు.

బీసీలకు రాజ్యాధికారం కోసం కృషి చేయాలి

పానగల్: బీసీలకు రాజ్యాధికారం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీసీ ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ సోమగాని శంకర్‌గౌడ్, కోకన్వీనర్ పల్లె బోయిన కాశీరాం యాదవ్ అన్నారు. శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీసీ ఐక్య వేదిక కరపత్రాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక నాయకులు చీర పంకజ్ యాదవ్, సిరిప్రోలు వెంకటపతి నేత, పల్లపు భిక్షపతి రావు, వాసుదేవల వెంకటనర్సయ్య, కేశబోయిన శంకర్ ముదిరాజ్, దొమ్మాటి అంజయ్య, నేలపట్ల రమేష్, భూతరాజు మల్లయ్య రజక, తదితరులు పాల్గొన్నారు.